RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



25 మే 2025 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:305

## కేటీఆర్ కి అధికార దెయ్యం పట్టింది

**టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

కేటీఆర్ కి అధికార దెయ్యం పట్టింది

కేసీఆర్ కి పట్టిన దెయ్యం కేటీఆరే అని కవిత చెప్పకనే చెప్పారు

కవిత ఇచ్చిన ఝలక్ తో కేటీఆర్ కి మతి భ్రమించింది



కవిత లేఖతో మతిభ్రమించిన కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారు

కాళేశ్వరం స్కామ్‌లో కేసీఆర్‌కు, హరీశ్‌రావుకు నోటీసులు అందడంతో షాక్ తిన్న కేటీఆర్ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు

అవినీతి పై కేటీఆర్ మాట్లాడుతుంటే...

అధికారం దెయ్యం పట్టిన కేటీఆర్ వేదాలు వల్లించినట్లు ఉంది

బిఆర్ఎస్ మూడు ముక్కలాట లో ఓ ముక్క కవిత విడిపోవడం ఖాయం

బీజేపీ బిఆర్ఎస్ కలిసే ఉన్నట్లు బిఆర్ఎస్ నేతల మాటగా కవిత లేఖలో స్పష్టంగా చెప్పుకొచ్చారు

గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ నేతలు కేసిఆర్ పై పొగడ్తలు, సానుభూతి తెలుపుతున్నారు

బీజేపీ - బిఆర్ఎస్ మైత్రికి ఇంతకంటే నిదర్శనం ఏం ఉంటుంది

పదేళ్ల పాలనలో మీ కుటుంబం చేసిన అవినీతి బయటపడకుండా ఉండేందుకు నరేంద్ర మోదీ, అమిత్ షా కాళ్లు పట్టుకుంది ఎవరో ప్రజలకు తెలుసు

లిక్కర్ స్కాంలో కవితను బెయిల్ కోసం బీజేపీ కాళ్ల పట్టుకుంది ఎవరో కేటీఆర్‌కు తెలియదా..?

రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో కోమటి రెడ్డి ఒక సీనియర్ మంత్రి. కాంగ్రెస్‌లో ఇప్పుడు అంతా బాగుండడంతో తట్టుకోలేని కేటీఆర్ అనవసర విషయాలను ప్రస్తావిస్తున్నారు.

నేషనల్ హెరాల్డ్ ఈడీ కేసు బీజేపీ కక్షపూరితంగా కాంగ్రెస్‌పై సృష్టించిన కేసు. కాంగ్రెస్ సొంత పత్రికకు ఆ పార్టీ వారు నిధులు ఇవ్వడం అవినీతి ఎట్లా అవుతుంది..?

అసలుకాళేశ్వరం, మేడిగడ్డ, విద్యుత్ ఒప్పందాలు, ఫార్ములా రేస్ ఇలా ఒకటేమిటి మీ అవినీతి జాబితాకు అంతే ఉండదు. మీరు చేసిన కాంట్రాక్టులు, దందాలు మరిచి కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం విడ్డూరం.

ఒక వైపు కవిత, మరోవైపు కాళేశ్వరం కేసుతో ఉక్కిరిబిక్కిరవుతున్న కేటీఆర్ ఎటూ పాలుపోక చివరికి మీడియాపై కూడా విమర్శలు చేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనం

## కేంద్ర రాష్ట్రాల మధ్య మరింత సమన్వయం, సహకారం అవసరం

# ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి






భారత్ మరింత అభివృద్ధి చెందిన దేశంగా ముందుకు సాగుతున్న ప్రస్తుత సమయంలో కేంద్ర రాష్ట్రాల మధ్య మరింత సమన్వయం, సహకారం, సమాఖ్య స్ఫూర్తి అవసరమని ముఖ్యమంత్రిఎ. రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాష్ట్రాలను కేవలం ప్రయోగశాలలుగా మాత్రమే కాకుండా జాతీయ వృద్ధికి అవసరమైన చోదక శక్తిగా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. సహకార ఫెడరలిజమ్ శక్తిని వినియోగించి సమానత్వం, న్యాయం, శ్రేయస్సుతో పాటు అందరికీ సమాన అవకాశాలు అందించే భారతదేశాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ 10 వ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, దేశ సమగ్రాభివృద్ధి, తెలంగాణ పునర్నిర్మాణానికి అనుసరిస్తున్న విధివిధానాలు, భవిష్యత్తు లక్ష్యాలను సమగ్రంగా వివరించారు. తెలంగాణ రైజింగ్‌తో ప్రగతి పథంలో ముందుకు సాగుతున్న తెలంగాణ మాడల్‌ను సమావేశంలో ఆవిష్కరించారు. రాష్ట్రంలో చేపట్టిన అనేకానేక కార్యక్రమాలను సమగ్రంగా వివరించి అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు ఆర్థిక చేయూతను అందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన ఆర్థిక, పాలనాపరమైన ప్రాధాన్యతలపై చర్చించడానికి ఈ వేదిక నుంచి మాట్లాడటం గౌరవంగా, అదృష్టంగా భావిస్తున్నానంటూ.. ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ముందుగా పహల్గామ్ ఘటనను తీవ్రంగా ఖండించారు.

"పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ఘటనను తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఖండించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉగ్రవాదంపై పోరాటంలో దేశ సాయుధ దళాలు చేపట్టిన ప్రతి చర్యకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం.

దేశంలో శాంతి, ఐక్యతను కాపాడుకోవాలన్న సంకల్పానికి తెలంగాణ కట్టుబడి ఉంది. మన వీరుల ధైర్యానికి, త్యాగాలకు వందనాలు. 1971 లో పాకిస్థాన్ తో జరిగిన యుద్ధంలో దేశానికి చిరస్మరణీయ విజయం అందించిన మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకోవడం సముచితం" అని అన్నారు.

"దేశ స్వాతంత్రం సాధించి వందేళ్లయ్యే 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థతో కూడిన వికసిత్ భారత్ లక్ష్యాలను నిర్ధేశించుకోవడం స్ఫూర్తి దాయకం. ఆ లక్ష్యాలను చేరుకోగల సామర్థ్యం మనకుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రయాణంలో ముందువరుసలో నడవడానికి కీలక పాత్ర పోషించడానికి తెలంగాణ సిద్ధంగా ఉంది.

దేశం రాష్ట్రాల సమాఖ్య. అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల సమగ్ర, స్థిరమైన అభివృద్ధితోనే వికసిత్ భారత్ సాకారమవుతుంది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి ముడిపడి ఉంటుంది. ఈ సమయంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు మద్దతుగా నిలవడంతో పాటు ఆయా రాష్ట్రాల సామర్థ్యాలను ఉపయోగించుకోవడం అత్యవసరం. అదే సమయంలో వెనుకబడిన రాష్ట్రాలకు అవసరమైన ప్రతి సహాయాన్ని కేంద్రం అందించాలి. రాష్ట్రాల మధ్య సమతుల్యత చాలా కీలకం.

వికసిత్ భారత్‌కు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం తరపున, ప్రజల తరపున తెలంగాణ రైజింగ్ 2047 అనే నినాదంతో మా కార్యాచరణ పథకాన్ని సమర్పిస్తున్నాను. మా ఆకాంక్షలు, దృఢ సంకల్పానికి ఈ రోడ్ మ్యాప్ ప్రతిబింబిస్తుంది. మేం సంకల్పించిన సాహసోపేతమైన మార్పును సాధించాలంటే కేంద్ర ప్రభుత్వ సహకారం, భాగస్వామ్యం అత్యంత అవసరం. ఈ విషయంలో సహకార సమాఖ్య స్ఫూర్తితో కలిసి పని చేయాలని మేం ఆకాంక్షిస్తున్నాం.

వన్ ట్రిలియన్ డాలర్ల %+ూణూ% సాధించే రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండాలని కోరుకుంటున్నాను. జాతీయ స్థాయి అంచనాల ప్రకారం ఈ లక్ష్యం 15 ఏళ్లలో సాధ్యమవుతుందని భావిస్తున్నాం. కానీ, ఈ ప్రయాణాన్ని వేగవంతం చేసి పదేళ్లలోపే లక్ష్యాన్ని సాధించాలన్న సంకల్పంతో తెలంగాణ ఉంది.

2047 నాటికి జాతీయ జీడీపీకి తెలంగాణ 8 శాతం, అంటే 2.4 ట్రిలియన్ల స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేసి తెలంగాణ జాతీయ లక్ష్యాలకు చోదకంగా నిలబడుతుంది. దేశంలో ఇప్పటికే పారిశ్రామిక, సాంకేతిక, పరిపాలనా సంస్కరణల్లో తెలంగాణ అగ్రగామిగా ఉండటం గర్వంగా ఉంది.

ప్రస్తుతం దేశ జనాభాలో తెలంగాణ వాటా కేవలం 2.9 శాతంగా మాత్రమే ఉంది. ఆర్థిక సహకారం అందించడంలో తెలంగాణ వాటాను గణనీయంగా పెంచాలని కోరుకుంటున్నాం. భారత యూనియన్‌లో అత్యంత డైనమిక్, సంపన్న రాష్ట్రాల్లో ఒకటిగా ఎదగాలని మేం లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. స్థిరమైన, సమ్మిళితమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో పరస్పరం సహకరించుకోవాలి.

దేశంలోని 6 మహా నగరాలైన ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్‌ల పట్టణ జీడీపీలో ప్రధాన వాటాను కలిగి ఉన్నాయి. ముంబయి, ఢిల్లీ లాంటి నగరాలతో పోల్చితే పరిమాణంలో చిన్నదైనప్పటికీ హైదరాబాద్ ఇప్పటికే %+ణూ%లో సుమారు 2.5 శాతం సమకూర్చుతోంది.

ఆర్థిక, ప్రతిభ, పెట్టుబడి, సాంకేతిక పురోగతి కేంద్రాలుగా ఉన్న ఈ మహా నగరాల పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడంలో ప్రధానమంత్రి, సంబంధిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల నాయకత్వంలో జాతీయ స్థాయిలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

మిగతా 2లో

# అప్పుడు "ఈడీ" అపవిత్రం... ఇప్పుడు పవిత్రమా...?

**పదేళ్లు దెయ్యంలా తెలంగాణను పట్టి పీడించారు , రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించారు...**

**ఆ చేదు జ్ఞాపకాలను ప్రజలు ఇప్పుడిప్పుడే మరిచిపోతున్నారు ,అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేకనే మాపై దుష్ప్రచారం**

**బీజేపీతో చేసుకున్న చీకటి ఒప్పందంతోనే కాంగ్రెస్ పై విమర్శలు , తీరు మార్చుకోవాలంటూ బీఆర్ఎస్ నేతలకు మంత్రి శ్రీధర్ బాబు హితవు**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** అధికారంలో ఉన్నపుడు అపవిత్రంగా కనిపించిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్(ఈడీ)... ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులకు పవిత్రంగా కనిపిస్తుందా..??? అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రశ్నించారు.

ఇప్పుడు పొగుడుతున్న దర్యాప్తు సంస్థే గతంలో కవితపై కేసు నమోదు చేసిన సంగతిని మర్చిపోయారా..? అంటూ ఎద్దేవా చేశారు. ఆధారాల్లేకుండా

అక్రమంగా కేసులు నమోదు చేయడాన్ని సమర్థిస్తున్నారా... లేదా..? అని చెప్పాలని శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 60 ఏళ్ల కలను సాకారం చేస్తూ సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే... పదేళ్లు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణను దెయ్యంలా పట్టి పీడించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా%ౌ% ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ %ౌ% నియంతృత్వ పాలనతో ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఆ పార్టీ నాయకులకు కాంగ్రెస్ ను విమర్శించే హక్కు లేదన్నారు. ఆ చేదు జ్ఞాపకాలను తెలంగాణ ప్రజలిప్పుడిప్పుడే మరిచిపోతున్నారన్నారన్నారు.

ఆ చీకటి ఒప్పందమేంటి...?

"ఈడీ"ని పావుగా చేసుకొని కేడర్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసేలా కాంగ్రెస్ అగ్ర నాయకులపై బీజేపీ పెడుతున్న అక్రమ కేసులను బీఆర్ఎస్ నాయకులు సమర్థించడం వెనుకున్న చీకటి ఒప్పందాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ మార్గ నిర్దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోంది. ఇలాంటి తరుణంలో ఆధారాల్లేకుండా%ౌ% రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా... ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ బీజేపీ పెడుతున్న అక్రమ కేసులపై స్పందించాల్సిన అవసరం రాహుల్ గాంధీకి లేదన్నారు. ఆయన గురించి మాట్లాడే కనీస అర్హత కూడా బీఆర్ ఎస్ నాయకులకు లేదని స్పష్టం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారడం, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ఆ పార్టీ నాయకులు మాపై విమర్శలు చేస్తున్నారన్నారు.

ఆ కనీస అవగాహన లేదా..?

జాతీయ పార్టీలో నిర్ణయాలన్నీ అధినాయకత్వమే తీసుకుంటుందనే కనీస అవగాహన పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులకు లేకపోవడం దురదృష్టకరమన్నారు. సమాఖ్య వ్యవస్థలో కేంద్రంతో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందనే విషయం, అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రయోజనాలు పట్టకుండా కేంద్రంతో తరచూ తగువు పెట్టుకున్న మీకెలా తెలుస్తుందని ఎద్దేవా చేశారు.

రాష్ట్రం కోసం ఒక ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లి ప్రధాని, కేంద్ర మంత్రులను కలవడంలో తప్పేముందని, ఈ విషయంలో ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన తరచూ ఢిల్లీకి వెళ్లడం వల్లే సికింద్రాబాద్ నుంచి శామీర్ పేట్ వరకు నిర్మించతలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్, కాజీపేట్ లో కోచ్ ఫ్యాక్టరీ, జహీరాబాద్ నిమ్జ్ విషయంలో కదలికొచ్చిందనే విషయాన్ని మరువొద్దన్నారు.

మీ అప్పులకు వడ్డీ కడుతుందేవరూ...?

మీరు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతూ... గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతున్న మాపై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణ మాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి పథకాలు మీ కంటికి కనిపించడం లేదా%ౌ%? అని ప్రశ్నించారు.

మీకు నచ్చకపోతే తొలగించాలా...?

ఓవైపు సంక్షేమం... మరోవైపు అభివృద్ధిలో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ గా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు విమర్శించడం సరికాదన్నారు. ఆయన నచ్చాల్సింది తెలంగాణ ప్రజలకు... మీకు, మీ కేడర్ కు కాదన్నారు. మీరు నచ్చకే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశమిచ్చారనే విషయాన్ని మరువొద్దన్నారు. ఇప్పటికీ మీరే అధికారంలో ఉన్నట్లుగా ప్రవర్తించడం మీకే మంచిది కాదని హితవు పలికారు. ఒక ప్రధాన ప్రతిపక్షంగా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.

# ప్రజాబలం

25 మే 2025 ఆదివారం


## నాలుగేళ్ల 'అగ్నిపథ్' ఎవరి కోసం?

భారత్‌కు ఏడు పొరుగు దేశాలతో భూ, సముద్ర సరిహద్దులున్నాయి. ఇవి వరుసగా 14,868 కిమీ, 7,000 కిమీ (మొత్తం 21,868 కిమీ). ఒక్క బంగ్లాదేశ్‌తోనే 4,026 కిమీ భూ సరిహద్దు ఉంది. వీటిలో చాలా వరకు కంచె గాని, బి.ఎస్.ఎఫ్ పహారా గాని లేదు. ఇక, పాకిస్తాన్‌తో 3,323 కిమీ సరిహద్దు ఉంది. భారత్‌కు పొరుగు దేశాలతో సత్సంబంధాలనేవి గతానికి సంబంధించినవి. సోవియట్ రష్యా పతనం తర్వాత, యుద్ధ పరిస్థితిలో భారత్‌కు ప్రత్యక్షంగా అండగా నిలిచే దేశం ప్రపంచంలో మరేదీ లేదు. పైగా దేశంలో సైన్యం వినియోగం పెరుగుతోంది! అంతే కాదు. త్రివిధ దళాలు ఒకేసారి యుద్ధంలో పాల్గొనడం అసాధ్యం. ఈ పరిస్థితుల్లో, సైన్యాన్ని బలహీనపరిచే ఒక ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టడం చాలా ప్రమాదకరం. ఈ చర్యను ఖండించాలి కూడా. భారత ఆర్మీ 12 లక్షల మంది సైనికులతో ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద సైనిక దళం. ప్రతి సంవత్సరం 55,000 మంది సైనిక సిబ్బంది పదవీ విరమణ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం సగటున 60,000 మంది సైన్యంలోకి నియమితులవుతున్నారు. దేశంలోనే అతి పెద్ద ఉద్యోగ సంస్థ సైన్యం. భారత సైనికుల శారీరక, మానసిక బలం, వృత్తి నైపుణ్యాలు, క్రమశిక్షణ, సామర్థ్యం, దేశభక్తి, త్యాగాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయి. దీనికి కారణం అధిక-నాణ్యత, దీర్ఘకాలిక సైనిక శిక్షణా పద్ధతులు. ఆర్మీ లోని ఒక్కో సైనికుడు ఏడు సంవత్సరాల పాటు అత్యంత కఠినమైన శిక్షణ పొందుతాడు. శిక్షణలో విజయం సాధించిన వారిని యుద్ధ భూమిలో సైనికులకు సహాయకులుగా నియమిస్తారు. అక్కడ అవసరమైన అనుభవాన్ని గడించడానికి సైనికులను సహాయకులుగా నియమిస్తారు. అప్పుడు వారు నేరుగా యుద్ధంలో పాల్గొనవచ్చు. సైనికులకు ఇటువంటి సుదీర్ఘ శిక్షణ ఇవ్వడమనేది చాలా సాధారణమైన విషయం. 15 సంవత్సరాలపాటు సైన్యంలో సేవ చేసిన ఒక సైనికుడు ఉద్యోగ విరమణ చేసినప్పుడు 7 సంవత్సరాల శిక్షణతో కూడిన 15 సంవత్సరాల పని అనుభవమున్న సైనికుడిని ఆర్మీ కోల్పోతుంది. కఠోరమైన వ్యాయామం, క్రమశిక్షణ, సమతుల ఆహారం, అనుకూలమైన పని వాతావరణం, ఐక్యతా భావం, దేశం కోసం పని చేయాలనే మక్కువ వంటివన్నీ పౌర సమాజంలోని తోటివారితో పోలిస్తే రిటైర్మెంట్ సమయంలో ఆర్మీ జవాన్ శారీరక, మానసిక ఆరోగ్యంతో చురుకుగా వుంటాడు. 32 నుంచి 36 ఏళ్ల మధ్య సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ చేయాలనే నియమాన్ని దేశ తొలి రక్షణ దళాధిపతి, దివంగత బిపిన్ రావత్ వ్యతిరేకించారు. వీరిలా నైపుణ్యం, క్రమశిక్షణ కలిగిన మానవ వనరులను మరో 15 సంవత్సరాలు ఉపయోగించడం ఆర్మీకి ఎంతో ప్రయోజనకరమని ఆయన విశ్వసించారు. 62 సంవత్సరాల వయస్సులో ఉన్న ఒక సైనిక అధికారి ఆశించిన సామర్థ్యం, నాణ్యత, వేగంతో సేవలను అందించగలిగినప్పుడు 32-36 సంవత్సరాల మధ్య వయస్సుగల జవాన్ ఏ కారణం చేత ఆవిధంగా పనిచేయలేడనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ వయస్సును 58 సంవత్సరాలకు పెంచాలని ఆయన ప్రభుత్వానికి లిఖితపూర్వక ప్రతిపాదనను సమర్పించారు. అయితే, సైనికుల రిటైర్మెంట్ వయస్సు, సైన్యం సగటు వయస్సు ఎంత ఉండాలనే దానిపై సైన్యంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.

యుద్ధం ప్రజలకు హాని కలిగిస్తుంది. ఈ ప్రపంచం యుద్ధం నుండి విముక్తి పొందితే మంచిది. ప్రపంచంలో యుద్ధానికి, సైన్యానికి ఖర్చు చేసే భారీ మొత్తాన్ని ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించినట్లయితే ప్రపంచ ముఖచిత్రమే మారిపోతుంది. కానీ దాడి, దురాక్రమణ, యుద్ధం నిజమైనప్పుడు, దేశ ప్రయోజనాల కోసం సైన్యానికి డబ్బు కేటాయించేందుకు ఏ దేశమూ ఏమాత్రం వెనుకాడదు. సైన్యం సగటు వయస్సు తగ్గింపును, సైన్యం మీద చేసే ఖర్చు తగ్గింపును కారణంగా చూపించిన మోడీ ప్రభుత్వం 2022 నుండి 'లెఫ్టినెంట్' స్థాయి కంటే దిగువన ఉన్న అన్ని శాశ్వత పోస్టులకూ నియామకాలను నిలిపివేసింది. 'అగ్నిపథ్' ద్వారా మాత్రమే సైనిక నియామకాలు చేపట్టాలని నిర్ణయించింది. వాస్తవం ఏమిటంటే%ొ%సైన్యానికి, దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న ఈ అగ్నిపథ్ ప్రాజెక్టును ఉపసంహరించు కోవాలని, సైన్యంలో భారీ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, వ్యక్తిగతంగా లేదా సమిష్టిగా ఒక ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి%ొ%వామపక్షాలు మినహా ఏ బిజెపి యేతర పార్టీ కూడా చొరవ తీసుకోలేదు. 17 నుండి 21 సంవత్సరాల మధ్య వయస్సుగల యువకులను 'అగ్నివీర్ ప్రాజెక్ట్' కింద 4 సంవత్సరాల పాటు సైన్యంలో నియమించుకుంటారు. ఏటా 46,000 మంది అగ్నివీర్ సిబ్బందిని నియమిస్తారు. వీరిలో 75 శాతం మంది (34,500) 4 సంవత్సరాల తర్వాత 25 సంవత్సరాల వయస్సులో రిటైర్ అవుతారు. మిగిలిన 25 శాతం మంది (11,500) 4 సంవత్సరాల తర్వాత శాశ్వత సైనిక సిబ్బందిగా నియమితులవుతారు. ఇతర శాశ్వత నియామకాలేవీ ఉండవు.

2019 జనవరి 1 నాటికి, సైన్యంలో 1,04,653 ఖాళీలు ఉన్నాయి. 2019 నుండి 2023 వరకు నాలుగు సంవత్సరాలలో శాశ్వత నియామకాలు జరగలేదు. 2025 వరకు శాశ్వత నియామకాలు ఉండవు. సంవత్సరానికి సగటున 55,000 ఉద్యోగ విరమణలతో 2026 జనవరి 1 నాటికి సైన్యంలో (1,04,653 ం 55,000 7) 4,89,653 ఖాళీలు ఉంటాయి. 12 లక్షల మంది సైనికుల స్థానంలో 7 లక్షల మంది సైనికులు ఎంత పని చేయగలరు? అత్యవసర సమయాల్లో సైన్యానికి సహాయం చేయగల సెంట్రల్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్‌లో 2022 జనవరి1 నాటికి 2,50,000 ఖాళీలు ఉన్నాయి. సైన్యంలో ఇంత పెద్ద సంఖ్యలో ఖాళీలున్న సమయంలో ఒకవేళ యుద్ధాన్ని ఎదుర్కోవాల్సి వస్తే! పౌర రక్షణ మాటేమిటి? దేశం ఇబ్బందుల్లో పడుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 2026 నుండి ఏటా 11,500 మంది అగ్నివీర్‌లను శాశ్వత స్థానాలకు నియమిస్తారు. చాలా పెద్ద సంఖ్యలో సైనికులు ఉద్యోగ విరమణ చేస్తారు. కాబట్టి 2026 నుండి, ఈ 7 లక్షలుగా వున్న సైన్యం సంఖ్య ప్రతి సంవత్సరం తగ్గుతూనే ఉంటుంది. మూడవది-నాలుగు సంవత్సరాల అగ్నివీర్ లను 6 నెలల నామ్ కే వాస్తే శిక్షణ తర్వాత నేరుగా యుద్ధానికి పంపుతారు. ఏడేళ్ల శిక్షణ తర్వాత సైన్యానికి సహాయకులుగా వెళ్లడానికి కేవలం ఆరు మాసాల శిక్షణతో సైనికులకు సహాయకులుగా పంపడానికి ఎంత వ్యత్యాసం వుంటుంది? ఇది ప్రత్యామ్నాయం అవుతుందా? యుద్ధం జరిగే అవకాశం ఉన్న దేశాలు తమ దళాల సంఖ్యను పెంచడంతో పాటు శిక్షణా వ్యవధిని, నాణ్యతను నిరంతరం మెరుగు పరుస్తున్నాయి. యుద్ధ భూమిలో సైనిక శిక్షణ పొందిన శత్రు సైనికులతో పోటీ పడటానికి 6 నెలల శిక్షణతో నాలుగేళ్ల కాంట్రాక్ట్ సైనికులు ఏ మంత్రదండాన్ని ఉపయోగిస్తారు? 2026 నుండి ఏటా 60,000 మందికి బదులుగా 11,500 మంది అగ్నిమాపక సిబ్బందిని శాశ్వత స్థానాలకు నియమిస్తారు. అంటే ఏటా 48,500 శాశ్వత నియామకాలకు అవకాశం తగ్గిపోతుంది. దేశ జనాభాలో 50 శాతం 24 ఏళ్ల లోపువారు. 65 శాతం మంది 35 ఏళ్ల లోపువారు. జనాభా సగటు వయస్సు 27.5 సంవత్సరాలు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి చూసినట్లయితే ప్రస్తుతం దేశంలో నిరుద్యోగం అత్యధిక స్థాయిలో ఉంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉపాధి దాదాపు సున్నా. ప్రభుత్వం సంవత్సరానికి ఉద్యోగ అవకాశాల సంఖ్యను 45,500కు తగ్గించడం ద్వారా నిరుద్యోగుల సంఖ్యను పెంచింది. ఇది ఉద్యోగార్థులను నిరాశపరిచింది. నాలుగేళ్ల తర్వాత రిటైర్ అయిన అగ్నివీర్ లకు ఎటువంటి పెన్షన్ లభించదు. 4 సంవత్సరాల సర్వీస్ సమయంలో తమ నెలవారీ జీతం నుండి 30 శాతం చొప్పున పక్కన పెట్టిన రూ.5,04,000 (వడ్డీని మినహాయించి), ప్రభుత్వం నుండి రూ.6,67,000 పొందుతారు. నాలుగేళ్ల సర్వీస్ తర్వాత, 21-25 సంవత్సరాల మధ్య వయస్కులైన అగ్నివీర్‌లు ప్రతి సంవత్సరం 37,500 మంది తమ ఉద్యోగాలను కోల్పోయి మళ్ళీ ఉద్యోగ మార్కెట్‌లోకి ప్రవేశిస్తారు. 25 సంవత్సరాల వయస్సులో ఉద్యోగం చేస్తూ మళ్ళీ నిరుద్యోగిగా మారడం, నెలవారీ ఆదాయం పూర్తిగా ఆగిపోవడం ఇవన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి వున్న సమస్యలు. ఈ 4 సంవత్సరాలు వారికి చదువుకోవడానికి లేదా మరో ఉద్యోగానికి సిద్ధం కావడానికి అవకాశం ఉండదు. కాబట్టి ఈ అగ్నిపథ్ సిబ్బంది అత్యంత పోటీ వాతావరణం వున్న ఉపాధి మార్కెట్‌లో కొత్త ఉద్యోగాలను పొందలేరని భావించవచ్చు. వాస్తవానికి, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉద్యోగ విరమణ చేసిన సైనిక సిబ్బందికి కేటాయించిన 92-95 శాతం స్థానాలు ఎల్లప్పుడూ ఖాళీగా ఉంటాయి.

## కేంద్ర రాష్ట్రాల మధ్య మరింత సమన్వయం, సహకారం అవసరం

# ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఈ టాస్క్‌ఫోర్స్ ఆయా నగరాల్లో ప్రత్యేక సమగ్ర పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాలకు పెట్టుబడులు, పాలన సంస్కరణలపై ప్రత్యేకమైన వ్యూహం ఉండాలి. జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఊపును తీసుకురావడంతో పాటు లక్షలాది ఉద్యోగాలను సృష్టించడంలో, ప్రపంచ పట్టణ ఆర్థిక వ్యవస్థలో భారతదేశ స్థానాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది.

తెలంగాణ రైజింగ్ 2047 లో మహిళా సాధికారత కీలకం. మహిళల సంఘాలకు పెట్టుబడులు సమకూర్చడం వలన వారి కుటుంబాలు, సంఘాలు, ఆర్థిక వ్యవస్థలో మంచి ఫలితాలు వస్తాయని తెలంగాణ ప్రభుత్వం దృఢంగా విశ్వసిస్తోంది. మహిళా స్వావలంబన, పెట్టుబడులు, చలనశీలత, ఆర్థికాభివృద్ధిని దన్నుగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం 'ఇందిరా మహిళా శక్తి మిషన్'ను ప్రారంభించింది.

యువత సాధికారితపై రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం యువతను సమర్థమైన, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే పౌరులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకుని అందుకు అనుగుణంగా అనేక కార్యక్రమాలు చేపట్టింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, పోలీస్ పాఠశాల, ఏటీసీలు, పరిశ్రమలతో అనుసంధానమైన నైపుణ్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టాం.

పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం 'రాజీవ్ గాంధీ సివిల్ సర్వీసెస్ అభయహస్తం' పథకాన్ని ప్రారంభించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు స్వయం ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పించేందుకు 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించాం. దేశంతో పాటు రాష్ట్రంలో కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా కేవలం ఒక్క ఏడాదిలోనే 60 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం కీలక మైలురాయిని చేరుకుంది.

వాతావరణ మార్పులతో గత పదేళ్లుగా రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని విధాన ఎజెండాలో ముందు వరుసలో ఉంచింది. రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న ధాన్యానికి కింటాకు రూ. 500 ప్రోత్సాహకం, 5 లక్షల మేరకు బీమా అందిస్తున్నాం. గిరిజన రైతుల వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు 'ఇందిరా సౌర గిరిజల వికాసం' పథకాన్ని ప్రారంభించాం.

సుదీర్ఘకాలంగా ఉన్న అసమానతలను తొలగించాలన్న లక్ష్యంతో మా ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేపట్టిందని, ఇది తెలంగాణ సాధించిన మరో ఘనతను మీతో పంచుకోవడం నాకు గర్వంగా ఉంది. ఈ సర్వే తెలంగాణకు ఎక్స్-రే వంటిది. ఈ చారిత్రాత్మక చర్యకు గుర్తింపుగా, 2024, ఫిబ్రవరి 4న 'సామాజిక న్యాయ దినం'గా ప్రకటించాం. ఇందుకు సంబంధించి రెండు బిల్లులను గౌరవనీయ భారత రాష్ట్రపతి ఆమోదానికి కేంద్ర ప్రభుత్వానికి పంపాం.

ఇది తెలంగాణలో సామాజిక న్యాయం, సమగ్రత సాధనలో కీలక ఘట్టం. కచ్చితమైన, భారీ డేటా సేకరణ, సమ్మిళిత విధాన రూపకల్పన, సామాజిక న్యాయానికి పునాదిగా ఎలా ఉపయోగపడుతుందో చూపడం ద్వారా తెలంగాణ దేశానికి నమూనాగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలనే నిర్ణయానికి మా శాసనసభ తీర్మానం ప్రేరణనివ్వడం మాకు గర్వకారణం.

ఎస్సీ ఉప వర్గీకరణను సమర్థిస్తూ గౌరవ సుప్రీంకోర్టు 2024, ఆగస్టు 1న చారిత్రాత్మక తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో ఎస్సీ ఉప వర్గీకరణపై పరిశీలన చేసి సిఫార్సులు చేయాలని జస్టిస్ షమీమ్ అక్తర్ అధ్యక్షతన ప్రత్యేక విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరాం. సమగ్ర విశ్లేషణ అనంతరం కమిషన్ ఎస్సీల్లోని 59 కులాలను మూడు వర్గాలుగా విభజించాలని సిఫార్సు చేసింది.

మారుతున్న కాలానుగుణంగా ఆర్థిక ప్రగతి పథం వైపు నడిపించడానికి తెలంగాణ పారిశ్రామిక రంగం పురోగతికి ప్రగతిశీల విధానాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు, కేంద్రీకృత నైపుణాభివృద్ధి వంటి అంశాలతో వ్యూహాత్మక పారిశ్రామికీకరణ ఎజెండాను తెలంగాణ అనుసరిస్తోంది. తెలంగాణ రాష్ట్రం తమదైన ఆర్థిక వ్యవస్థలతో పూర్తి పట్టణ (కోర్ అర్బన్)-పాక్షిక పట్టణ (సెమీ అర్బన్), గ్రామీణ ప్రాంతాలుగా విభజించి అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాం.

హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీని లేదా భారత్ ఫ్యూచర్ సిటీని భారతదేశపు మొట్టమొదటి నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. భిన్న రంగాలు, స్థిరమైన పట్టణ-పారిశ్రామిక కేంద్రంగా 30 వేల ఎకరాలలో విస్తరించి ఉన్న ఈ నగరం నిర్మితమవుతోంది. 15 లక్షల మందికి నివాసం, 7.5 లక్షల మందికి ఉపాధిని కల్పించేలా రూపొందుతోంది.

భారత్ ఫ్యూచర్ సిటీలో %ూ×% సిటీ, హెల్త్ సిటీ, లైఫ్ సైన్సెస్ హబ్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ ఎలక్ట్రానిక్స్ జోన్, %జు౦% మరియు ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ జోన్, రెసిడెన్షియల్ మరియు ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్, స్పోర్ట్స్ సిటీ, యూనివర్సిటీ, ఎడ్యుకేషనల్ హబ్ మరియు డేటా హబ్ వంటి ప్రత్యేక జోన్లు ఉంటాయి.

తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో, ముఖ్యంగా ఐటీ, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక రంగాల్లో సేవల రంగం కీలక పాత్ర పోషిస్తోంది. ఈ విషయంలో రాష్ట్రం జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలిచింది. 2024%-25 (ూజు%) ఆర్థిక సంవత్సరంలో, సేవల రంగం తెలంగాణ %+ూవాా% లో 66 శాతం వాటాను అందించింది.

మహిళా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ.. మరియు సమ్మిళిత సాంకేతికత సాధికారత లక్ష్యంగా తెలంగాణ పనిచేస్తోంది. అలాగే పర్యావరణ హిత మౌలిక వసతులు కల్పిస్తోంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025 తీసుకొచ్చాం. విద్యుత్ వాహనాల వినియోగం పెంచాలన్న లక్ష్యంతో వాటిపై వంద శాతం రోడ్డు పన్ను మినహాయించాం. 2030 నాటికి రాష్ట్రంలో 6 వేల పబ్లిక్ %జు౦% ఛార్జింగ్ స్టేషన్లు, 2035 నాటికి 12 వేల స్టేషన్లు ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించాం.

రాష్ట్ర భవిష్యత్తును మార్చగల దార్శనిక పట్టణ ప్రాజెక్టులను తెలంగాణ ప్రభుత్వం చేపడుతోంది. హైదరాబాద్ మెట్రో రైలు నెట్‌వర్క్ విస్తరణ, మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్, ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వేలు, ప్రాంతీయ రింగ్ రోడ్ ఇందులో ఉన్నాయి. అనుసంధానతను (కనెక్టివిటీ) మెరుగుపర్చడం, రాకపోకలను (ప్రయాణాలు) ప్రోత్సహించడం, ఆర్థిక వృద్ధికి కొత్త జోన్‌లను తెరవడమే ఈ పనుల లక్ష్యం.

తెలంగాణ అభివృద్ధిని వేగవంతం చేయడమే కాకుండా జాతీయ ఆర్థిక, మౌలిక సదుపాయాల వృద్ధికి గణనీయంగా దోహదపడే ఈ ప్రాజెక్టులకు భారత ప్రభుత్వం నిర్మాణాత్మక మద్దతు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కోరుతోంది.

దక్షిణ తెలంగాణలోని కరువు పీడిత మరియు ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు ఎస్. జైపాల్ రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జీవనాడి.

ఈ పథకం 1,226 గ్రామాల తాగునీటి అవసరాలను, 12.36 లక్షల ఎకరాలకు సాగు నీటి వసతిని కల్పిస్తుంది. ఈ ఎత్తిపోతల పథకానికి అవసరమైన అనుమతులు %జౌజ% ఇవ్వాలని, పథకానికి ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన (%ూవీఖు%) కింద ఆర్థిక సహాయం అందించాలి.స్థిరమైన, సమ్మిళిత పారిశ్రామిక అభివృద్ధికి తెలంగాణ ఒక నమూనాగా అవతరించింది. గత రెండు సంవత్సరాల్లో దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశాల్లో ప్రపంచవ్యాప్తంగా వివిధ కంపెనీల ద్వారా 52 వేల పైచిలుకు ఉద్యోగాలను కల్పించే రూ.2.18 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది" అని ముఖ్యమంత్రి వివరించారు.దాదాపు వందకు పైగా అంశాలతో తెలంగాణ రైజింగ్ ఎజెండాను సమగ్రంగా నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

కేంద్ర రాష్ట్రాల మధ్య పరస్పరం సహకారం, సమన్వయం ఉండాలని అభిలషించారు. దేశం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి తెలంగాణ సంపూర్ణంగా సహకరిస్తుందని స్పష్టం చేశారు.

## గాంధీ భవన్ లో మీడియా తో మంత్రి పొన్నం ప్రభాకర్



కేటీఆర్ గారు కాంగ్రెస్ పార్టీ మీద మాట్లాడడం కంటే ముందు వారి పార్టీ అంతర్గతంగా జరుగుతున్న అంశంలో స్వయంగా కవిత మాట్లాడుతూ కేసీఆర్ దేవుడు ఆయన చుట్టూ దయ్యాలు చేరారు అని మాట్లాడారు

ఆ దయ్యాలు ఎవరో కెటిఆర్ జవాబు చెప్పాలి

కవిత గారీ మీడియా కవరేజ్, ప్రెస్ కాన్ఫరెన్స్ లు లీకుతో ఫీల్ అయి వల్లనో మళ్ళీ కవిత పోయి కెటిఆర్ ముందు రావాలని చెప్పారో చెప్పాలి

బేస్ లెస్ ఆరోపణలపై స్పందించము

కాంగ్రెస్ పార్టీని విమర్శించే ముందు మీ పార్టీలో మీ కుటుంబ సభ్యురాలు కేసీఆర్ దేవుడు ఆయన పక్కన దయ్యాలు ఉన్నాయి అని అన్నారు అందుకు లేఖ లీక్ కావడమే నిదర్శనం అని స్వయంగా కవిత చెప్పారు..దానికి జవాబు చెప్పి కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తే తరువాత మా నాయకునిపై మేము జవాబు చెప్తాం..

## వాళ్లకి నో ఎంట్రీ: జగన్ క్లారిటీ



విజయవాడ, మే 24, వైసీపీ అధినేత వైఎస్ జగన్ తాను నమ్మిన వాళ్లే తనను మోసం చేశారన్న అభిప్రాయంలో ఉనట్లుంది. ఆయన వ్యవహారశైలి చూస్తుంటే అదే అర్ధమవుతుంది. తాను నమ్మి పదవులు ఇచ్చిన వారంతా కష్టకాలంలో వదలి పెట్టి వెళ్లిపోతున్న విషయాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు. అలాగని వారిని ఆపేందుకు ఎలంటి ప్రయత్నమూ చేయలేదు. అందుకు ఇగో అడ్డువస్తుంది. వెళ్లేవారిని ఆగమంటే ఆగుతారా? అన్న ధోరణిలో జగన్ ఉన్నారని ఆయనకు సన్నిహితంగా ఉన్నవారు చెబుతున్నారు. ఇక ఎవరిని నమ్మాలి? అని జగన్ ఇటీవల జరిగిన నేతల సమావేశంలో జగన్ ప్రశ్నించినట్లు తెలిసింది. అధికారంలో ఉన్నప్పుడు పదవులు కట్టబెట్టినా తాను ఏం చేశానని నమ్మకద్రోహం చేసి వెళుతున్నారని జగన్ ఆవేదన చెందినట్లు సమాచారం. వైఎస్ జగన్ కు అత్యంత సన్నిహితులుగా ఉన్న మోపిదేవి వెంకటరమణ, బాలినేని శ్రీనివాసులురెడ్డి, విజయసాయిరెడ్డి లు వెళ్లిపోవడం పైనే ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. కిలారు రోశయ్యకు కూడా వాళ్ల మామకు మాత్రమే కాకుండా ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినా అధికారం కోల్పోయిన వెంటనే పార్టీని వదిలివెళ్లిపోవడంపై జగన్ ఒకింత నిరాసక్తతను ప్రదర్శించారట. వీరికి తాను ఏం తక్కువ చేశానంటూ వైసీపీ నేతల వద్ద జగన్ వ్యాఖ్యానించారంటే వారి విషయంలో పార్టీ అధినేత ఎంతగా హర్ట్ అయ్యారో చెప్పకనే తెలుస్తుంది. కొందరు పదవులు ఇవ్వకపోయినా పార్టీని వదలి వెళ్లలేదని, అలాంటి వారికి మాత్రం అధికారంలోకి వచ్చిన తర్వాత అందలం ఎక్కించడం గ్యారంటీ అని కూడా చెబుతున్నారట. ఈ సందర్భంగా నేతలు ఆసక్తికరమైన విషయాన్ని జగన్ ముందు నేతలు ఉంచారట. పార్టీని వీడిన వెళ్లిన నేతలు అక్కడకు వెళ్లినా హ్యాపీగా లేరని, వారు ఎన్నికలకు ముందు తిరిగి వైసీపీలోకి వచ్చే అవకాశముందని సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారని తెలిసింది. అయితే జగన్ వెంటనే తడుముకోకుండా నమ్మకద్రోహం చేసిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకునే ప్రశ్నే లేదని, వారి స్థానంలో కొత్త వారిని ఎంపిక చేసి వారిని గెలిపించుకునే ప్రయత్నం చేద్దామని అన్నట్లు తెలిసింది. అలా పార్టీలో చేర్చుకుంటే క్యాడర్ తో పాటు ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళతాయని, అందుకే అటువంటి ప్రతిపాదనలు ఎవరు తెచ్చినప్పటికీ తన వద్దకు మాత్రం తేవద్దని జగన్ ఖరాఖండిగా చెప్పినట్లు వైసీపీలో టాక్ వినిపిస్తుంది. అంటే ఇటీవల కాలంలో పార్టీని వీడి వెళ్లిపోయిన నేతలకు ఇక నో ఎంట్రీ అని జగన్ చెప్పినట్లు తెలిసింది. ఎంతటి వారైనా, చివరకు బంధువులకు కూడా నో ఛాన్స్ అంటూ ఆయన క్లారిటీని నేతలకు ఇచ్చినట్లు తెలిసింది. తనతో కష్టంలో ఉన్న వాళ్లతోనే తన ప్రయాణం ఉంటుందని, భయపడి వెన్నుచూపి పారిపోయే వాళ్లతో పొలిటికల్ జర్నీ తాను చేయలేనని కూడా జగన్ తెగేసి చెప్పినట్లు అంటున్నారు. ఎవరైనా వెళతామన్నా తనకు అభ్యంతరం లేదని, తనకు అధికారం ముఖ్యం కాదని, తాను మరో ఇరవై ఐదేళ్ల పాటు రాజకీయాలు చేస్తానన్న నమ్మకం ఉందని, తనతో నమ్మకంగా ఉన్నవారికే ప్రాధాన్యత ఉంటుందని కూడా జగన్ సీనియర్ నేతల ముందు కుండబద్దలు కొట్టినట్లు తెలిసింది. దీంతో వెళ్లిన వారికి గేట్లు క్లోజ్ అయినట్లేనని పార్టీ నుంచి అందుతున్న సమాచారం

# వైపరీత్యాల పట్ల అవగాహన ఏదీ

ప్రపంచ వ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకు పడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నం అవుతున్నాయి.ఈ సందర్భంగా ప్రకృతి వైపరీత్యాల గురించి అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరం. సహజ, సాంస్కృతిక వనరులను ధ్వంసం చేసి, ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే ప్రకృతి పరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు. విపత్తు అనే పదాన్ని ఇంగ్లీష్‌లో "డిజాస్టర్" అంటారు. ఇది మధ్యయుగం నాటి ఫ్రెంచి పదం. దీన్ని మూడు భాషా పదజాలల నుంచి గ్రహించారు. అవి..1) డస్ (ఐబం), ఆస్టర్ (ఌర్వతీ) అనే గ్రీకు పదాలు. 2) డెస్ (ఐవం), ఆస్ట్రే (ఌర్తీవ) అనే ఫ్రెంచ్ పదాలు. 3) డిస్ (ఐఅం), ఆస్ట్రో (ఌర్తీశీ) అనే లాటిన్ పదాలు గ్రీకు, లాటిన్ భాషల్లో డిజాస్టర్ అంటే 'దుష్ట నక్షత్రం' అని అర్థం. అలానే విపత్తు అనే పదాన్ని ఇంగ్లీషులో డిసాస్టర్ అంటారు. విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. పర్యావరణ స్థితి విచ్ఛిన్నం అవుతుంది. భూమి కంపించడం వలన జరిగే వైపరీత్యాలు, జల వైపరీత్యాలు, వడగాలి, అగ్ని, మహమ్మారులు, అంతరిక్షం ప్రభావాల సంఘటనలు , సౌర జ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది. విపత్తుల వల్ల 1) వరదలు - 30 శాతంబీ 2) తుపానులు - 21 శాతంబీ 3) కరవు- 19 శాతంబీ 4) మహమ్మారి వ్యాధులు - 15 శాతంబీ 5) భూకంపాలు, సునామీలు - 8 శాతంబీ 6) భూతాపాలు - 4 శాతం 7) హిమపాతాలు - 11 శాతంబీ 8) అగ్ని పర్వతాలు - 1 శాతంబీ 9) కీటక దాడులు - 1 శాతంబీ నష్టాలు సంభవిస్తున్నాయి. డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ (ఐడీకేఎన్) రిపోర్టుల ప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలు ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఏదో ఒక విపత్తుకు తరచు గురవు తున్నాయి. దేశంలోని తీర ప్రాంతాలు విశిష్టమైన ప్రకృతి వనరులు, జీవ వైవిధ్యానికి ప్రతీకలు. దేశ ఆర్థిక పరిపుష్టి లో విశేషమైన పాత్ర ఇవి పోషిస్తున్నాయి.13 రాష్ట్రాల్లోని 84 జిల్లాలు, అండమాన్, లక్షద్వీప్ కేంద్రపాలిత రాష్ట్రాల్లో 7,500 కిలోమీటర్లలో సముద్ర తీర ప్రాంతం విస్తరించి ఉంది. వీటిల్లో గుజరాత్ (1,214 కి.మీ.) ఆంధ్రప్రదేశ్‌లో (7 కి.మీ.) రాష్ట్రాల్లో అధికంగా తీరప్రాంతం ఉంది. అడవులు, చిత్తడి నేలలు, పగడపు దిబ్బలు, ఉప్పునీటి కయ్యలు, ఇసుక నేలలు వంటి జీవ వైవిధ్యం తీరప్రాంతాల్లో ఉంటాయి. తీరంలోని యాభై కిలోమీటర్ల లోపు రమారమి ముప్పై కోట్ల మేర జనాభా నివసిస్తుంది. పర్యావరణ సమ తుల్యత లోపించడం వాతావరణంలో పెనుమార్పులు విపత్తులకు మూలకారణం పెరుగుతున్న జనాభా, నగరీకరణ, తీర నియంత్రణ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలు, పరిశ్రమలు, ఓడరేవుల విస్తరణ తీరంలోని జీవ వైవిధ్యానికి చేటు తెస్తూ సమస్యకు ఆజ్యం పోస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం.. భారత దేశంలో సంభవించే విపత్తుల వల్ల జాతీయ ఆదాయంలో ఏటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. 'ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్' రిపోర్ట్ ప్రకారం భారత్‌లో గత మూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800 కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటి వరకు భారత దేశంలో, ప్రపంచంలోనూ ఎక్కువసార్లు సంభవించిన విపత్తు 'వరదలు'గా ఆ నివేదిక పేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్య సమితి తాజా నివేదిక కుండ బద్దలు కొట్టింది. 20 ఏళ్లలో విపత్తుల కారణంగా దేశం 7,950 కోట్ల డాలర్లు (సుమారు రూ.5.91 లక్షల కోట్లు) నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తుల పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ, దేశాలు నష్టపోయిన మొత్తం విలువ 2.9 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకుముందు 20 ఏళ్ల వ్యవధి నష్టాల కంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తుల వల్ల నష్ట పోతున్న వారి సంఖ్య 211 మిలియన్లు. విపత్తుల వల్ల భారత్ లో ఏటా 10 బిలియన్ల డాలర్ల నష్టం నష్టం జరుగుతోంది. మన దేశంలో భూమి వరదలకు 12శాతం ( 8శాతం) గురవుతోంది. ప్రకృతి వైపరీత్యాలైన తుపానులు, వరదల్లో మృతి చెందేవారికి ప్రభుత్వం నష్ట పరిహారాన్ని ఇస్తోంది. ప్రకృతి విపత్తులు, బీమా రంగం తన పాత్రను ఎక్కువగా నిర్వర్తిస్తూ వస్తూంది. ఈ రంగం, కొన్ని నష్టాలను పూడ్చుటకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తుంది. హరికేన్లు, దావాలనాలు, ఇతర విపత్తులు సంభవించి నపుడు ఈ బీమా రంగం సాయం అందిస్తున్నది. పర్యావరణ పరిరక్షణ చట్టం(1986)కు అనుబంధంగా తీరప్రాంత నియంత్రణ నిబంధనల పేరిట కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్ జెడ్) నోటిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం 1991లో అమలులోకి తీసుకొచ్చింది. కొన్ని వర్గాల కార్యకలాపాలకు అడ్డుగా ఉన్న ఈ నిబంధనలను అమలు చేయడంలో ప్రభుత్వ వ్యవస్థ విఫలమయింది. విదేశీ నౌకా నియంత్రణ, పర్యా వరణ పరిరక్షణ, ప్రమాదకర వ్యర్థాల నిర్వహణ, అటవీ, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక చట్టాలు తీరప్రాంత పరిరక్షణతో ముడిపడి ఉన్నాయి. 1991 నాటి నిబంధనల్లో తీరాన్ని మూడు విభాగాలు(సీఆర్ జెడ్-1,2,3)గా విభజించారు. ఆయా ప్రాంతాల్లో వివిధ నిర్మాణాలు చేపట్టడానికి నియంత్రణలు విధించాలి. అయితే పలు ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు చేపట్టే కార్యక్రమాలకు ఇవి అడ్డుగా ఉన్నాయన్న ఉద్దేశంతో నిబంధనల్లో సవరణలు తీసుకొచ్చారు తప్పితే, నోటిఫికేషన్ లక్ష్యాలకు అనుగుణంగా నియమాలు అమలు చేసిన దాఖలాలు తక్కువ. సీఆర్జెడ్ నిబంధనలను 1991 మధ్య కాలంలో 12సార్లు సవరించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల విస్తరణకు అనుమతించారు. ఈ నోటిఫికేషన్ అమలుచేయాల్సిన బాధ్యత రాష్ట్రాలదే. అయితే నిబంధనల అన్ని అభివృద్ధి కార్యక్రమాలను నియంత్రించి ప్రకృతి వ్యవస్థలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అభివృద్ధి పనుల పేరిట మడ అడవులు, హరితవనాలను విచ్చలవిడిగా ధ్వంసం చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు నిధులు, కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విపత్తుల యాజమాన్య ప్రణాళికల అమలు మొక్కుబడిగా మారాయి. 2011 నుంచి కేంద్ర ప్రభుత్వ సాయంతో నిర్మించ తలపెట్టిన బహుళ ప్రయోజక దశాబ్దాల క్రితంనాటి తుపాను షెల్టర్లు పూర్తిగా శిథిలమయ్యాయి. ప్రకృతి వైపరీత్యాల నివారణకై, ప్రణాళికలను బడ్జెట్లో ప్రత్యేకంగా పొందు పరచాల్సిన అవసరం ఉంది. నష్టం అంచనాలో పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలను భాగ స్వాములను చేయాలి. ప్రకృతి వ్యవస్థలకు హాని కలగకుండా, గొలుసుకట్టు హరిత వనాల పెంపకానికి, మడ అడవుల పునరుద్ధరణకు ప్రత్యామ్నాయ వనీకరణ నిధులను సమకూర్చాలి. వైపరీత్యాలకు దారి తీయకుండా తీరప్రాంత వనరుల వినియోగం జరిగేలా చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేయాలి. క్షేత్రస్థాయి నుంచి పైదాకా ప్రభుత్వ వ్యవస్థల స్పందన బట్టి బాధిత ప్రజలకు భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కో గలమనే ధైర్యం కలిగించాలి.

# మసకబారుతున్న కుటుంబ వ్యవస్థ

భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు, నాగరికత పురోగతికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. ఆ వ్యవస్థ మూలాలే నేడు ఆధారాలను కోల్పోతున్నాయి. రక్త సంబంధము, సహచరత్వము, ఒకే నివాసం అంశాల విషయంలో కుటుంబ నైతిక, సామాజిక సూత్రాలు, సమైక్యత, సంఘటిత సమిష్టి జీవన విధానం గురించి ఈ కాలంలో పట్టింపులు లేకుండా పోతున్నాయి. కుటుంబం అనగా ఒకే గృహంలో నివసించే కొంత మంది మానవుల సమూహం. వీరు సాధారణంగా పుట్టుకతో లేదా వివాహముతో సంబంధమున్నవారు. సమాజంలో వివిధ మతపరమైన వివాహ చట్టాలు కుటుంబ వ్యవస్థను గుర్తించాయి. నాగరికత విస్తరణకు పూర్వమే మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని వివిధ గ్రంథాలలో పొందుపరచబడి ఉంది. నాగరిక ప్రపంచంలోనూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లింది. మనదేశంలో ఉమ్మడి కుటుంబాలు సిరిసంపదలతో తూలతూగాయనడంలో సందేహం లేదు. ఒక కుటుంబంలో తాత మొదలు వారి పిల్లలు వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి అనే గొడుగు కింద ఒదిగి పోయేవి. ఇంటి లోని పెద్దకు అందరూ గౌరవం ఇవ్వాల్సిందే. ఆయన మాటే వేదవాక్కు. అందరిదీ ఉమ్మడి వ్యవసాయమే. సమష్టి సంపదనే, సమష్టి భోజనాలే ఉండే వంటే ముచ్చటేస్తుంది. తల్లిదండ్రులు, అత్తమామలు, అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు, బావా మరదళ్లు, బంధు మిత్రులు, తాతలు, బామ్మలు, మనవలు, మనవ రాండ్రతో కళకళలాడే ఉమ్మడి కుటుంబాలు ఆప్యాయతలు ప్రేమానురాగాలకు నిలయాలు. పిల్లలు చిన్నవయస్సులో ఉన్నపుడు తల్లిదండ్రుల చెంతనే ఉంటారు. వారు పెద్దవారై పెళ్ళిళ్ళు అయిపోతే ఎవరి కుటుంబాలు వారివే. అంటే ఒక కుటుంబం నుంచి మరిన్ని కుటుంబాలు ఉద్భవిస్తున్నాయి. ఒక కుటుంబం మరెన్ని కుటుంబాలను సృష్టించి నప్పటికీ వంశవృక్షపు వేళ్లు మాత్రం మొదటి కుటుంబం వద్దే ఊనుకుని ఉంటాయి. అందుకే సంవత్సరంలో ఒక రోజైనా అందరూ కలుసు కోవాలని సరదాగా గడపాలని కోరుకోవడం సహజం. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో. కేవలం ఫోన్‌లోనో, మొబైల్‌లోనో యోగ క్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా లేకపోలేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మనదేశం పుట్టిల్లు. ఇప్పుడు ఆ సంస్కృతి భూతద్దం పెట్టి వెతికినా దొరకదంటే అతిశయోక్తి కాదు. అనేక కుటుం బాలు వ్యక్తిగత కారణాలతో విచ్ఛిన్నం కావడం మనం రోజూ చూస్తూ ఉన్నదే. అయినప్పటికీ మన దేశంలో అనేక కుటుంబాల మధ్య కనిపించే అన్యోన్యతా భావం మరే దేశంలోనూ కనిపించదు. విదేశీ పాలకుల పాలనలో ఉమ్మడి కుటుంబాలుగా చెలామణి అయిన ఎన్నో కుటుంబాలు నవనాగరిక ప్రపంచంలో విచ్ఛిన్న మయ్యాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వెరసి ఉమ్మడి వ్యవస్థ మీద తీవ్ర ప్రభావాన్ని చూపింది. నవ నాగరిక ప్రపంచంలో రెండు కుటుంబాలు కాదు కదా రెండు మనసులు కూడా కలసి జీవించ లేని పరిస్థితి నెలకొంది. డబ్బు సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలకరించుకునే సమయం చిక్కడం లేదంటే మన కుటుంబాలు ఎంతగా విచ్ఛిన్న మయ్యాయో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి కుటుంబాలలో కలిసి మెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి పెళ్లయిన మరునాడే వేరు కాపురాలు పెట్టుకుని జంటలుగా ఒంటరై పోతున్నారు. దీంతో సలహాలిచ్చే పెద్ద దిక్కులు లేకపోవడం, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు దూరం కావడం, కనీసం మనసులోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటి సమాజంలో మనకు నిత్యం కనిపించే దృశ్యం. కుటుంబ దౌర్జన్యం చట్టం 498-ఎ ను దుర్వినియోగం చేయడం ద్వారా కొందరు భార్యలు, భర్తలతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు బనాయించి వారిని వేధింపులకు గురి చేస్తున్నారు. బోగస్ వరకట్న కేసులు బనాయించడం ద్వారా దేశవ్యాప్తంగా వేల మంది పురుషులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే పురుషులు వివాహం చేసుకోవడానికి వెనుకంజ వేసే పరిస్థితి వస్తుంది. భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న విభేదాలు న్యాయస్థానం వెలుపలనే పరిష్కరించు కోవడం సముచితంగా ఉంటుందని విజ్ఞులు, అనుభవజ్ఞులు అభిప్రాయ పడుతున్నారు.

# థైరాయిడ్ రుగ్మతలతో భారతీయులు

25 మే 1965న ఏర్పడిన 'యూరోపియన్ థైరాయిడ్ అసోసియేషన్'కు గుర్తుగా ప్రతి ఏటా 25 మే రోజున 'ప్రపంచ థైరాయిడ్ దినం' నిర్వహిస్తూ, థైరాయిడ్ రుగ్మతలకు గల కారణాలను, నివారణ మార్గాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరుగుతున్నది. 25 నుంచి 31 మే వరకు ప్రతి ఏట 'అంతర్జాతీయ థైరాయిడ్ అవగాహన వారం' కూడా నిర్వహించడం అనవాయితీగా మారింది. 25 మే 2008 నుండి ప్రారంభమైన ప్రపంచ థైరాయిడ్ దినం వేదికగా థైరాయిడ్ రుగ్మతలు, జాగ్రత్తల పట్ల ప్రజల్లో అవగాహన కోసం ప్రసార మాధ్యమాలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమ వేదికలు, సభలు, సమావేశాలు, చర్చలు, విద్యాలయాల్లో పోటీలు లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. సీతాకోక చిలుక ఆకారంలో ఉన్న థైరాయిడ్ వినాళ గ్రంథి మానవ మెడ కింది భాగంలో ఉంటుంది. ఎండోక్రైన్ వ్యవస్థలో భాగమైన థైరాయిడ్ గ్రంధిలో రెండు రెక్కల్లాంటి ఆకారాలను 'లోబ్స్ అని, వాటిని కలిపే కణజాలాన్ని 'థైరాయిడ్ ఇస్తుమస్' అని అంటారు. శరీరంలో జరిగే జీవక్రియలను నియంత్రించే 64 (థైరాక్సిన్), టి3 (ట్రై అయొడోథైరోనిన్) మరియు పెప్టైడ్ హార్మోన్ అనబడే కాల్సిటోనిన్ హార్మోన్లను స్రవిస్తుంది. థైరాయిడ్ హార్మోన్లతో సక్రమ జీవ క్రియ రేటు, గుండె పనితనం, మహిళల్లో రుతు చక్ర నియంత్రణ, కండర మరియు జీర్ణ క్రియ విధులు, మెదడు అభివృద్ధి, ఎముకల పటిష్టత, ప్రోటీన్ సంశ్లేషణం, పిల్లల శారీరక అభివృద్ధి లాంటి ముఖ్య విధులను నిర్వహిస్తాయి. మెదడు కింది భాగాన ఉన్న పిట్యుటరీ గ్లాండ్ స్రవించే క్రియాశీలత ఆధారపడి ఉంటుంది. థైరాయిడ్ హార్మోన్లు అవసరం కన్న అధికంగా లేదా తక్కువగా స్రవించడం వల్ల పలు రుగ్మతలు కలుగుతాయి. అయోడిన్ లోపంతో థైరాయిడ్ వాపు (థైరాయిడిటిస్), గాయిటర్ (థైరాయిడ్ ఎన్లార్జ్ మెంట్), థైరాయిడ్ నోడూల్స్, కాన్సరస్ ట్యూమర్, థైరాయిడ్ సర్జరీ, జెనెటిక్ ప్రీడిస్పొజిషన్, ఆటో ఇమ్యూన్ గ్రేవ్స్ డిసీజ్, కాంజెనిటల్ సమస్యలు, థైరాయిడ్ స్టార్మ్ లాంటివి థైరాయిడ్ రుగ్మతలకు కారణం అవుతాయి. థైరాయిడ్ గ్రంధి అతి చురుకుగా పని చేసినపుడు 'హైపర్ థైరాయిడిజమ్' రుగ్మత కలిగి చెమట పట్టడం, ఆందోళనలు, రుతు స్రావం తగ్గడం, ఆకలి పెరగడం లాంటి రోగ లక్షణాలు కనిపిస్తాయి. థైరాయిడ్ గ్రంధి చురుకుదనం అతిగా తగ్గితే ఆహారం, పాల ఉత్పత్తులు, అయోనైజ్డ్ 'హైపోథైరాయిడిజమ్' రుగ్మత కలిగి బరువు తగ్గడం, ఒత్తిడి పెరగడం అతిగా రుతుస్రావం లాంటి లక్షణాలు కలుగుతాయి. ఆకలి పెరగడం లాంటి రోగ లక్షణాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. భారత దేశ జనాభాలో 42మిలియన్ల ప్రజలు థైరాయిడ్ రుగ్మతలతో బాధ పడుతున్నారు. థైరాయిడ్ రుగ్మతల్లో హైపర్ థైరాయిడిజమ్, హైపో థైరాయిడిజమ్, గాయిటర్, థైరాయిడ్ కాన్సర్, థైరాయిడిటిస్ లాంటి రుగ్మతలు ముఖ్యమైనవి. థైరాయిడ్ రుగ్మత ఉందని తెలియని ప్రజలు కూడా అసంఖ్యాకంగా ఉండటం విచారకరం. ఉత్తర భారతంలో హైపో థైరాయిడిజమ్ రుగ్మత అధికంగా బయట పడుతున్నది. ప్రతి 8మంది మహిళల్లో ఒకరికి థైరాయిడ్ సమస్య టి ఎస్ హెచ్ ఉందని అంచనా... అయోడిన్ లోపం వల్ల గాయిటర్ వ్యాధి 200 మిలియన్ ప్రజల్లో ఉందని తేలింది. థైరాయిడ్ సంబంధ వ్యాధి నిర్ధారణకు టి3, టి4 మరియు టియసాచ్ హార్మోన్ల స్థాయిని నిర్ధారిస్తారు. కాల్సిటోనిన్ స్థాయిని బట్టి థైరాయిడ్ కాన్సరు నిర్ణయిస్తారు. థైరాయిడ్ రుగ్మతలకు చికిత్సలుగా థైరాయిడ్ సర్జరీ, మెడికేషన్, రేడియో ఆక్టివ్ అయోడిన్, రేడి యేషన్, హార్మోన్ పిల్స్, రీకాంబినంట్ హుమన్ టియస్ హెచ్ విధానాలను వాడతారు. థైరాయిడ్ సమస్యలకు విరుగుడుగా ప్రోటీన్, కాల్సియమ్, అయోడిన్, మెగ్నీసియం మరియు విటమిన్ల ఆహారాన్ని తీసుకునేలా జీవనశైలిని అలవర్చుకోవాలి. అయోడిన్ లోపం ప్రధాన కారణంగా గుర్తించి థైరాయిడ్ సమస్యలకు పిల్లలు లోను కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సమగ్ర ఆహారం, పాల ఉత్పత్తులు, అయోడైజ్డ్ ఉప్పు, లాంటివి థైరాయిడ్ గ్రంధికి ఆరోగ్యాన్ని సమకూర్చుతాయి. సులభంగా నివారించగల థైరాయిడ్ రుగ్మతల పట్ల లోతైన అవగాహన కలిగి, తరుచుగా పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యకర థైరాయిడ్ వినాళ గ్రంధిని నిర్మించుకుందాం.

## రాజధానిపై వైసీపీ.. యూటర్న్...

విజయవాడ, మే 24, ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆలోచనల్లో మార్పు వచ్చిందా.. పోగొట్టుకున్న చోటే వెదుక్కోవడానికి సిద్ధమయ్యారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఏపీ రాజధానికి అవసరమైన నిర్మాణాల విషయంలో చేసిన కామెంట్ల వెనుక వ్యూహమేమిటనే చర్చ మొదలైంది.వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఏపీ రాజధాని నిర్మాణంపై చేసిన వ్యాఖ్యల వెనుక అంతరార్థం ఏమిటనే సందేహాలు అందరిలో నెలకొన్నాయి. అమరావతి నిర్మాణ వ్యయంపై జగన్ లేవనెత్తిన ప్రశ్నలు, ఎక్కడ పోగొట్టుకున్నారో అక్కడే తిరిగి దక్కించుకోవాలని భావిస్తున్నట్టు స్పష్టమవుతోంది.ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనుల టెండర్లపై వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆరోపణలు చర్చనీయాంశం అయ్యాయి. రాజధాని నిర్మాణ పనుల అంచనాలు భారీగా పెంచడం వెనుక పెద్ద ఎత్తున ముడుపులు చేతులు మారాయని జగన్ ఆరోపించారు. మొబిలైజేషన్ అడ్వాన్సులు చెల్లించి వాటి ద్వారా ముందే ముడుపులు వసూలు చేస్తున్నారని, జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు చేయడం వెనుక అసలు కారణం ఇదేనని ఆరోపిస్తున్నారు.అమరావతిలో 50వేల ఎకరాల్లో రాజధాని పనులకు రూ.77వేల కోట్లు ఖర్చు చేస్తూ మరో 50వేల ఎకరాలను సేకరించాలనే ప్రతిపాదనల్ని కూడా జగన్ తప్పు పడుతున్నారు. వేల కోట్లను ఒకే ప్రాంతంలో ఖర్చు చేయడాన్ని తప్పు పడుతున్నారు. ఈ క్రమంలో విజయవాడ-గుంటూరు మధ్య రాజధాని భవనాల నిర్మాణం చేపట్టాలని జగన్ డిమాండ్ చేశారు.ఏపీ సీఎంగా జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాటు పనిచేశారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే 2019లో ఏపీలో ఇసుక తవ్వకాలపై నిషేధం విధించారు. దాదాపు 9నెలల పాటు ఇసుక తవ్వకాలపై ఆంక్షలు కొనసాగాయి.వైసీపీ ప్రభుత్వ ప్రాధాన్యతల్లో అమరావతి నిర్మాణం లేకపోవడంతో ఆ పనులు కూడా ఆపేశారు. ఇసుక తవ్వకాలు, అమ్మకాలపై నిషేధం విధించడంతో ఏపీలో ఒక్కసారిగా నిర్మాణ రంగం కుదేలైంది. ప్రధానంగా కృష్ణా తీరంలో ఉండే విజయవాడ, గుంటూరు నగరాల్లో రియల్ ఎస్టేట్ ఆరేళ్ల తర్వాత కూడా ఇంకా కోలుకోలేదు.2019 డిసెంబర్‌లో ముఖ్యమంత్రి హోదాలో జగన్ అసెంబ్లీ వేదికగా మూడు రాజధానుల ప్రకటన చేశారు. పరిపాలనా రాజధానిని విశాఖపట్నం తరలించనున్నట్టు ప్రకటించారు. న్యాయ రాజధాని కర్నూలు, శాసన రాజధాని అమరావతిలో కొనసాగిస్తామని చెప్పారు. దీనిని రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు, విపక్షాలు వ్యతిరేకించాయి. దాదాపు నాలుగున్నరేళ్ల పాటు ఇదే డ్రామా కొనసాగింది.విశాఖపట్నం రాజధానిగా చేసుకుని పరిపాలన సాగించాలని జగన్మోహన్ రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. విశాఖ రాజధాని ప్రకటన ఎందుకు చేశారో, ఎందుకు వెళ్లలేకపోయారనే దానిపై కూడా స్పష్టత లేదు. మొదట్లో కోవిడ్ కారణంగా జాప్యం జరిగిందని ప్రచారం జరిగినా ఆ తర్వాత పొలిటికల్ డ్రామాతో కాలం గడిచిపోయింది. ఇటు అమరావతి నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసి అటు విశాఖపట్నం వెళ్లలేక 2024 ఎన్నికల్లో పరాజయాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చింది.రాజధానికి అవసరమైన భవనాలను 500 ఎకరాల్లో కట్టేయాలని జగన్ కూటమి ప్రభుత్వానికి సూచించారు. విజయవాడ-గుంటూరు మధ్యలో నాగార్జున యూనివర్శిటీ సమీపంలో 500 ఎకరాల్లో ప్రభుత్వ భవనాలు నిర్మిస్తే రెండు నగరాల్లో కలిసిపోతాయని ప్రభుత్వంపై పెద్దగా భారం ఉండదని సూచించారు. రాజధాని నిర్మాణానికి వేల కోట్లు ఖర్చు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్న జగన్.. తాను అధికారంలో అదే 500 ఎకరాల్లో విజయవాడ-గుంటూరు మధ్య శాశ్వత భవనాలను నిర్మించే ప్రయత్నాలు ఎందుకు చేయలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి నివాసం ఉంటున్న తాడేపల్లిలో 2019 ఎన్నికల్లో వైసీపీకి గట్టి పట్టు ఉండేది. 2024 ఎన్నికల నాటికి అది తారుమారైంది. విజయవాడ నగరంలో తగినన్ని భూములు లేకపోవడంతో గుంటూరు జిల్లా తాడేపల్లి వైపు నగరం విస్తరించాల్సి ఉన్నా వైసీపీ ప్రభుత్వ విధానాలతో అది నిలిచిపోయింది. రియల్ ఎస్టేట్ నిర్మాణాలు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి.2019కు ముందు వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలు తాడేపల్లి పరిసర ప్రాంతాల్లో మొదలు పెట్టిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు ముందుకు సాగక రైతులకు చెల్లించిన అడ్వాన్సులు కూడా వదిలేసుకున్నారు. విజయవాడ-గుంటూరు మధ్య సహజంగా జరగాల్సిన అభివృద్ధి కూడా జగన్ హయంలో మందగించిందనే విమర్శలు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో మంగళగిరి నియోజక వర్గంలో వైసీపీ ఓటమికి ఇదే కారణమైంది.2019 ఎన్నికల్లో రాజధాని ప్రాంతంలో ఉన్న నియోజక వర్గాల్లో వైసీపీ అభ్యర్థులు గెలుపొందారు. అమరావతిపై వైసీపీ తీసుకున్న విధానపరమైన నిర్ణయాలతో 2024 నాటికి పరిస్థితి తారుమారైంది. ఇప్పుడు మళ్లీ జగన్ అమరావతిని కాదని విజయవాడ - గుంటూరు ప్రాంతంపై అభిమానం ప్రదర్శించడం వెనుక ఇంకేదో స్కెచ్ ఉందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏపీ రాజధానిగా అమరావతి నిర్మాణం విషయంలో ఇప్పటికీ వైసీపీ వైఖరిని అధికారంగా వెల్లడించలేదు. ఇప్పుడు రాజధానిపై జగన్ చేస్తున్న కామెంట్ల వెనుక వ్యూహం ఏమిటనేది తేలాల్సి ఉంది.





**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** గోషామహల్ అసెంబ్లీ నియోజక వర్గం లోని ఉస్మానియా జనరల్ హస్పిటల్ వద్ద ప్రదేశ్ కాంగ్రెస్ కమీటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం పీసీసీ మీడియా కమిటీ నాయకులు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉస్మానియా హస్పిటల్ ఆర్ఎంఓ డా॥మునవర్ అలీ, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ యాకత్‌పురా కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి రవిరాజన్, చంద్రాయణ్‌గుట్టా కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి బోయ నరేష్ ,ఠాకూర్ , సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దాసరి రాజ్‌కుమార్ మరియు నర్సింగ్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గోన్నారు.







**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** గోషామహల్ అసెంబ్లీ నియోజక వర్గం లోని బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంసింగ్ ఆధ్వర్యంలో పదేశ్ కాంగ్రెస్ కమీటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమీటీ అధికార ప్రతినిధి రాంశెట్టి నరేందర్ కాంగ్రెస్ నాయకులు సుభాష్ (లడ్డూ) తదితరులు పాల్గోన్నారు.



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో టీ పి సీ సీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు గాంధీ భవన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుశ్ర మిద్దెల జితేందర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు ఈ కార్యక్రమం లో వివిధ జిల్లాల నుండి సేవాదళ్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియచేశారు.

# మహేష్ కుమార్ గౌడ్ సేవలు ఎనలేనివి: మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాలప్రజాబలం ప్రతినిధి మే 24** పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి తాటి పరిటి జీవన్ రెడ్డి మాట్లాడుతూ, మహేష్ కుమార్ గౌడ్ పార్టీకి అందిస్తున్న సేవలు ఎనలేనివని ప్రశంసించారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ కేక్ కట్ చేయగా, ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ జీవన్ రెడ్డి మాట్లాడుతూ "క్రమశిక్షణకు, నిబద్ధతకు మహేష్ కుమార్ గౌడ్ సమార్థ రూపం. ఎన్ఎస్‌యూఐ నుంచి తన రాజకీయ జీవితం ప్రారంభించిన ఆయన, పీసీసీ అధ్యక్ష స్థాయి వరకు ఎదిగారు. రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలోపేతం చేయడంలో ఆయన పాత్ర గొప్పది. గత ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా సమన్వయం కల్పిస్తూ పార్టీ విజయంలో కీలకంగా వ్యవహరించారు."అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలపై ఆయన చెప్పారు %-%"ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి వంటి పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న తీర్మానంలో మహేష్ గౌడ్ కీలకంగా వ్యవహరించారు."జీవన్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపు ఇస్తూ "మహేష్ గౌడ్ లాంటి నాయకులే కాంగ్రెస్ భవిష్యత్తును మారుస్తారు. ఆయన సేవలు ప్రతి కార్యకర్తకు ఆదర్శంగా నిలవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నేతలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నందన, కొత్త మోహన్, బండ శంకర్, గాజుల రాజేందర్, రమేష్ రావు, అనిత, గుండా మధు, బీరం రాజేష్, నక్క జీవన్, నేహాల్, మన్సూర్ , రమేష్, వద్దూరి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇక సీఎంవో ప్రక్షాళన...

అమరావతి, మే 24, ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై మరికొద్ది రోజుల్లో ఏడాది కావొస్తుంది. ఏడాది పాలనలో ప్రభుత్వ పనితీరుపై భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి. ఈ క్రమంలో కొందరు ఐఏఎస్ అధికారుల తీరుపై విమర్శలు, ఆరోపణలు కూడా వచ్చాయి.పాలనా వ్యవహారాలకు కేంద్ర స్థానమైన సీఎంఓలో కూడా త్వరలో బదిలీలు జరుగుతాయని జోరుగా ప్రచారం జరుగుతోంది.ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటై జూన్ 4తో ఏడాది పూర్తవుతుంది. ఈ క్రమంలో ఆలిండియా సర్వీస్ అధికారుల పనితీరుపై శాఖల వారీగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి ఆశించిన స్థాయిలో సీఎంఓలో కొందరు పనితీరు లేదనే వాదనలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో శాఖల వారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలతో పాటు సీఎంఓ ప్రక్షాళన కూడా జరుగుతుందని జోరుగా ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం సీఎంఓలో ఉన్న ఒకరిద్దరు అధికారులకు తప్ప మిగిలిన వారికి స్థాన చలనం తప్పదని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఏపీ సీఎం పేషీలో ఇద్దరు అధికారుల హవా నడుస్తోంది. వారిలో ఒకరు వైసీపీ ప్రభుత్వ హయంలో ఢిల్లీలో పనిచేశారు. మరొకరు వైసీపీ బాధిత అధికారిగా ప్రచారం పొందారు.ఈ క్రమంలో ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న మంత్రితో కలిసి చదువుకున్న ఐఏఎస్ అధికారితో పాటు, మరో ముఖ్యమైన అధికారి తమ స్థానాలను పదిలం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది.సీఎంలో ఉన్న అధికారుల్లో ఒకరు గతంలో ఢిల్లీలో పనిచేశారు. ఢిల్లీ అధికార వర్గాల్లో విస్తృత పరిచయాలు ఉన్నాయి. ఆ కోటాలోనే ఆయనకు సీఎంఓలో ప్రాధాన్యత దక్కింది. అయితే ఏడాది కాలంలో రాష్ట్రానికి ఆయన ద్వారా కలిగిన ప్రయోజనం ఏమిటనే చర్చ కూడా ప్రభుత్వ వర్గాల్లో ఉంది. మరో ముఖ్యమైన అధికారికి హిందీపై పెద్దగా పట్టు లేకపోవడం మైనస్‌గా మారింది. దీంతో యువ అధికారితో ఆయనకు దోస్తీ కుదిరింది.ప్రస్తుతం ఒకరికొకరు అండగా ఉన్న ఇద్దరు అధికారులకు మొదట్లో పొసిగేది కాదని ఆ తర్వాత పరిస్థితుల ప్రభావంతో ఇద్దరు కలిసి పోయినట్టు తెలుస్తోంది.సీఎంఓలో కీలకంగా వ్యవహరిస్తున్న ఓ అధికారి వ్యవహార శైలిపై అధికార పార్టీ నేతల్లో మొదటి నుంచి తీవ్ర అసంతృప్తి ఉంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా తమ నాయకుడికి ఆయన తీరుపై పలుమార్లు ఫిర్యాదులు చేశారు.ప్రభుత్వంలో కీలక స్థానంలో ఉన్నకీలకమైన మంత్రి తరపున వచ్చే ఆదేశాలను, సూచనలు ఆ అధికారి మొదట్లో ఖాతరు చేసేవారు కాదు. ఈ పరిణామంపై ఆ నాయకుడు అసంతృప్తిగా ఉన్నట్టు తెలియడంతో కొద్ది నెలలుగా ఆయన్ని ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రచారం జరుగుతోందిమరోవైపు సీఎంఓలో కొందరు అధికారులు తమను పట్టించుకోవడం లేదని అధికార పార్టీ ఎమ్మెల్యేలు సైతం ఫిర్యాదులు చేయడంతో ప్రభుత్వం పునరాలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. విషయం తెలియడంతో మంత్రితో సన్నిహితంగా ఉండే అధికారి మధ్యవర్తిత్వంతో యువ నాయకుడికి వివరణ ఇచ్చుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు అప్పగించే విషయంలో అంతిమ నిర్ణయం ముఖ్యమంత్రిదే కావడంతో ఇప్పుడు బదిలీలపై ఉత్కంఠ నెలకొంది.ప్రభుత్వం మారిన వెంటనే వైసీపీ ప్రభుత్వ హయంలో తనను వేధింపులకు గురి చేశారని, పోస్టింగ్ కూడా ఇవ్వకుండా వేధించారని ఓ అధికారి ప్రభుత్వ పెద్దలకు చెప్పుకున్నారు. దీంతో ఆయనకు ముఖ్యమైన స్థానంలో పోస్టింగ్ లభించింది. ఇప్పుడు బదిలీ ప్రచారం జరుగుతుండటంతో మళ్లీ దానిని తెరపైకి తెచ్చినట్టు తెలుస్తోందివైసీపీ ప్రభుత్వంలో బాధిత అధికారిగా ఆయనకు సానుభూతి లభించింది. ప్రస్తుతం అధికారుల బదిలీ, స్థానచలనాలు తప్పవని తెలియడంతో మళ్లీ వైసీపీ బాధితులమనే అస్త్రాన్ని తెరపైకి తెచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. వైసీపీ హయంలో పోస్టింగ్ దక్కక పోవడానికి అనుమతి లేకుండా అనారోగ్య కారణాలతో సెలవుపై వెళ్ళడంతో జగన్ ప్రభుత్వంలో సీఎంఓ ఆయన స్థానంలో మరొకరిని నియమించారని, దానికే ఆయన పొలిటికల్ కలరింగ్ ఇచ్చారని చెబుతున్నారు. ఐఏఎస్‌లకు వృత్తిపరమైన శిక్షణలో భాగంగా సెలవులు మంజూరు చేస్తే దానిని పొడిగించడంతో మరొకరికి ఆ బాధ్యతలు ఇచ్చారని సచివాలయ వర్గాలు గుర్తు చేస్తున్నాయిప్రస్తుతం ఏపీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులు తీసుకురాగలిగిన అధికారుల అవసరం తీవ్రంగా ఉంది. ఈ క్రమంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అవగాహన ఉన్న వారికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. ఢిల్లీ స్థాయిలో పనులు చక్కబెట్టే అధికారులకు ప్రాధాన్యత ఇస్తున్నారు.ప్రస్తుతం ఆర్థిక శాఖకు సారథ్యం వహిస్తున్న పీయూష్ కుమార్‌కు మరో ఏడాదిన్నరలో ఆయన కేంద్ర ప్రభుత్వ కార్యదర్శిగా పదోన్నతి లభించే అవకాశం ఉంది. ఆయన ఎక్కువ కాలం రాష్ట్ర సర్వీసుల్లో కొనసాగే అవకాశాలు లేవు. నేర్పు ఉన్న అధికారుల కొరత తీవ్రంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.ప్రధానంగా ఢిల్లీలో పనులు జరగాలంటే ఉత్తరాది అధికారులకు పనులు జరిగినంత సులువుగా తెలుగు అధికారుల హవా నడవదని ప్రధానంగా భాష సమస్యను అధిగమించి ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ శాఖల కార్యదర్శుల్ని మెప్పించగలిగిన అధికారుల లోటు ఉందని ఐఏఎస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.ఢిల్లీలో పనులు చక్కబెట్టగలిగి, రాష్ట్రానికి కావాల్సిన నిధుల్ని తెప్పించడంలో ఏపీ క్యాడర్ అధికారులు వెనుకబడుతున్నారనే ప్రచారం కూడా ఉంది. ప్రస్తుతం రాష్ట్రానికి చెందిన అధికారికి, మరో అధికారి సంప్రదింపుల విషయంలో, ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడంలో సాయం చేస్తున్నా అవి పెద్దగా వర్కౌట్ కావడం లేదని తెలుస్తోంది. కీలకమైన పోస్టింగ్‌లో ఉన్న మరో యువ అధికారి పనితీరుపై కూడా సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

# రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి–కేటీఆర్ డిమాండ్




నైతికత,నిజాయితీ ఉంటే ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. నెషనల్ హెరాల్డ్ ఛార్జ్ షీట్ లో రేవంత్ రెడ్డి పేరు ఉండడం తెలంగాణకే అవమానకరమన్నారు. కర్నాటకలో డికే శివకుమార్ ను అక్కడి బీజేపీ నేతలు విమర్శిస్తుంటే తెలంగాణ బీజేపీ నేతలు రేవంత్ రెడ్డిని పల్లెత్తు మాట అనకపోవడం ఆ రెండు పార్టీల మధ్య ఉన్న అపురూప సంబంధానికి నిదర్శనమన్నారు. విచ్చలవిడిగా స్కాం లు చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మోడీ ప్రభుత్వం ఎందుకు కాపాడుతుందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రజాస్వామిక స్ఫూర్తి ఉన్న తమ పార్టీలో అధ్యక్షుడికి ఎవరైనా సలహాలు సూచనలు ఇవొచ్చన్న కేటీఆర్, ఎవరైనా కోవర్దులు ఉంటే వాళ్లే బయటపడతారని చెప్పారు.

యంగ్ ఇండియా నేషనల్ హెరాల్డ్ కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును చార్జిషీట్లో ఈడి చేర్చడం తెలంగాణ రాష్ట్రానికి అవమానకరం.

గతంలో ఎన్నో తప్పులు చేసిన రేవంత్ రెడ్డికి ఇప్పటికీ బుద్ధి రాలేదు.

2015 ఓటుకు నోటు కేసు తర్వాత రేవంత్ రెడ్డిని బ్యాగ్ మాన్ అని పిలుస్తున్నారు.

నేషనల్ హెరాల్డ్ కేసు సీటుకు రూట్ కుంభకోణం 50 కోట్లు పెట్టి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్ష పదవిని కొనుక్కున్నాడని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియా ముందటనే చెప్పిండు.

ఆనాడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన ఆరోపణలకు, ఇప్పుడు చార్జి షీట్ తో ఈ.డి ఆధారాలు చూపించింది.

ఎవరు డబ్బులు ఇచ్చారు, ఏ పొజిషన్ ని అమ్ముకున్నారు, ఎన్ని డబ్బులు ఇచ్చారు అన్న వివరాలను ఈడి తన చార్జిషీట్లో స్పష్టంగా బయటపెట్టింది.

తెలంగాణ అనేది కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంలో మారింది.

ఢిల్లీ కాంగ్రెస్కు ఎప్పుడు డబ్బులు కావాలంటే అప్పుడు భారీ మొత్తంలో అందిస్తూ రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకుంటున్నాడు.

ఓటుకు నోటు జరిగినప్పుడు రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే, కానీ ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి. యావద్దేశం ముందు తెలంగాణ పరువు తీసారు.

2020లో కర్ణాటక ముఖ్యమంత్రి యద్యూరప్ప హౌసింగ్ స్కామ్ లో ఉన్నట్టు వార్తలు వస్తే నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే రాజీనామా చేయాలని కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పట్లో డిమాండ్ చేశారు.

నిజాయితీ, నైతికత ఉంటే రేవంత్ రెడ్డి స్వచ్ఛందంగా ముఖ్యమంత్రి పదవి నుండి తప్పుకోవాలి. లేదంటే కాంగ్రెస్ అగ్ర నాయకత్వం స్పందించి ఆయనను ఆ పదవి నుంచి తప్పించాలి.

రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి కాదు మూటల ముఖ్యమంత్రి అని తేలిపోయింది.

మూటలు ఇచ్చే పిసిసి పదవి పొందారనీ వెంకట్ రెడ్డి చెప్పిండు.మూటలు పంపుతూ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారనీ దేశమంతా తెలుసు.ఆఫీస్ బేరర్ల నుంచి మూటలు తీసుకొని ఆనాడు కాంగ్రెస్ పత్రికకు నిధులు అందించారని ఈడీ చెప్పింది.

17 నెలల్లోనే 44 సార్లు ఢిల్లీకి పోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరుదైన రికార్డు సృష్టించారు.

చీకట్లో అమిత్ షా గారి కాళ్లు పట్టుకోవడం, కేసుల నుంచి తప్పించాలని వేడుకోవడం.. బయటికి వచ్చి పెద్ద పెద్ద ఫోజులు కొట్టడం ఇదే రేవంత్ రెడ్డి 44 సార్లు ఢిల్లీకి పోయి చేసేది.

ఒక్క ఇటుక పేర్చకుండానే, ఒక కొత్త ప్రాజెక్టులు కట్టకుండానే, ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకుండానే, ఒక్క హామీని అమలు చేయకుండానే%% లక్ష 80 వేల కోట్ల అప్పు చేసిండు. ఈ డబ్బులు అన్ని ఎక్కడికి పోతున్నాయో ఎప్పుడైనా తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి.

గత సంవత్సర కాలంగా తెలంగాణ ప్రజల సంపదను దోచి, తెలంగాణను ఏటీఎంలా మార్చి, ఢిల్లీ బాసులకు రేవంత్ రెడ్డి డబ్బులు పంపుతున్నాడు.

రాహుల్ గాంధీ అఫీషియల్ బాస్ అయితే నరేంద్ర మోడీ అమిత్ షాలు రేవంత్ రెడ్డికి అనఫిషియల్ బాసులు.

ఇలా ఇద్దరు బాస్ లను ప్రసన్నం చేసుకోవడానికి 44 సార్లు ఢిల్లీ పోయిండు.

బిఆర్ఎస్ పై నిందలు.. బిల్డర్లు –కాంట్రాక్టర్లతో దందాలు...ఢిల్లీ బాస్ లకు వేలకోట్ల చందాలు.. సంవత్సర కాలం నుంచి రేవంత్ రెడ్డి చేస్తున్నది ఇదే

దేశంలోని అన్ని విషయాలపై మాట్లాడే రాహుల్ గాంధీ తన పార్టీ ముఖ్యమంత్రి చేస్తున్న ఈ అవినీతిపై ఎందుకు మాట్లాడటం లేదు.

సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడి ఛార్జ్ షీట్లో చేర్చినప్పుడు దేశంలోని ప్రతి కాంగ్రెస్ నాయకుడు స్పందించాడు. కానీ ఒక రేవంత్ రెడ్డి మాత్రం జపాన్ పర్యటన పేరుతో తప్పించుకొని ఇప్పటిదాకా ఆ విషయంపై మాట్లాడడం లేదు.

తన పేరును కూడా చార్జిషీట్లో ఈడి చేరుస్తుందన్న సమాచారం ఉండడంతోనే రేవంత్ రెడ్డి మాట్లాడడం లేదు. ఢిల్లీకి పోయి బిజెపి నాయకుల కాళ్లు పట్టుకుంటున్నాడు. మోదీ అమిత్ షాలతో ఒప్పందం కుదుర్చుకొని ముందుకు పోవడానికే రేవంత్ మౌనంగా ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీకి సిగ్గు ఉంటే నైతిక విలువలు ఉంటే వెంటనే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలి.

హౌసింగ్ స్కామ్ లో ఆరోపణలు వచ్చిన తర్వాత నాటి కర్ణాటక ముఖ్యమంత్రి యద్యూరప్ప రాజీనామా చేశారు. అవినీతి ఆరోపణలు వస్తే గతంలో ఎందరో కేంద్ర మంత్రులు రాజీనామా చేశారు అలానే రేవంత్ రెడ్డి కూడా పదవి నుండి తప్పుకోవాలి.

రాజ్యాంగాన్ని కాపాడాలి అని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేస్తున్న అవినీతి బాగోతాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదు.

కాంగ్రెస్ డిఎన్ఏ లోనే కరప్షన్ ఉంది.

నేషనల్ హెరాల్డ్ కేసులు ఆరోపణలు ఎదుర్కొంటున్న డీకే శివకుమార్ పై కర్ణాటక బిజెపి నేతలు విరుచుకుపడుతున్నారు. కానీ విచిత్రంగా అదే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రేవంత్ రెడ్డిని మాత్రం తెలంగాణ బిజెపి నేతలు ఒక్క మాట అనడం లేదు. తెలంగాణ బిజెపి నేతలు అంతా మౌన మునుల్లాగా మారిపోయారు.

ఇది కాంగ్రెస్, బిజెపిల మధ్య ఉన్న అపురూపమైన సంబంధానికి నిదర్శనం.

తెలంగాణ బిజెపి ఎంపీలు చేస్తున్న భూదందా అక్రమాలకు రేవంత్ రెడ్డి వత్తాసు పలుకుతున్నందుకే మౌనమా ?

కేంద్ర మంత్రులతో కలిసి తెలంగాణ బిజెపి నేతలు చేస్తున్న అవినీతి కార్యకలాపాలకు రేవంత్ సపోర్ట్ చేస్తున్నందుకే మౌనమా?

పొంగులేటి ఇంట్లో ఈడి సోదాలు జరిపి దాదాపు సంవత్సరం అవుతుంది. కానీ ఇప్పటిదాకా అటు ఈడివైపు నుంచి కానీ ఇటు పొంగిలేటి వైపు నుంచి కానీ ఒక్క ప్రకటన కూడా రాలేదు.

కాంగ్రెస్ మంత్రులపై చర్యలు తీసుకోవడానికి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ కు, అటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఎందుకు మొహమాటం. ?

కాంగ్రెస్ మంత్రులను మోడీ ఎందుకు కాపాడుతున్నారు. ?

పొంగులేటి ఇంట్లో డబ్బులు లెక్కబెట్టడానికి కౌంటింగ్ మిషన్ లను కూడా తీసుకపోతున్న విజువల్స్ మీడియాలో వచ్చాయి.

ఇప్పటిదాకా ఈ విషయంలో బిజెపి స్పందించలేదు.

187 కోట్ల వాల్మీకి స్కామ్ లో కర్ణాటకలో అరెస్టులు జరిగాయి. అందులో 45 కోట్లు తెలంగాణకు బదిలీ అయ్యాయి. ఆ 45 కోట్లు అందుకున్న కాంగ్రెస్ నాయకుల పేర్లు ఇప్పటిదాకా బయటికి రాలేదు. వాళ్లను విచారించాలని ఇప్పటిదాకా ఈడీ అనుకోలేదు.

45 కోట్లు తెలంగాణ కాంగ్రెస్ నేతలకు చేరాయని రిమాండ్ డైరీలో ఈడీ రాసింది. ఆ డబ్బులను లోక్ సభ ఎన్నికల ప్రచారానికి వాడారు అని స్పష్టం చేసింది.

కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కుతో వాల్మీకి స్కాం కూడా బ్రహ్మ రహస్యంగానే మిగిలిపోయింది.

2024 మే 10న తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో విచ్చలవిడిగా అవినీతి జరుగుతుందని రాహుల్–రేవంత్ రెడ్డి టాక్స్ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో ఇప్పటిదాకా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.

సివిల్ సప్లై స్కామ్ లో జరిగిన కుంభకోణాన్ని మేము ఆధారంతో సహా బయటపెట్టాం. ఈ సివిల్ సప్లై స్కామ్ లో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్పందించదు కేంద్ర ప్రభుత్వం స్పందించదు కేంద్ర దర్యాప్తు సంస్థలు ఏవి కూడా విచారణ జరపడానికి ముందుకు రావడం లేదు.

రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి కి చెందిన శోధా కన్స్ట్రక్షన్ కంపెనీకి ఎలాంటి అర్హతలు లేకపోయినా 1137 కోట్ల రూపాయల విలువైన అమృత్ టెండర్లను అక్రమంగా కేటాయించారని మేము స్వయంగా కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ను కలిసి ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తే ఇప్పటిదాకా కనీసం ఒక్క మాట కూడా కేంద్ర ప్రభుత్వం మాట్లాడటం లేదు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో ఫైనాన్షియల్ ఫ్రాడ్ జరిగిందని సెంట్రల్ ఎంపవర్ కమిటీ స్పష్టంగా నివేదిక ఇచ్చింది చర్యలు తీసుకోవాలని సూచించింది. ఇప్పటిదాకా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ప్రతిపక్ష నేతలపై మెరుపు వేగంతో స్పందించే కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలు ఇక్కడ కాంగ్రెస్ నేతలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

ఎవరు ఎవరితో కుమ్మక్కవుతున్నారో తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి

అమృత్ కుంభకోణంలో రేవంత్ రెడ్డి బామ్మర్దిని కాపాడుతున్నది కేంద్ర ప్రభుత్వం.

ఆర్ఆర్ టాక్స్ పేరుతో బిల్డర్ల దగ్గర 200 రూపాయలు వసూలు చేస్తున్నా ఇప్పటిదాకా కేంద్ర ప్రభుత్వం ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు.

సివిల్ సప్లై స్కామ్ లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడుతున్నది కేంద్రంలోని మోడీ ప్రభుత్వమే.

సెంట్రల్ ఎంపవర్ కమిటీ రికమండేషన్ ఇచ్చిన తర్వాత కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉలుకు పలుకు లేకుండా ఉంది.

ఇప్పుడు ఈ నేషనల్ హెరాల్డ్ కేసులోనైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్పందిస్తుందో లేదో వేచి చూస్తాం.

ముఖ్యమంత్రిని ప్రాసిక్యూట్ చేయాలని గవర్నర్ ను కలిసి మేము కోరుతాం.

ఇన్ని రోజుల నుంచి రక్షణ కవచం లాగా రేవంత్ రెడ్డిని కాపాడుతున్న బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే నెల రోజుల తర్వాత మా కార్యాచరణను ప్రకటిస్తాం.

బిజెపిని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజల ముందు ఎండగడతాం.

పాలమూరు రంగారెడ్డి పథకంలో ఎలాంటి అవినీతి జరగలేదు. సిబిఐ దర్యాప్తు అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టంగా తీర్పు చెప్పింది.

సొంత పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులే 30% కమిషన్ ఇవ్వండి ఏ పని జరగదని బహిరంగంగానే చెప్తున్నారు.

మంత్రులు పైసల్ తీసుకొని పనులు చేస్తారని లేకపోతే ఫైల్స్ కదలవని క్యాబినెట్ సహచరులు మీడియా ముందు బయట పెడుతున్నారు.

రేవంత్ రెడ్డికి పిల్లనిచ్చిన మామ కాళేశ్వరంలో అవినీతి ఎక్కడిదని మీడియా ముందు ప్రశ్నిస్తున్నారు.

మొత్తం ప్రాజెక్టుకు 94 వేల కోట్లు ఖర్చు అయితే అందులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఎలా అంటారు ? ఇదంతా అబద్ధమని రేవంత్ రెడ్డికి పిల్లనిచ్చిన మామనే చెప్తున్నారు.

ఫ్రస్టేషన్లో రేవంత్ రెడ్డి ఏదేదో చేస్తుంటారు. లీకులు ఇస్తుంటారు..

నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరు వచ్చిందన్న వార్తను కొన్ని పత్రికలు అసలు రాయనే లేదు.

మీడియా ఎంత తాపత్రయపడ్డా, ఎన్ని అడ్వటైజ్మెంట్ లు తీసుకున్నా రేవంత్ రెడ్డి ఒక లొట్ట పీసు ముఖ్యమంత్రి అని ప్రజలకు అర్థమైపోయింది

మీడియా ఎన్ని దాచినా సోషల్ మీడియాతో ప్రజలకు వాస్తవాలు తెలుస్తూనే ఉంటాయి.

తెలంగాణకు పట్టిన రేవంత్ రెడ్డి అనే దయ్యాన్ని ఎలా వదిలించాలన్న దాని పైనే మేము పనిచేస్తున్నాం

తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్ తెలంగాణకు పట్టిన దయ్యం రేవంత్ రెడ్డి.

ప్రజాస్వామిక స్ఫూర్తి ఉన్న తమ పార్టీలో అధ్యక్షుడికి సూచనలు చేయడానికి ఎవరైనా ఉత్తరాలు రాయొచ్చు.

అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటుంది ఇది అందరికీ వర్తిస్తుంది.

ఈ పార్టీలో అందరము కార్యకర్తలమే.

గతంలో కూడా అధ్యక్షులకు సూచనలు సలహాలు ఇస్తూ అనేకమంది లేఖలు రాశారు.

కోవర్టులు ఎవరైనా ఉంటే వాళ్లే బయటపడతారు.

## ఎంపీ వద్దిరాజు ఖమ్మం టీఆర్ఆర్ ఆస్పత్రిలో మంచికంటికి పరామర్శ



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం టీఆర్ఆర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు మంచికంటి నరేష్ ను పరామర్శించారు.నరేష్ రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చేరినట్లు తెలియడంతో ఎంపీ రవిచంద్ర శనివారం ఉదయం తన సన్నిహితులు ఆకుల గాంధీ,తోట రామారావు తదితరులతో కలిసి ఆయన్ను పరామర్శించి త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆయనకు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య పరిస్థితి,యోగాక్షేమాల గురించి కుటుంబ సభ్యులను ఎంపీ రవిచంద్ర అడిగి తెలుసుకుని,మరింత మెరుగైన చికిత్స అందించాల్సిందిగా డాక్టర్ తోట లక్ష్మణ్ ను కోరారు.ఎంపీ వద్దిరాజుతో కలిసి తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్,లింగబోయిన సతీష్,కోడిరెక్క ఉమాశంకర్ తదితరులు నరేష్ ను పరామర్శించారు.

## కూటమి కుంపట్లు...

కాకినాడ, మే 24, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమిని ఏర్పాటు చేసుకుని అధికారంలోకి వచ్చారు కానీ, టీడీపీ నేతల్లో మాత్రం చాలా చోట్ల అసంతృప్తులు తలెత్తుతున్నాయి. తెలుగుదేశం పార్టీకి యాభై వసంతాల చరిత్ర ఉండటంతో ఎందరో నేతలు ఉన్నారు. వారంతా ఎప్పుడు అధికారంలోకి వచ్చినా తమకు పదవులు గ్యారంటీ అన్న నమ్మకంతో ఉన్నారు. గతంలో బీజేపీతో పొత్తు పెట్టుకున్నప్పటికీ కమలం పార్టీకి తక్కువ స్థాయిలో పదవులు ఇచ్చేవారు. ఎక్కువ పదవులు తెలుగుదేశం పార్టీ నేతలకు ఇచ్చేవారు. కానీ ఈసారి మాత్రం మూడు పార్టీలు కలసిపోటీ చేయడంతో జనసేన, బీజేపీలకు కూడా పదవులు ఇవ్వాల్సి ఉంటుంది. అదే సమయంలో టీడీపీ నేతలను పక్కన పెట్టాల్సి వస్తుంది.చంద్రబాబు నాయుడుకు పార్టీ నేతలకు పదవులు ఇద్దామని మనసులో ఉన్నప్పటికీ మిత్రులకు కూడా న్యాయం చేయాలని భావించి వారికి విధిలేని పరిస్థితుల్లో కేటాయించాల్సి వస్తుంది. ఇక ఈ సమస్య ఎక్కువగా ఉభయ గోదావరి జిల్లాల్లో ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లా టీడీపీనేతలు అసంతృప్తిగా ఉన్నట్లు వారి మాటలను బట్టి తెలుస్తుంది. మినీ మహానాడుల్లోనే ఈ విషయం బయటపడుతుంది. నేతలు తమకు పదవులు దక్కడం లేదన్న నిరాశలో ఉన్నారు. తాము కలసి పనిచేస్తేనే మొన్నటి ఎన్నికల్లో జనసేన గెలిచిందని, అయితే అన్ని పదవులు జనసేనకు కేటాయించడంపై టీడీపీ నేతలు అభ్యంతరం తెలుపుతున్నారు. నామినేటెడ్ పోస్టుల కోసం ఇన్నాళ్లు ఎదురు చూసిన నేతలు వరసగా జనసేన నేతలకు పదవులు దక్కుతుండటంతో సభల్లోనే ఓపెన్ అయిపోతున్నారు. తాము పార్టీ కోసం పడిన కష్టానికి ప్రతిఫలం ఎక్కడ అంటూ ప్రశ్నిస్తున్నారు. కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కూడా ఇదే తరహాలో వ్యాఖ్యానించడంతో కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. కాకినాడ రూరల్ నియోజకవర్గానికి ఇప్పటి వరకూ టీడీపీ ఇన్ ఛార్జిని నియమించకపోవడాన్ని కూడా తప్పుపడుతున్నారు. జనసేన ఎమ్మెల్యే అక్కడ ఉన్నప్పటికీ పార్టీ క్యాడర్ కోసం పనిచేయడానికి ఒక ఇన్ ఛార్జి కావాల్సి ఉంటుంది కదా? అని అంటున్నారు. అందుకే తూర్పు గోదావరి జిల్లా అంటే కేవలం జనసేన మాత్రమే కాదని, టీడీపీ తొలి నుంచి బలంగా ఉన్న విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు.. ఇక విశాఖ జిల్లాలోనూ సీనియర్ నేత బండారు సత్యనారాణమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గం అభివృద్ధి నిధులను తమకు ఎక్కువగా విడుదల చేయలేదని ఆయన అన్నారు. తన నియోజకవర్గంపై ఎందుకంత వివక్ష అంటూ అంటూ ఆయన ప్రశ్నించడమే కాకుండా తన నియోజకవర్గానికి కేవలం మూడు కోట్లు మాత్రమే కేటాయించారని, మిగిలిన నియోజకవర్గాలకు ఏడు కోట్ల రూపాయలు కేటాయించారని, ఇదెక్కడి న్యాయం అంటూ ప్రశ్నించారు. తన నియోజకవర్గ సమస్యలను పరిష్కరించలేకపోతున్నందుకు ప్రజలకు తానే క్షమాపణ చెబుతానని ఆయన అన్నారు. ఇలా రాయలసీమ, ఉత్తరాంధ్ర, తూర్పు గోదావరి జిల్లాల్లో తెలుగు తమ్ముళ్లలో ఈ రకమైన అసంతృప్తి ఉంది. మరి వీటిని ఎలా పారదోలతారన్నది చూడాల్సి ఉంది.

## జగన్ వార్నింగ్.. లైట్ తీసుకుంటున్న కూటమి

విశాఖపట్టణం, మే 24, టీవల వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అధికారంలోకి వస్తే ఎవ్వరిని వదిలిపెట్టం.. అంతకంతకు అనుభవించేలా చేస్తాం.. ఎవ్వరిని వదలం.. ఎక్కడున్నావ్ వదలం అంటూ.. జగన్మోహన్ రెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. అయితే దీనిపై నేషనల్ మీడియా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ప్రశ్నించింది. అయితే ఆయన ఇచ్చిన రియాక్షన్ ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. జగన్ వర్సెస్ పవన్ అన్నట్టు సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే జరుగుతోంది. అంతటా ఇదే చర్చ నడుస్తోంది.ప్రాంతాలవారీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల జగన్మోహన్ రెడ్డి హెచ్చరికలు పంపారు. వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలను వేధించే వాళ్ల పేర్లను మీరు ఏ బుక్ లో నైనా రాసుకోండి.. ఎక్కడున్నా వాళ్ళని లాక్కొని వస్తా.. విదేశాలకు పారిపోయినా లాక్కొని వస్తా.. రిటైర్డ్ అయినా లాక్కొని వస్తా.. ఎవరిని వదిలి పెట్టేది ఉండదు.. ఒక్కొక్కరికి సినిమా ఎట్టా చూపించాలో అట్టా చూపిస్తా అంటూ జగన్ ఓ రేంజ్ లో విరుచుకుపడ్డారు. సినిమా డైలాగులతో అదరగొట్టారు. పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు.అయితే నేషనల్ మీడియాప్రతినిధులు కొందరు జగన్ కామెంట్స్ ను.. పవన్ దృష్టికి తీసుకువెళ్లారు. జగన్ తిరిగి అధికారంలోకి వస్తే ఎవరిని వదిలిపెట్టను అనే వార్నింగ్ ఇచ్చినట్లు.. దానిపై మీ రియాక్షన్ ఏంటని అడిగారు. అయితే ఈ ప్రశ్నకు పవన్ కళ్యాణ్ నుంచి భారీ డైలాగు వస్తుందని భావించారు నేషనల్ మీడియా ప్రతినిధులు. పవన్ రియాక్షన్ వయలెంట్ గా ఉంటుందని కూడా అంచనా వేశారు. కానీ పవన్ అందుకు విరుద్ధంగా వ్యవహరించారు. హహహహహ.. అంటూ నవ్వారు. జగన్మోహన్ రెడ్డిని పిచ్చ లైట్ తీసుకుంటున్నట్లు అని భావిస్తున్నట్టు నవ్వారు. అవునా.. అది చూద్దాంలే అన్నట్టు సంకేతాలు పంపారు. జగన్మోహన్ రెడ్డికి మళ్ళీ గెలుస్తామనే నమ్మకం ఉందా? ప్రజలు గెలిపిస్తారని ఆశ ఉందా? అనే తీరులో ఉంది పవన్ నవ్వు. జగన్ వార్నింగ్ వర్సెస్ పవన్ రియాక్షన్ అంటూ ఇప్పుడు సోషల్ మీడియాలో ఇది వైరల్ అవుతోంది. అయితే జగన్మోహన్ రెడ్డి రీసెంట్ గా మాట్లాడగా.. పవన్ పాత వీడియోను జత చేసి.. ఇలా సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని అర్థమైంది.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న కాంగ్రెస్ దుష్ప్రచారంపై మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజం



కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇష్టారీతిగా మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మతి భ్రమించినట్లుంది.

చెప్పిన అబద్ధాన్నే మళ్లీ మళ్లీ చెబితే ప్రజలు నమ్ముతారనే భ్రమలో ఉత్తం ఉండటం దౌర్భాగ్యం.

కాళేశ్వరం ప్రాజెక్టు పై దుష్ప్రచారం చేయడమే రేవంత్, ఉత్తమ్ లకు సింగిల్ పాయింట్ ఎజెండా గా మారింది.

ఒకవైపు కాళేశ్వరం ప్రాజెక్టులోని రిజర్వాయర్లను, పంప్ హౌజ్ అను వాడుకుంటూనే మరోవైపు అది వైట్ ఎలిఫెంట్ అనడం చెల్లదు ఉత్తమ్ గారూ..ఈ మాత్రం కామన్ సెన్స్ కూడా లేకుంటే ఎట్లా?

రేవంత్, ఉత్తంలే తెలంగాణ పాలిట వైట్ ఎలిఫెంట్లు.

ఒకరు రాష్ట్ర ఆదాయానికి గండి కొడుతున్నారు, మరొకరు నీటి వాటాకు గండి కొడుతున్నారు.

ఏడాదిన్నర నుంచి కాళేశ్వరం మీద కుట్రలు చేయడం తప్ప, ఎక్కడా ఒక ప్రాజెక్టు పూర్తి చేసింది లేదు, ఒక్క ఎకరాకు నీళ్లు ఇచ్చింది లేదు.

తుమ్మిడిహెట్టి దగ్గర కట్టాల్సిన ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చడం కమిషన్ల కోసమే అని అదే పనిగా కారు కూతలు కూస్తున్నారు.

తుమ్మిడిహెట్టి వద్ద తగినంత నీటి లభ్యత లేదని ఫిబ్రవరి 18, 2015, మార్చి4, 2015 చెప్పిన సిడబ్ల్యూసి రాసిన లేఖల్లో పేర్కొన్న మాట వాస్తవం కాదా?

(%జూఅఎ్రీశింబతీవ- 1 a 2)

%ఏడేండ్ల కాంగ్రెస్ పాలనలో ఎందుకు అనుమతులు సాధించలేదు?

తుమ్మిడిహెట్టి వద్ద చాప్రాల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఉన్న మాట వాస్తవం కాదా?

తమ్మిడిహెట్టి వద్ద మీరు ఖర్చు చేసే ప్రతి రూపాయి వృధ్ధమే అంటూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ప్రభుత్వానికి ఉత్తరం రాసిన మాట వాస్తవం కాదా?

(%జూఅఎ్రీశింబతీవ3)

%ఏడేళ్లు మహారాష్ట్ర, ఏపీలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి ఎలాంటి అనుమతులు సాధించలేదు, తట్టెడు మట్టి తీయలేదు, ఒక్క ఇటుక పేర్చలేదనేది దాచేస్తే దాగని సత్యం ఉత్తం గారూ..

తట్టెడు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట 2328 కోట్లు స్వాహా చేసిన మీరా అవినీతి గురించి మాట్లాడేది.

అవినీతి గురించి కాంగ్రెస్ మాట్లాడటం అంటే దయ్యాలు వేదాలు వల్లించడమే. పులులు శాకాహారం గురించి మాట్లాడటమే.

కాంగ్రెస్ అంటనే కరప్షన్, కాంగ్రెస్ డీఎన్ఏలోనే అవినీతి ఉంది.

ప్రజాధనం వృథా కావొద్దనే ఉద్దేశ్యంతో మొబిలైజేషన్ అడ్వాన్సుల ఇచ్చే విధానాన్ని రద్దు చేసిన చరిత్ర బిఆర్ఎస్ ది.

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం 2007లో 17,875 కోట్లకు జీవో ఇచ్చి, 19నెలల్లోనే ఏ పని చేయకుండానే 38,500 కోట్లకు పెంచారు.

ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినప్పుడు 40,300 కోట్లకు పెంచారు. ఏ పని చేయకుండానే అంచనాలు ఎలా పెరిగాయి.

నాలుగేండ్లలో పూర్తి చేస్తామని చెప్పి, తట్టెడు మట్టి తీయకుండానే పదేండ్లలో సర్వే, మొబిలైజేషన్ పేరిట రూ. 2328 కోట్లు దండుకున్నది మీ కాంగ్రెస్ ప్రభుత్వమే కాదా?

ప్రాణహిత ప్రాజెక్టు కోసం ఏడేండ్లలో 10వేల కోట్లు ఖర్చు చేసినం అని చెప్పడం శుద్ధ అబద్ధం, భూసేకరణ, ఇతర అన్ని పనులకు మీరు చేసిన ఖర్చు కేవలం 3780 కోట్లు.

తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత ఉన్నది నిజమే అయితే, తెలంగాణ ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలనే సోయి నిజంగానే ఉంటే, పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు పనులు ప్రారంభించలేదు, అనుమతులు ఎందుకు సాధించలేదు?

బ్యారేజీ ఎందుకు కట్టలేదు, గ్రావిటీ కెనాల్ ను ఎందుకు ఎల్లంపల్లి వరకు తవ్వలేదు.

మీరు ఆ రెండు పనులు చేస్తే, ప్రాజెక్టు రీ డిజైనింగ్ చేయాల్సిన అవసరం ఉండేది కాదు.

మీరు చేసిన తప్పులు సరిదిద్దేందుకు, చేసిన ఖర్చు వృథా కాకుండా ఉండేందుకు ప్రాణహిత ప్రాజెక్టుకు రీ డిజైనింగ్ చేసి, కాళేశ్వరం నిర్మించినం.

ఆనాడు కమీషన్లు దండుకొని, జేబులు నింపుకున్నది మీ ప్రభుత్వమే కదా.

జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చింది మీ నాయకులే కదా?

జలయజ్ఞం ధన యజ్ఞం అని ఆనాడు కాగ్ రిపోర్టు ఇవ్వడం వాస్తవం కాదా?

(%జూఅఎ్రీశింబతీవ4)

%ఇప్పుడు కూడా... తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు కడతామని చెప్పి 18 నెలలు గడుస్తున్నా, ఎందుకు తట్టెడు మట్టి తీయలేదో చెప్పాలని ఉత్తం, ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నాం.

అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలో ఆరు లక్షల ఎకరాలకు సాగు నీళ్లు ఇస్తమన్నరు, ఆరు ఎకరాలకు కూడా ఇచ్చింది లేదు. ముందు దీనికి జవాబు చెప్పండి.

దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో బీటలు వారిన భూములకు సాగు నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో కేసీఆర్ గారు ప్రాజెక్టు రూపకల్పన చేసారు.

కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి, గోదావరి జలాలను బీడు భూములకు మళ్లించారు, తెలంగాణను సస్యశ్యామలం చేసారు.

అసెంబ్లీ సాక్షిగా మీరు విడుదల చేసిన శ్వేతపత్రం ప్రకారమే, 20లక్షల ఎకరాలకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగు నీళ్ళు అందాయి.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, మీ ఇంజనీర్లు అధికారికంగా విడుదల చేసిన నివేదిక ప్రకారం, కాళేశ్వరం ప్రాజెక్టు కింద 20లక్షల 33వేల 572 ఎకరాల కొత్త ఆయకట్టు, స్థిరీకరణ జరిగింది. (%జూఅఎ్రీశింబతీవ5)

%కాళేశ్వరం ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడం కూడా ఉత్తంకు తప్పుగా కనిపిస్తున్నది.

మీలాగా మీము బ్రోకర్లను పెట్టుకొని, 170 కోట్లు లంచాలు ఇచ్చి రుణాలు సేకరించలేదు.

ఇష్టారీతిగా ప్రాజెక్టు వ్యయం పెంచారు అంటున్నారు... మీరు ప్రాణహిత ప్రాజెక్టును ఎలాంటి పనులు చేయకుండానే 40వేల కోట్లకు పెంచారు.

దాన్ని అలాగే కొనసాగించి ఉంటే అంచనా వ్యయం 80వేల కోట్లకు చేరేది.

దేశంలో అంచనాలు పెంచకుండా పూర్తయిన ప్రాజెక్టు ఏదైనా ఉంటే చెప్పాలని సవాల్ విసురుతున్నా.

అత్యంత తక్కువ కాస్ట్ ఎస్కలేషన్ తో పూర్తి చేసిన ప్రాజెక్టు కాళేశ్వరం.

మీరు దగ్గరుండి కట్టించిన పులి చింతల ప్రాజెక్టుతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొదలు పెట్టిన ఇతర ప్రాజెక్టుల అంచనా వ్యయాలను ఒకసారి చూసి మాట్లాడాలని కోరుతున్నాం. (%జూఅఎ్రీశింబతీవ6)

%ప్రాజెక్టు వ్యయం పెరిగిందని పదే పదే మాట్లాడుతున్న మీరు ఈ కింది విషయాలను పరిగణలోకి తీసుకుంటే మంచిది.

1, జలాశయాల సామర్థ్యం 16 టీఎంసీల నుంచి 141 టీఎంసీలకు పెంచినం.

2, నీటి వినియోగం 160 టీఎంసీల నుంచి 240 టీఎంసీలకు పెంచినం.

3, ఆయకట్టు 16.40 లక్షల ఎకరాల నుంచి (18.25 లక్షల ఎకరాల ఆయకట్టు, 18.80 లక్షల ఎకరాల స్థిరీకరణ) 37 లక్షల ఎకరాలకు పెంచినం.

4, పంపింగ్ సామర్థ్యాన్ని 1.80 టీఎంసీ నుంచి 3 టీఎంసీలకు పెంచినం.

5, ఆన్లైన్ జలాశయాల సామర్థ్యాన్ని పెంచినందుకు భూసేకరణ, పునరావాసం కోసం ఖర్చు చేసినం. ఎకరానికి 2 లక్షలు ఇస్తే, ఎకరానికి 11 లక్షలు భూ పరిహారం ఇచ్చినం.

మంత్రి గారు కనీసం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. గతంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తి గ్రావిటీ ప్రాజెక్టు అని చెప్పిన మంత్రి నిన్న మాట మార్చి ఒక్క పంపు ఉంటది అంటున్నడు.

గతంలో ఓసారి ప్రిపేర్ అయి రాలేదని చెప్పి తన అజ్ఞానాన్ని చాటుకున్నడు, నేడు ఒక పంపు చాలంటూ మరోసారి అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నడు.

ఒక్క పంపు, రెండు పంపులు ఉంటయ్యా మంత్రి గారు. ప్రతి చుక్కను అవసరమైనంత మేరకు ఎత్తిపోయాల్సిందే. గ్రావిటీ లేనే లేదు.

రెండు దశాబ్దాలుగా పక్కన పెట్టడం వల్లనే ఎస్ఎల్బీసీ సొరంగం కూలిందని మంత్రి మాట్లాడటం విడ్డూరంగా ఉంది.

మా ప్రభుత్వ హయాంలో 3200 కోట్లు ఖర్చు చేసి 12 కిలోమీటర్లు సొరంగం సహా డిండి, పెండ్లిపాకల పనులు పూర్తి చేసినం.

ఈ విషయాన్ని నిరూపించడానికి నేను సిద్ధంగా ఉన్న, నువ్వు సిద్ధంగా ఉన్నవా, కాదని నువ్వు నిరూపిస్తవా. ఎక్కడ చర్చ చేద్దాం.. హైదరాబాద్ లో చేద్దామా? హుజూర్ నగర్ లో చేద్దామా?

ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా, భూసార పరీక్షలు నిర్వహించకుండా, హడావుడిగా పనులు మొదలు పెట్టి, 8 మంది ప్రాణాలను బలిపెట్టింది మీరు కాదా?

వంద రోజులు కావొస్తున్నా, సొరంగంలో చిక్కుకున్న వారి శవాలను కూడా బయటికి తీయని అసమర్థులు మీరు.

ఎస్ఎల్బీసీ భవితవ్యాన్ని ప్రశ్నార్థకం చేసింది మీ నిర్లక్ష్య పాలన.

మీ అనాలోచిత చర్యల వల్ల ఎస్ ఎల్ బీ సీ కుప్పకూలింది. మీ అసమర్థతకు చెల్లించిన మూల్యం 8 మంది ప్రాణాలు.

తెలంగాణ జీవ ధార కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఎప్పుడు, ఎక్కడ వాస్తవాలు చెప్పడానికైనా మేము సిద్ధం.

విచారణ తర్వాత చర్యలు తప్పవని మంత్రి గారు ముందే ఎలా ప్రకటిస్తున్నారు? మంత్రి మనసులో ఉన్న కుట్రకు ఇంతకన్నా నిదర్శనం ఇంకేం కావాలి?

# అనకాపల్లి2 అమెరికా మోసాలు

అమలాపురం, మే 24, అమెజాన్ ఆర్డర్లతో అమెరికా పౌరుల్ని మోసం చేస్తున్న ముఠా గుట్టును అనకాపల్లి పోలీసులు చేధించారు. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన యువతతో అనకాపల్లి కేంద్రంగా నడుస్తోన్న భారీ సైబర్ స్కామును పోలీసులు చేధించారు. ఇందులో పనిచేస్తున్న వారిని అరెస్ట్ చేశారు.అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో భారీ స్థాయిలో జరుగుతున్న అంతర్జాతీయ సైబర్ క్రైం గుట్టును జిల్లా పోలీసులు చేధించారు. నిత్యం రూ.15-20 కోట్ల రూపాయల్ని అమెరికా పౌరుల ఖాతాల నుంచి కాజేస్తున్న ముఠా కార్యకలాపాలకు బ్రేకులు వేశారు. ఈ సైబర్ క్రైమ్ మూలాల్ని పసిగట్టే ప్రయత్నం చేస్తున్నారు.అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో రెండ్రోజుల క్రితం అచ్యుతాపురంలో కార్డన్ సెర్చ్లు నిర్వహించారు. ఇందులో ఓ అపార్ట్మెంట్లో అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించారు. పోలీసుల తనిఖీలు గమనించి కొందరు పారిపోయేందుకు ప్రయత్నించడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు.అచ్యుతాపురం గ్రామంలోని అపార్ట్మెంట్లలో నివాసం ఉంటున్న ఈశాన్య రాష్ట్రాల యువతీయువకులు బిలకార్డుగా పనిచేస్తూ అమెరికా పౌరుల్ని మోసం చేస్తున్నట్టు దర్యాప్తులో గుర్తించారు. వీర్కో ఫిర్యాదుతో నిందితుల్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించడంతో అసలు నిజం బయట పడింది.నిందితులు అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకుని, అమెజాన్ కస్టమర్ సపోర్ట్ గా చెప్పుకుంటూ మోసాలకు పాల్పడుతున్నట్టు గుర్తించారు.ఈ ఘటనలో మొత్తం 33 మందిని అరెస్ట్ చేశారు. కార్డన్ సెర్చ్లో ఒకేసారి భారీ స్కామ్ వెలుగు చూడటంతో పోలీసులు కూడా షాకకు గురయ్యారు. నిందితుల నుంచి కంప్యూటర్లు, నెట్వర్క్ పరికరాలు, డిజిటల్ సదుపాయాలు, రూ.3 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.అమెరికాలోని అమెజాన్ కస్టమర్లను టార్గెట్ చేసుకుని నిందితులు మోసాలకు పాల్పడుతున్నట్టు ఎస్పీ వివరించారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం కేంద్రంగా ఈశాన్య, ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన యువతీ యువకులతో కాల్ సెంటర్ నిర్వహిస్తున్నారు.ఈ ముఠా అమెరికా, యూరోప్ దేశాల ప్రజలను లక్ష్యంగా చేసుకుని సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్టు గుర్తించినట్టు ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఈ నెల 20వ తేదీ అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి అందించిన సమాచారంతో అచ్యుతాపురం భోగాపురం వీధిలోని పవన్ రెసిడెన్సీతో పాటు మరో రెండు అపార్టుమెంట్లలో ఆకస్మిక సోదాలు నిర్వహించారు.అపార్ట్మెంట్లలో మేఘాలయ,సిక్కిం తదితర ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 33 మంది సైబర్ నేరగాళ్లను గుర్తించారు. వారి వద్ద నుంచి 3 లక్షలు నగదు, 32 హార్డ్ డిస్క్లు, 32 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ముంబై, రాజస్థాన్కు చెందిన పునీత్గోస్వామి, అభిషేక్ దాగా ఆధ్వర్యంలో ఈ కాల్ సెంటర్ నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. సైబర్ మోసాల ద్వారా రోజుకు 15 కోట్ల నుంచి 20కోట్ల వరకు కాజేస్తున్నారు.సైబర్ ముఠా వీఓఐపీ కాల్స్ ఉపయోగించుకుని అమెరికాలోని అమెజాన్ కస్టమర్లకు మెసేజ్లు పంపుతారు. కాల్స్ చేసిన ఏదైనా వస్తువు కొన్నారా..? అని మెసేజ్ పంపుతారు. కస్టమర్ స్పందించి... కొనలేదని సమాధానం ఇస్తే.. మీ బ్యాంకు అకౌంట్ వాడుకొని ఎవరో వస్తువులు కొనుగోలు చేసినట్టు నమ్మిస్తారు. అకౌంట్ నుంచి డబ్బు పోకుండా ఉండటానికి తాము పంపే కోడ్ను ఎంటర్ చేయాలని సూచిస్తారని, వారి మాటలు నమ్మి కోడ్ ఎంటర్ చేస్తే బ్యాంకు ఖాతాల వివరాలు చెప్పగానే వాటి నుంచి డబ్బులు కాజేస్తున్నట్టు ఎస్పీ వివరించారు.

# సజ్జలకు వరుస కష్టాలు..

కడప, మే 24,సజ్జల కుటుంబానికి వరుసగా షాక్ లు తప్పడం లేదు. కడప జిల్లాలో సజ్జల ఎస్టేట్ నుంచి భారీగా భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో సజ్జల కుటుంబం భారీగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో దర్యాప్తు చేసిన కూటమి ప్రభుత్వం దాదాపు 60 ఎకరాలకు పైగా ఆక్రమణలు ఉన్నట్టు తేల్చి ఆ భూములను నిన్ననే వెనక్కి తీసుకుంది. అయితే బాగా సజ్జల కుమారుడు భార్గవ రెడ్డికి సుప్రీంకోర్టులో నిరాశ తప్పలేదు. ఓ కేసులో బెయిల్ నిరాకరించడంతో పాటు ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసింది. అంత తేలిగ్గా తప్పించుకోలేరని హెచ్చరించింది. దీంతో సజ్జల భార్గవ రెడ్డికి ఉచ్చు ఖాయమని స్పష్టమైంది.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో వైసిపి సోషల్ మీడియా విభాగాన్ని హ్యాండిల్ చేసేవారు సజ్జల భార్గవ్ రెడ్డి. పార్టీతో పాటు ప్రభుత్వంలో సజ్జల రామకృష్ణారెడ్డి క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆ సమయంలోనే పార్టీలో అత్యున్నతంగా భావించే సోషల్ మీడియా విభాగ బాధ్యతలను భార్గవ్ రెడ్డికి అప్పగించారు. అయితే అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రత్యర్థులపై విష ప్రచారం చేయడానికి ఈ సోషల్ మీడియాను ఉపయోగించింది. చివరకు న్యాయవ్యవస్థ పై సైతం కామెంట్స్ చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు దాని పైనే కూటమి ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా సజ్జల భార్గవ్ రెడ్డి పై వరుసగా కేసులు నమోదయ్యాయి. ఆయన అరెస్టు తప్పదని ప్రచారం జరుగుతోంది.వాస్తవానికి ఇప్పటికే సజ్జల భార్గవ్ రెడ్డిని అరెస్టు చేయాల్సి ఉంది. అయితే కిందిస్థాయి కోర్టులు ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వలేదు. దీంతో సుప్రీంకోర్టు తలుపు తట్టారు. పిటిషన్ దాఖలు చేశారు. అయితే ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. అరెస్టు నుంచి రెండు వారాలపాటు మధ్యంతర ఉపశమనం కల్పించింది. ఎంతలో ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని ఆదేశించింది. దీంతో కేసు మొదటికి వచ్చినట్టు అయింది. గతంలో కిందిస్థాయి కోర్టుల్లో సజ్జల భార్గవ్ రెడ్డికి బెయిల్ రాలేదు. అందుకే సుప్రీంకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పొందాలని భావించారు. కానీ ఇక్కడ కూడా సానుకూల తీర్పు రాలేదు. సుప్రీంకోర్టులో జస్టిస్ పంకజ్ మిత్తల్, ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులు సజ్జల భార్గవ్ రెడ్డి వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఆయన పెట్టిన పోస్టులపై అభ్యంతరం వ్యక్తం చేశారు.' సోషల్ మీడియాలో మీరు పెట్టిన పోస్టులు మాకు అర్థం కావడంలేదనుకున్నారా? ఏ ఆలోచనతో పోస్టులు పెట్టారో ఆ మాత్రం తెలుసుకోలేమా? ఆ పోస్టులు భరించరాని స్థాయికి వెళ్లాయి. తప్పు ఎవరు చేసినా తప్పే. ఇలాంటి వాటిని వ్యవస్థ క్షమించదు. తప్పక శిక్షిస్తుంది. సోషల్ మీడియా దుర్వినియోగం కేసుల్లో త్వరగా బెయిల్ వస్తుందనుకోవద్దు. అలా బెయిల్ వస్తే ప్రతి ఒక్కరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తారు ' అని న్యాయమూర్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఈ పరిణామం సజ్జల భార్గవరెడ్డికి షాక్ ఇచ్చింది. ముమ్ముందు ఈ కేసుల్లో కీలక తీర్పులు వచ్చే అవకాశం కనిపిస్తుండడంతో.. జగన్ సోషల్ మీడియా శిబిరం ఆందోళనతో ఉన్నట్లు తెలుస్తోంది

## నేటి నుండి రోహిణి కార్తే ప్రారంభం

## -రోహిణి కార్తె అంటే ఏంటీ ? -ఎండలు ఎందుకు ఎక్కువగా ఉంటాయి..?

రోహిణి కార్తే వచ్చింది అంటే వామ్మో రోహిణి కార్తెలో ఎండలకు రోకండ్లు పగిలే ఎండలు ఉంటాయి అనే నానుడి మనలో మెదలాడుతూ ఉంటుంది. నిజమే మరి ఈ నాలుగు నెలల ఎండాకాలంలో ఎండలు తొలి రోజులలో కొద్ది కొద్దిగా ఉగాది నుండి తాపం పెరుగుతుంది. దిన దిన ప్రవర్ధమానంగా సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని మనకు చూపిస్తాడు. రోహిణి కార్తే సూర్యుడు రోహిణి నక్షత్రంలోకి ప్రవేశించడాన్ని సూచిస్తుంది మరియు సాంప్రదాయకంగా సంవత్సరంలో అత్యంత వేడిగా ఉండే పక్షం రోజులుగా పరిగణించబడుతుంది. రోహిణి కార్తే సాధారణంగా మే 3వ లేదా చివరి వారంలో ప్రారంభమవుతుంది మరియు కొన్నుల రోజులు దాదాపు 15 రోజుల పాటు కొనసాగుతాయి. మామూలుగా ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలు దద్దరిల్లుతాయి. మరి ఈ సంవత్సరం రోహిణి కార్తె ఎలా ఉంటుందో గమనిద్దాం. తేదీ. ఈ సంవత్సరం రోహిణి కార్తే మే 25 న ప్రారంభమై జూన్ 8 వరకు రోహిణి కార్తె ఉంటుంది. మామూలుగా ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలు దద్దరిల్లుతాయి. అన్ని కార్తెల కన్నా రోహిణి కార్తె అంటే బంబేలెత్తిపోతారు. ఈ కార్తెలో ఎండలు మండిపోతాయని చెప్పడానికి బదులు రోహిణి కార్తెలో ఎండకు రోళ్లు పగులుతాయంటారు. అంటే వేడి తీవ్రత ఏ రేంజ్ లో ఉంటుందో అని చెప్పడమే దీని ఉద్దేశం..రోహిణి కార్తె ఫలితంగా ఈ పక్షం రోజులు అధిక వేడి గాలులు , ఎండ తీవ్రతలు , అగ్ని ప్రమాదాలు , ఉక్కపోతలు ఉంటాయి. ఎండ తీవ్రతకు శరీరం అలసిపోతుంది. కావునా ఆరోగ్య రీత్యా తగు శ్రద్ధలు తీసుకోవాలి. ఎక్కువ మట్టికుండ నీళ్లు త్రాగడం , మజ్జిగా , పండ్ల రసాలు , కొబ్బరినీళ్ళు , నిమ్మరసం , రాగి జావ , ఫలూదా లాంటివి ఎక్కువగా త్రాగడం వలన ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుంది కొంత ఉపశమనం లభిస్తుంది. మసాలాకు సంబంధించిన ఆహార పదార్థాలు , వేపుళ్ళు , పచ్చళ్ళు , ఎక్కువ ఆయిల్ ఫుడ్ కలిగిన ఆహార పదార్థాలు తినకూడదు. నీళ్ళ సౌకర్యం ఉన్నవారు తప్పకుండా రెండు పూటలా స్నానం చేయండి. అన్నిరకాల వయస్సు వారు ఎక్కువ కాటన్ దుస్తులు వాడండి , తెల్లని రంగు కల్గినవి , తేలిక రంగులు గల కాటన్ బట్టలు ధరిస్తే ఉష్ణ తాపం నుండి ఉపశమనం లభిస్తుంది. శరీరక తాపం తగ్గుతుంది. చిన్నపిల్లలకు మీరు ఉండే ఇంటి ఉష్ణోగ్రత తీవ్రతను బట్టి తడి గుడ్డతో తుడిచి బట్టలు మార్చండి. ఎవరైనా సరే ముదురు రంగు దుస్తులు వేయకపోవడం ఉత్తమం. ముఖ్యంగా సాటి జీవులైన పశు , పక్ష్యాదులకు త్రాగడానికి మీరు నివసించే చోట వాటికి నీళ్ళను ఏర్పాటు చేయండి. బాటసారులు ఎవరైనా సరే వాళ్ళు అడగక పోయిన వాళ్ళ దాహాన్ని తీర్చేందుకు వారికి త్రాగడానికి చల్లటి నీళ్ళను అందివ్వండి. ఇలాంటి సంఘ సేవా కార్యక్రమాలు చేయడం వలన మికున్న గ్రహాభాదలు నివారణకు మార్గమై కొంత ఉపశమనం లభిస్తుంది.

# ఇక మైసూర్ పాక్ కాదు... శ్రీ

హైదరాబాద్, మే 24. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్పై భారత ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. మరోవైపు భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో కొందరు మైసూర్పాక్ పేరును మార్చాలని సూచించారు. దాంతో జైపూర్లోని ప్రముఖ త్యోహార్ స్వీట్స్ యజమాని వెంటనే స్పందించారు. తన దుకాణంలో మైసూర్ పాక్ స్వీట్ పేరులోని 'పాక్' పదాన్ని తొలగించి 'మైసూర్ శ్రీ'గా పేరు మార్చారు. దేశంపై భక్తి భావంతో తీసుకున్న ఈ నిర్ణయంపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు నెటిజన్లు.షాప్ యజమాని అంజలి జైన్ దీనిపై వివరాల ప్రకారం.. వీరి మెనూలోని మైసూరు పాక్ ఇకపై మైసూరు శ్రీగా, మోతీ పాక్-మోతీ శ్రీగా, ఆమ్ పాక్-ఆమ్ శ్రీగా, గోండ్ పాక్-గోండ్ శ్రీగా, స్వర్ణ భస్మ పాక్-స్వర్ణ భస్మ శ్రీగా, చండీ భస్మ పాక్-చండీ భస్మ శ్రీగా పేరు మార్చబడ్డాయి. అయితే "పాక్" అనే పదం కన్నడలో చక్కెర సిరప్ను సూచిస్తుంది.

# కరోనా కలకలం...



కరోనా కొత్త వేరియంట్ నిజంగానే అంత భయానకమా..? మళ్లీ క్వారెంటైన్ కష్టాలు తప్పవా..? పరిస్థితి లాక్‌డౌన్‌కు దారితీస్తుందా? అనే భయాల కంటే ముందుగా గుర్తొచ్చేది కొవిడ్ బూస్టర్ వ్యాక్సిన్. కానీ.. బూస్టర్ వెయ్యించుకోవాలా వద్దా అనేది కూడా ఇప్పుడు ప్రపంచ సమస్యగా మారింది. ఔను.. కోవిడ్ వ్యాక్సినేషన్‌తో గుండెపోటు వచ్చే ఛాన్సుందట.ఐదేళ్ల కిందట ప్రపంచాన్ని కుదిపేసిన పీడకల కొవిడ్-19.. నేను బతికే ఉన్నా అంటూ అడపాదడపా హెచ్చరిస్తూనే ఉంది. వారం రోజులుగా ఆసియన్ కంట్రీస్‌లో టెర్రర్ పుట్టిస్తోంది. మనదాకా రాలేదుగా అనుకుంటుండగానే భారత్‌లో పాజిటివ్ కేసుల సంఖ్య అమాంతం పెరుగుతూ.. కొవిడ్ భయాన్ని మళ్లీ పరిచయం చేస్తోంది.రెండు తెలుగు రాష్ట్రాల్లోమళ్లీ కరోనా కేసులు కలకలం రేపుతున్నా యి. మొన్నటికిమొన్న ఏపీలోని విశాఖపట్నంలో కరోనా కేసు బయటపడింది. తాజాగా తెలంగాణలో హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన ఓ వైద్యుడికి కొవిడ్ పాజిటివ్ వచ్చిందనే విషయం కలకలం రేపింది. ఈ నేపథ్యంలో కొవిడ్ అంశం మరోసారి చర్చనీయాంశమైంది. ఈ దశాబ్దం ఆరంభంలో వచ్చిన కొవిడ్ మహమ్మారి యావత్ దేశాన్ని గడగడలాడించింది.భారతప్రభుత్వం రెండుసార్లు దేశమంతా లాక్‌డౌన్ ప్రకటించాల్సి వచ్చింది. జనజీవనం అస్తవ్యస్తమైంది. చైనాలోకి వూహాన్ నగరంలో పుట్టిన ఈ వైరస్ ప్రపంచ దేశాలన్నింటినీ చుట్టివచ్చింది. లక్షల్లో కరోనా కేసులు నమోదు కావడం, వేలాల్లో మరణాలు సంభవించడం చరిత్రలో ఓ భయానక అనుభవం. ఇక మహమ్మారి వెళ్లిపోయిందనుకున్న నాలుగేళ్ల తర్వాత మళ్లీ కొవిడ్ కేసులు నమోదు కావడం చర్చనీయాంశమైందికొన్నిరోజుల నుంచి హాంకాంగ్, సింగపూర్ దేశాల్లోని పలు నగరాల్లో కొవిడ్ కేసులు నమోదవుతున్నాయి. వారంతా రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్నవారు, నాడు కరోనా టీకా తీసుకోనివారు, వయోవృద్ధులేనని తెలిసింది. గతంలో వెలుగు చూసిన వేరియంట్లు కాకుం డా, మళ్లీ కొత్త వేరియంట్లు ప్రబలుతండవచ్చనే అభిప్రాయం వైద్యనిపుణుల నుంచి వ్యక్తమవుతున్నది.గత వారం సింగపూర్‌లో ఏకంగా 14,200 కరోనా కేసులు నమోదు అయ్యాయ ని, వీటి సంఖ్య ఇంకా పెరుగుతూ వస్తుందని అంతర్జాతీయ మీడియా సంస్థలు కథనాలను ప్రచురిస్తున్నాయి. అక్కడ రోజుకు సగటున 133 కేసులు నమోదవుతున్నాయనేది వార్తల సారాంశం. అలాగే హాంకాం గ్‌లోనూ కరోనా కేసులు కలకలం రేపుతున్నాయి. గత వారంలో 1,402 కేసులు నమోదయ్యాయని, అంతకు ముందు వారంతో పోలిస్తే.. ఆ సంఖ్య 13.66 శాతం పెరిగిందని సమాచారం.81 మంది ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా ఉందని తెలిసింది. మరణాలు కూడా పదుల సంఖ్యలో సంభవించాయని తెలియవచ్చింది. కొవిడ్ బాధితులకు వచ్చిన రుగ్మతలను బట్టి నేడు విస్తరిస్తున్న కరోనా జేఎన్-1 వేరియంట్‌కు చెందిందని వినవస్తున్నది. మే మూడ వ వారంలో భారత్‌లోని ముంబై, చెన్నై, అహ్మదాబాద్ వంటి నగరాల్లో కరోనా కేసులు నమోదు కావడం ఆందోళన రేపుతున్నది.ముంబైలో 95 కేసులు, అహ్మదాబాద్‌లో ఏడు కేసులు నమోదయ్యాయని గణాంకాలు చెప్తున్నాయి. రాష్ట్రాల పరంగా చూస్తే తమిళనా డు లో 34 కేసులు, కేరళలో 69 కేసులు, మహారాష్ట్రలో 44, కర్ణాటకలో 16 కేసులు, గుజరాత్‌లో 8, ఢిల్లీలో 3 కేసులు బయటపడ్డాయి. మొత్తంగా దేశవ్యాప్తంగా 257 కొత్త కొవిడ్- కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యనిపుణులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.భారత్‌లో కొవిడ్ ప్రభావం చాలా తక్కువగా ఉందని, ప్రజలెవరూ భయపడాల్సిన పని లేదని విజ్ఞప్తి చేస్తున్నా రు. కాకపోతే శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడే వృద్ధులు కాస్త అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వారు తరుచూ చేతులను శుభ్రం చేసుకోవాలని, బయటకు వెళ్లినప్పుడు మాస్కులు ధరించడం ఉత్తమమని చెప్తున్నారు. ఈ ఏడాది జనవరిలో మహారాష్ట్ర కోవిడ్ సంబంధిత సమస్యలతో ఇద్దరు మరణించారు. వీళ్లకు మిగతా అనారోగ్య సమస్యలు కూడా ఉండడంతో అప్పట్లో తేలిగ్గా తీసుకున్నాయి ప్రభుత్వాలు. ఇప్పుడు కూడా మిగతా ఆసియా దేశాలతో పోలిస్తే భారత్‌లో ఆందోళన పడాల్సిన పనే లేదు. ఎందుకంటే.. ఒక్క హాంకాంగ్‌లోనే 30మందికి పైగా చనిపోయారు. థాయ్‌లాండ్‌లో ఏప్రిల్ నుంచే కొవిడ్ టెర్రర్ ఉంది. ఒక్క బ్యాంకాక్‌లోనే ఆరువేల కేసులు నమోదయ్యాయి. మన దేశపు జనాభాతో పోలిస్తే ప్రస్తుతమున్న కేసుల సంఖ్య చాలా తక్కువ. అంతమాత్రాన కరోనా ఉనికి లేదని ఊపిరి పీల్చుకోడానికి లేదు. ఎందుకంటే.. టెస్టుల సంఖ్యను బట్టే కేసుల సంఖ్య ఆధారపడి ఉంటుంది. కొవిడ్ సంకేతాలు కనిపించగానే టెస్టుల కోసం క్యూ కట్టే పరిస్థితి ఇంకా మన దేశంలో లేదు.ఇప్పుడు సర్క్యులేషన్‌లో ఉన్న వైరస్.. ఒమిక్రాన్ ఫ్యామిలీలోని జేఎన్1 అనే వేరియంట్ నుంచి వచ్చిన సబ్‌వేరియంట్. ఒరిజినల్ వైరస్‌తో పోలిస్తే, దీని తీవ్రత చాలాచాలా తక్కువ. థర్డ్ వేవ్‌లో వచ్చిన ఒమిక్రాన్ వేరియంటే అప్పట్లో పెద్దగా ప్రభావం చూపలేదు. తాజా వేరియంట్‌తో పెద్దగా భయపడాల్సిన అవసరం లేనట్టే..! 100 మందికి వైరస్ సోకితే ఐదుగురు కూడా ఆస్పత్రిలో చేరే అవసరం రాదు. కానీ.. కొవిడ్ ఉనికి తీవ్రతను బట్టి దేశాలన్నీ వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నదీ ప్రపంచ ఆరోగ్య సంస్థ గైడ్‌లైన్. అందుబాటులో ఉన్నంత మాత్రాన బూస్టర్ వ్యాక్సిన్ వేసుకోవచ్చా..? అనేది కొత్తగా పుట్టిన భయం.ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఈఅం.. కొవిడ్ వ్యాక్సిన్ రెగ్యులేషన్స్‌ని మార్చేసింది. 65 ఏళ్లు పైబడినవాళ్లు మాత్రమే బూస్టర్ షాట్స్ తీసుకోడానికి అర్హులని తేల్చింది. ఇంతకంటే భయపెట్టే విషయం ఏంటంటే.. వ్యాక్సినేషన్ తర్వాత గుండెసంబంధిత వ్యాధులు రావొచ్చని హెచ్చరిస్తోంది ఈఅం. ఈ మేరకు లేబుల్ మీద వార్నింగ్ ఇవ్వాలని వ్యాక్సిన్ తయారీ కంపెనీలను ఆదేశించింది కూడా. సో.. బూస్టర్ వ్యాక్సిన్ వేసుకుందాం.. కొవిడ్ బారిన పడకుండా తప్పించుకుందాం అని ఆశపడితే గుండెపోటుకు దొరికిపోయే ఛాన్సు ఉంది. తస్మాత్ జాగ్రత్త..!

## నేడు అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం

అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 25న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. తప్పిపోయిన పిల్లల, అపహరణకు గురైన పిల్లల గురించి ప్రజల్లో అవగాహన పెంచడంకోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు. 2001 నుండి 6 ఖండాల్లోని 20కి పైగా దేశాల్లో ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. 1979, మే 25న న్యూయార్క్ లో పాఠశాలకు వెళుతున్న ఆరేళ్ల పిల్లవాడైన ఎటాన్ పాట్జ్ అదృశ్యమయ్యాడు. ఎప్పటికీ చేధించలేని మిస్టరీగా ఆ కేసు మిగిలిపోయింది. అంతేకాదు దేశవ్యాప్తంగా అనేకమంది ప్రజలు కోపంతో రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తంచేస్తూ, ర్యాలీలు తీశారు. 1983లో యునైటెడ్ స్టేట్స్ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ మే 25ను ఎటాన్ పాట్జ్ జ్ఞాపకార్ధంగా అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవంగా ప్రకటించాడు. 2001, మే 25న మొట్టమొదటిసారిగా ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. 1998లో యునైటెడ్ స్టేట్స్ లో ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ప్లోయిటెడ్ చిల్డ్రన్ (ఐసీఎంఈసీ) అనే సంస్థ ప్రారంభించారు. పిల్లల అపహరణ, పిల్లలపై లైంగిక వేధింపులు, పిల్లల దోపిడి లేకుండా ప్రపంచాన్ని సురక్షితమైన ప్రదేశంగా మార్చడానికి పనిచేస్తున్న లాభాపేక్షలేని సంస్థ ఇది.అల్బేనియా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బెలారస్, బెల్జియం, బ్రెజిల్, కెనడా, చిలీ, కోస్టారీకా, ఈక్వడార్, జర్మనీ, గ్రీస్, గౌతమాలా, ఐర్లాండ్, ఇటలీ, జమైకా, లుధియానా, మెక్సికో, నెదర్లాండ్స్, పోలాండ్, పోర్చుగల్, రష్యా, సెర్బియా, దక్షిణ కొరియా, స్పెయిన్, తైవాన్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ వంటి 29 దేశాలు ఈ ఐసీఎంఈసీ పరిధిలో పనిచేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పిల్లల అపహరణ సమస్యను గుర్తించడానికి, పిల్లలను సంరక్షణకు తీసుకోవలసిన కొన్ని చర్యల గురించి తల్లిదండ్రులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేలా ఐసీఎంఈసీ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

## అయోధ్యలో వేగంగా రామమందిర పనులు సప్త మందిర విభాగం నిర్మాణం పూర్తి

లక్నో, మే 24, (న్యూస్ పల్స్) అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయ నిర్మాణ పనులు ఇప్పుడు చివరి దశకు చేరుకున్నాయి. ఈ ఆలయ నిర్మాణం పనులకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ఈరోజు పంచుకున్నారు. రామ దర్బారలో ప్రతిష్టించాల్సిన దైవిక విగ్రహాలు ఈ రోజు ఎప్పుడైనా ఆలయ ప్రాంగణానికి చేరుకోవచ్చని చెప్పారు. ఈ విగ్రహాలను మొదటి అంతస్తులో ప్రతిష్టిస్తారు. రామ దర్బార్ లో శ్రీరాముడు, సీత దేవి, లక్ష్మణుడు, హనుమంతుడి విగ్రహాలు కొలువు దీరనున్నారు.ప్రాణ ప్రతిష్ఠకి సంబంధించిన మతపరమైన ఆచారాలు జూన్ 3 నుంచి ప్రారంభమై జూన్ 5న ముగుస్తాయి. ఈ ప్రత్యేక సందర్భానికి ముందు.. ప్రధాన ఆలయ నిర్మాణ పనులన్నీ పూర్తవుతాయి. ప్రాకారము, శేషావతార ఆలయం వంటి మిగిలిన నిర్మాణం పనులు సెప్టెంబర్ , అక్టోబర్ మధ్య పూర్తయ్యే అవకాశం ఉందని చెప్పారు.సప్త మందిర విభాగం నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. అక్కడ ఋషులు, సాధువుల విగ్రహాలను ప్రతిష్టించారు. అంతేకాదు ఈ ఆలయం మధ్యలో ఉన్న పుష్కరణి నిర్మాణం కూడా పూర్తయింది. నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ప్రకారం.. 2020 లో నిర్ణయించిన నిర్మాణ ప్రణాళికలోని అన్ని పనులు 2025 ఏడాది చిరకి పూర్తవుతాయి.ఆలయానికి సంబంధించిన గేట్ల గురించి మాట్లాడుకుంటే.. నాలుగు ప్రధాన గేట్లు నిర్మిస్తున్నారు. వీటిలో ఉత్తర ద్వారం మే నాటికి సిద్ధంగా ఉండాల్సి ఉంది.. అయితే నిర్మాణంలో తలెత్తిన కొన్ని సాంకేతిక అడ్డంకుల కారణంగా.. ఈగేటు ఇప్పుడు జూన్ 30 నాటికి పూర్తవుతుంది. దీని తరువాత గేట్ నంబర్ 11 నిర్మాణం ఆగస్టు చివరి నాటికి పూర్తవుతుంది. గేట్ నంబర్ 3 నిర్మాణం పని ప్రారంభమవుతుంది.దీనితో పాటు ఆడిటోరియం, అతిథి గృహం, ఇతర సౌకర్యాల నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. రామమందిర నిర్మాణం షెడ్యూల్ ప్రకారం జరుగుతోంది, త్వరలో ఈ దివ్య నివాసం పూర్తవుతుందని చెప్పారు నృపేంద్ర మిశ్రా.

## ట్రంప్.. మరో షాక్... 788 మంది భారతీయ విద్యార్థుల పరిస్థితేలంటి?



న్యూఢిల్లీ, మే 24, (న్యూస్ పల్స్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్-హార్వర్డ్ యూనివర్సిటీ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత ఆగే సంకేతాలు కనిపించడం లేదు. ఇంతలో, ట్రంప్ ప్రభుత్వం ఒక షాకింగ్ నిర్ణయం తీసుకుంది. విదేశీ విద్యార్థులు ప్రస్తుతానికి హార్వర్డ్‌లో ప్రవేశం పొందలేరు. విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల ప్రవేశాన్ని నిలిపివేసిస్తూ ట్రంప్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీంతో భారతదేశం తోపాటు ప్రపంచంలోని ఇతర దేశాల విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తోంది.డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టి నోయెమ్, ఈ మేరకు హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి లేఖను పంపారని న్యూయార్క్ టైమ్స్ ఈ వార్తను అందించింది. "హార్వర్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి, విద్యా మార్పిడి ప్రవేశ కార్యక్రమం గుర్తింపు రద్దు చేస్తున్నట్లు తెలియజేయడానికి లేఖ వ్రాస్తున్నాను, ఇది వెంటనే అమలులోకి వస్తుంది" అని నోయెమ్ లేఖలో రాశారు.హార్వర్డ్ అధికారిక రికార్డుల ప్రకారం, ప్రతి సంవత్సరం 500 నుండి 800 మంది భారతీయ విద్యార్థులు ఇక్కడ ప్రవేశం పొందుతున్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచం నలుమూలల నుండి దాదాపు 6,800 మంది విద్యార్థులు ఇక్కడికి వస్తారు. ఈ సంవత్సరం 788 మంది భారతీయ విద్యార్థులు ప్రవేశం పొందారు. ఇప్పుడు అలాంటి పరిస్థితిలో, ఈ విద్యార్థుల సమస్యలు పెరగబోతున్నాయి. విదేశీ విద్యార్థులు వేరే సంస్థలో అడ్మిషన్ తీసుకోవాలని లేదా అమెరికాలో వారి చట్టపరమైన హోదాను కోల్పోవాలని కోరారు. అందువల్ల, భారతీయ విద్యార్థులు మరొక సంస్థలో ప్రవేశం పొందే అవకాశం ఉంటుంది. వారు అలా చేయకపోతే, వారు అమెరికా వదిలి వెళ్ళవలసి రావచ్చు.హార్వర్డ్‌లో ప్రస్తుత సెమిస్టర్ పూర్తి చేసిన విద్యార్థులకు మాత్రం ఒక ఉపశమన వార్త. వారు తమ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగలుగుతారు. హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం కార్యదర్శి క్రిస్టి నోయెమ్ తన లేఖలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ట్రంప్ ప్రభుత్వం చేసిన మార్పు 2025-26 విద్యా సంవత్సరం నుండి అమలు చేయడం జరుగుతుందని ఆయన రాశారు.డొనాల్డ్ ట్రంప్-హార్వర్డ్ మధ్య వివాదం నెలకొంది. ట్రంప్ పరిపాలన తన సొంత కోరికల ప్రకారం విశ్వవిద్యాలయాన్ని నడపాలని కోరుకుంటుంది. కానీ హార్వర్డ్ దీనికి పూర్తిగా సిద్ధంగా లేదు. యూదులపై ద్వేషాన్ని ఆపడంలో హార్వర్డ్ విఫలమైందని ట్రంప్ ఆరోపించారు. యూదు విద్యార్థులు, ప్రొఫెసర్లపై వివక్ష ఉందని ట్రంప్ సర్కార్ ఆరోపించింది. ఇప్పుడు విదేశీ విద్యార్థుల విషయంలో ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విశ్వవిద్యాలయంపై పెరుగుతున్న ఒత్తిడి ఇదే అనిపిస్తుందంటున్నారు నిపుణులు.

## ఆపిల్ కు ట్రంప్ మళ్లా వార్నింగ్

న్యూయార్క్, మే 24, (న్యూస్ పల్స్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌కు గట్టి హెచ్చరిక జారీ చేస్తూ అమెరికాలో అమ్ముడయ్యే ఐఫోన్‌లను తప్పనిసరిగా అమెరికాలోనే తయారు చేయాలని స్పష్టం చేశారు. ఒకవేళ భారత్‌లో కానీ లేదా ఇతర దేశాలలో కానీ తయారు చేస్తే వాటిపై కనీసం 25శాతం పన్నులు చెల్లించాల్సి ఉంటుందని తేల్చి చెప్పారు.ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో.. "అమెరికాలో విక్రయించే ఐఫోన్‌లు భారత్‌లోనో, లేదా మరెక్కడో కాకుండా అమెరికాలోనే తయారు కావాలని నేను టిమ్ కుక్‌కు చాలా కాలం క్రితమే చెప్పాను" అని పేర్కొన్నారు.

ఒకవేళ అలా జరగకపోతే 25శాతం టారిఫ్‌లు కట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ వార్త బయటపడగానే ఐఫోన్ తయారీ కంపెనీ ఆపిల్ షేర్లు ప్రీమార్కెట్ ట్రేడింగ్‌లో 3శాతం పైగా పడిపోయాయి.అసలు విషయం ఏమిటంటే.. చైనాపై ట్రంప్ విధించిన పన్నుల కారణంగా ఆపిల్ తన ఐఫోన్ల తయారీని చైనా నుంచి భారత్‌కు మార్చాలని చూస్తోంది. తమ సప్లై చైన్‌లను సర్దుబాటు చేసుకునే ప్రణాళికలో భాగంగా ఈ చర్య చేపట్టింది. అయితే, ఆపిల్ తీసుకున్న ఈ నిర్ణయం ట్రంప్‌కు తీవ్ర ఆగ్రహాన్ని తెచ్చిపెట్టింది.

గత వారం తన మిడిల్ ఈస్ట్ పర్యటనలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించి.. "నిన్న నాకు టిమ్ కుక్‌తో చిన్న సమస్య వచ్చింది. అతను భారతదేశం అంతటా తయారీ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాడు. మీరు భారతదేశంలో నిర్మించడం నాకు ఇష్టం లేదు. ఆపిల్ అమెరికాలోనే తమ ఉత్పత్తిని పెంచుకోవాలి" అని ట్రంప్ అన్నారు.టారిఫ్‌లు, భౌగోళిక రాజకీయ ఆందోళనల మధ్య చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి వచ్చే ఏడాది చివరి నాటికి తన అమెరికా ఐఫోన్ సరఫరాలో ఎక్కువ భాగాన్ని భారతదేశం నుంచి పొందాలనే ఆపిల్ ప్రణాళికను ట్రంప్ వ్యాఖ్యలు దెబ్బతీశాయి. ప్రస్తుతం ఆపిల్ తన ఐఫోన్‌లలో ఎక్కువ భాగం చైనాలో తయారు చేస్తుంది. అమెరికాలో స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తి అస్సలు లేదు.చైనాలో కోవిడ్ లాక్‌డౌన్‌ల వల్ల అతిపెద్ద ప్లాంట్‌లో ఉత్పత్తి దెబ్బతిన్నప్పుడు, ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ (చైనా) నుంచి ఆపిల్ దాని సరఫరాదారులు వేగంగా దూరంగా కదులుతున్నారు. భారతదేశంలో తయారు చేయబడిన ఐఫోన్‌లలో ఎక్కువ భాగం దక్షిణ భారతదేశంలోని ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ ఫ్యాక్టరీలో అసెంబుల్ చేయబడుతున్నాయి. విస్ట్రాన్ కార్ప్ స్థానిక వ్యాపారాన్ని కొనుగోలు చేసిన టాటా గ్రూప్ ఎలక్ట్రానిక్స్ తయారీ విభాగం, అలాగే భారతదేశంలో పెగట్రాన్ కార్ప్ కార్యకలాపాలను నిర్వహిస్తుంది. ఈ సంస్థలు కూడా కీలకమైన సరఫరాదారులుగా ఉన్నాయి. టాటా, ఫాక్స్‌కాన్ కూడా దక్షిణ భారతదేశంలో కొత్త ప్లాంట్లను నిర్మిస్తున్నాయి. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నాయని బ్లూమ్‌బెర్గ్ న్యూస్ గతంలో నివేదించింది.

మార్చి వరకు 12 నెలల్లో ఆపిల్ భారతదేశంలో ఏకంగా 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లను అసెంబుల్ చేసింది. ఇది అంతకు ముందు సంవత్సరం కంటే ఉత్పత్తిలో దాదాపు 60శాతం పెరుగుదలను సూచిస్తుంది. ట్రంప్ హెచ్చరికతో ఆపిల్ భవిష్యత్ వ్యూహాలు ఎలా మారతాయో వేచి చూడాలి. అమెరికాలోనే ఐఫోన్‌లను తయారు చేయాలన్న ట్రంప్ ఒత్తిడికి ఆపిల్ లొంగుతుందా, లేక ఇండియాలో విస్తరణ ప్రణాళికలను కొనసాగిస్తుందా అనేది చూడాలి.

## చిత్తూరు వాసి తిరుపతిలో కిడ్నాప్.

తిరుపతి చిత్తూరు వాసి సత్యనారాయణ కిడ్నాప్ కు గురయ్యాడు. ఎస్ వి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ రూములో బంధించి చితకబాదారు. బాధితుడు పూతలపట్టు మండలం, వావిళతోపు పంచాయితీ, ఈడిగపల్లి కి చెందిన సత్యనారాయణ. చిత్తూరు టు డిపోలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. డ్రైవర్ కుమారుడు సాగర్ బెంగళూరులోని జెపి నగర్ లో వ్యాపారవేత్త విజయ శేఖర్ వద్ద ఉద్యోగం చేస్తున్నాడు. వ్యాపార లావాదేవీలు సాగర్ మోసం చేసి పారిపోయాడని వెతుకుదాం రా అంటూ రూమ్ కు పిలిచాడు. విజయ శేఖర్ తో పాటు అతడి అన్న రాందాసు, ఓలేటి నాని, మరి కొంతమంది కలిసి గన్ తో బెదిరించి , తలకు గుడ్డ కట్టి చావబాదినట్లు బాధితుడు చెబుతున్నాడు. సత్యనారాయణ వద్ద15 చెక్ లపై సంతకాలు తీసుకున్నారు కిడ్నాపర్లు. బాధితుడు ఇంటి వద్దకు చేరుకుని అతడి ఇంటిలో ఉన్న దస్తావేజులు అపహరించారు. కిడ్నాపర్ల నుండి తప్పించుకుని 100 కు కాల్ చేసి ఇంటి వద్దకు చేరుకున్నాడు. కుటుంబ సభ్యులతో కలిసి ఆసుపత్రికి చేరుకుని చికిత్స తీసుకున్నాడు. కిడ్నాప్ జరిగిన ప్రాంతం ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో కావడంతో ఫిర్యాదు చేసాడు.

## షాద్ నగర్ రైల్వే ఆర్ఓబి వంతెనకు 184 కోట్లు మంజూరు.

ఆర్ఓబి నిర్మాణానికి ప్రభుత్వం 184 కోట్ల రూపాయలను కేటాయించిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్ర పఠాలకు పాలాభిషేకం చేసిన కాలనీవాసులు.


వాయిస్ ఓవర్.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని చటాన్ పల్లి రైల్వే గేటు వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించిన ప్రభుత్వానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కు సన్మానం చేసి సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైల్వే గేటు ద్వారా ఇబ్బందులు పడుతున్న సుమారు 25 గ్రామాల ప్రజలకు ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం వల్ల సౌలభ్యం చేకూరుతుందన్నారు. వంతెన నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. నిర్మాణంలో భాగంగా ఆస్తులు కోల్పోతున్న ప్రజలకు 35 కోట్ల రూపాయలను నష్టపరిహారంగా కేటాయించామన్నారు.

# ఫాస్టర్స్ అసోసియేషన్ మెదక్ జిల్లా అధ్యక్షుడిగా ఫాస్టర్ మోజేస్ న్యూటన్.



మెదక్ తూప్రాన్ ప్రజాబలం ప్రతినిధి :- మెదక్ జిల్లా పాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా పాస్టర్ మోజేస్ న్యూటన్ పిట్ల ఎన్నికయ్యారు. శుక్రవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని అవుసులపల్లి చర్చిలో నిర్వహించిన ఎన్నికల్లో పాస్టర్ న్యూటన్ పిట్ల తన సమీప ప్రత్యర్థి పాస్టర్ సంజీవరావు పై 36 తేడాతో అధ్యక్షుడిగా విజయం సాధించారు. పాస్టర్ మోజేస్ న్యూటన్ పిట్లకు 123 ఓట్లు పోలవగా, ఫాస్టర్ సంజీవరావుకు 87 ఓట్లు పోల్ అయ్యాయి. మెదక్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఫాస్టర్ జోసెఫ్ పాల్, జనరల్ సెక్రటరీగా పాస్టర్ పాల్ రాజ్, జాయింట్ సెక్రటరీగా ఫాస్టర్ స్టీవెన్, ట్రెజరర్ గా ఫాస్టర్ దేవయ్య లు విజయం సాధించారని రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఫాస్టర్ మోజెస్ న్యూటన్ పిట్ల మాట్లాడుతూ అభ్యున్నతికి, సంక్షేమానికి కృషి చేస్తానని, ప్రతీ మూడు నెలలకు ఒకసారి నరాలతో మీటింగ్ నిర్వహించుకుందామని పేర్కొన్నారు. దైవికంగా సంఘాలు బలపడాలని, మనం మండితే, మరొకరిని మండించవచ్చన్నారు. త్వరలోనే సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని మేనిఫెస్టోను ప్రకటిస్తామని అన్నారు. తూప్రాన్ కు చెందిన పాస్టర్లు కడిమె మోజెస్, పల్లా రాజ్ కుమార్, ఫాస్టర్ కె.ఎన్.స్వామిదాస్, ఫాస్టర్ సాల్మన్ రాజ్ లతో పాటు 21 మండలాలకు చెందిన పలువురు ఫాస్టర్లు పాల్గొన్నారు.

# వికలాంగులకు వితంతువులకు పెన్షన్ లు పెంచి అందించాలి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మే 22:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా వికలాంగులకు 6 వేలు పింఛను, ఒంటరి మహిళ, వృద్ధులకు 4 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పట్టణ తహసిల్దార్ పసుల సతీష్ కు టిడిపి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్ మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో పేర్కొన్న విధంగా వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పెన్షన్ పెంచి ఇస్తామని ఇప్పటికీ 18 నెలలు దాటిందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు పెన్షన్స్ ను తక్షణమే పెంపు చేయాలని లేకుంటే టిడిపి ఆధ్వర్యంలో రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని అయన హెచ్చరించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పింఛన్లపై చొరవ తీసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అమలయ్యే విధంగా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్, వికలాంగుల సంఘం నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ, ముల్కల రాజేంద్రప్రసాద్, టీడీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆర్కే జయ, ప్రధాన కార్యదర్శి జూపాక సంధ్య, సామ కవిత, చాట్లపల్లి రాజేష్, ఉడ్నాల సత్యనారాయణ, సింగతి రంగనాథ్, జ్యోతి, రమ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం

## ఎన్.శంకర్, మండల విద్యాధికారి,సదాశివపేట మండలం.






**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి మే24(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సదాశివపేట:శనివారం నాడు సదాశివపేట మండలంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు గత 5రోజులుగా సెయింట్ ఆంథోని పాఠశాలలో శిక్షణా నిర్వహించడం జరిగిందని, శిక్షణా ముగింపు కార్యక్రమంలో టీచర్స్ మాట్లాడుతూ,ఈ కార్యక్రమం ఉపయోగకరంగా ఉందని, ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, ఎన్నో నూతన అంశాలు నేర్చుకున్నామని, నేర్చుకున్న ప్రతి అంశాన్ని పాఠశాలకు వెళ్లి,పాఠశాలలో గుణాత్మక,నిర్మాణాత్మక విద్యను విద్యార్థులకు అందించేందుకు నిరంతరం చేస్తామని తెలిపారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీలు యూసుఫ్, మల్లేశం,అబ్దుల్ కలాం, సురేష్, ప్రవీణ్ కుమార్, మహేష్,టీచర్స్ మరియు సిఆర్పిలు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# అభివృద్ధిలో అటవీ అనుమతుల జారీకి ప్రత్యేక చర్యలు

## రాష్ట్రఅటవీ,పర్యావరణ,దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 24 :** రాష్ట్రంలో చేపట్టే అభివృద్ధి పనులలో అవసరమైన అటవీ అనుమతుల జారీకి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ,దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,మహిళ-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సువర్ణ, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ కార్యదర్శి అహ్మద్ నదీం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అటవీ అధికారులు, ఇతర అధికారులతో అభివృద్ధిలో భాగంగా అటవీ అనుమతుల జారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి పనులలో అవసరమైన అటవీ శాఖ అనుమతులు పొందేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అటవీ ప్రభావిత ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు మౌళిక సదుపాయాలు కల్పించడానికి అటవీ అనుమతులు తక్షణమే మంజూరు చేయాలని, అంగన్వాడీ కేంద్రాలు, త్రాగునీటి సరఫరా, విద్యుత్,పాఠశాలలు, ఆసుపత్రులు ఇతర ప్రజా ప్రయోజనకర అభివృద్ధి పనుల కొరకు సమర్పించిన ప్రతిపాదనల సంబంధిత అనుమతుల జారీకి ముందస్తు ప్రాధాన్యత ఇవ్వాలని,పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాల పరిధిలో చేపట్టే రహదారి నిర్మాణ పనులకు అటవీ శాఖ అధికారులు సహకరించాలని తెలిపారు. గిరిజన ప్రాంతాల ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో అటవీ నిబంధనలకు లోబడి అన్ని రకాల అనుమతులు జారీ చేయాలని, అవసరమైతే అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణలో పనులు జరిగేలా చూడాలని, తద్వారా ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆయా జిల్లాల అటవీ అధికారులతో సమీక్షించి చేపట్టిన చర్యలు, పనుల పురోగతిపై ఈ నెల 28వ తేదీ లోగా నివేదిక అందించాలని తెలిపారు.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ-శిశు సంక్షేమశాఖ మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంతో పోలిస్తే అటవీ ప్రాంతాలలో నివసించే ఆదివాసీ గిరిజనులు అభివృద్ధిలో వెనుకబడిన ఉన్నారని, అటవీ ప్రాంతాలలో నివసించే గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా రహదారుల విస్తరణ ద్వారా జాతీయ రహదారులకు అనుసంధానం చేయడంతో మారుమూల గిరిజన ప్రాంతాలకు బాహ్య ప్రపంచానికి సంబంధాలు బలపడతాయని అన్నారు. ఈ క్రమంలో రహదారుల నిర్మాణంలో అవసరమైన అటవీ అనుమతులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, రహదారుల నిర్మాణం వలన కలిగే అభివృద్ధి,అటవీ ప్రాంతాలలో లభించే వనరుల వినియోగంపై గిరిజన ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని అటవీ ప్రాంతాలలో, పోడు భూములలో వెదురు మొక్కల పెంపకంపై గిరిజనులకు అవగాహన కల్పించి సాగు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందు కొరకు నర్సరీలలో వెదురు మొక్కలను అభివృద్ధి చేయడం జరుగుతుందని, సరిపడా మొక్కలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఉద్యానవన పంటల సాగుకు కోతుల బెడద ఉన్నందున జాతీయ వెదురు పథకం క్రింద వెదురు మొక్కల పెంపకంపై దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గత సంవత్సరాలుగా పట్టుపురుగుల పెంపకం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.1980 సంవత్సరాల కంటే ముందు నుండి వినియోగంలో ఉన్న మట్టి రోడ్లను సి.సి./బి.టి. రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు భారత ప్రభుత్వ జి.ఓ.ప్రకారం అవకాశం ఉందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, రోడ్లు-భవనాల శాఖ అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

## గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 24:** గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు.

శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25న ఆదివారం నాడు ఉదయం 10 30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు.



పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు .

పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని,అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ మరియు వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం, అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, తహసీల్దారు స్వామి కూకట్ పల్లి తహసీల్దారు కార్యాలయం నుండి పాల్గొన్నారు.

# అటవీ సమస్యలపై సమీక్షా సమావేశం




**ప్రజాబలం ప్రతినిధి ములుగు జిల్లా మే 24 :** అటవీ సమస్యల ,పర్యావరణం, అడవులు, శాస్త్ర %ఁ% సాంకేతిక విజ్ఞానం (%ఖీ=.×%) విభాగం పై

పిఆంఆర్డి, మహిళా %ఁ% శిశు సంక్షేమ శాఖ మంత్రితో కలిసి పూర్వ వరంగల్ , ఆదిలాబాద్ జిల్లాల అన్ని ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు %ఁ% ఆర్%ఁ%బి అధికారులు %ఁ% పంచాయతీరాజ్ అధికారులతో అటవీ సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలో పంచాయతీ, ఆర్ అండ్ బీ, మౌలిక వసతుల కల్పన సంబంధిత పనులకు అటవీ శాఖ అనుమతులకి ఏర్పడిన ఇబ్బందులను పరిష్కరించేందుకు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం.

హాజరైన ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ... ఈ రెండు ఉమ్మడి జిల్లాల పరిధిలోని కలెక్టర్లు, ఎంఎల్ఏ, ఎం ఎల్సీ, సీసీఎఫ్, డీఎఫ్ఓ, ఐటిడిఎ అధికారులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ...

హైదరాబాద్ వంటి నగరాల్లో స్కై వేలు, హైవేలు, ఆరు వరుసల రోడ్లు వస్తున్నాయి

అటవీ అభయారణ్య చట్టాల కారణంగా ములుగు వంటి ప్రాంతాల్లో సింగల్ రోడ్లు కూడా రావడం లేదు

రహదారి సదుపాయం లేకపోతే మా ప్రాంతాలు ఎలా అభివృద్ధి సాధిస్తాయి

మా ప్రాంతం అభివృద్ధి కావద్దా

సరైన రహదారులు సదుపాయాలు రాక మేము చీకట్లోనే మగ్గిపోవాలా

అడవి ప్రాంతాలు, ఆదివాసి ప్రాంతాల్లో అభివృద్ధి జరగనీయకపోతే అంతరాలు పెరుగుతాయి

ఆదివాసీలు ఆదిమ మానవులుగానే మిగిలిపోతారు

ఆదివాసి ప్రజల కోసం ఏజెన్సీలో బైక్ అంబులెన్సును అందుబాటులోకి తెచ్చాము

వర్షాకాలంలో రోడ్డు లేకపోవడంతో బురదలో కూరుకు పోతున్నాయి

ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అటవీశాఖ సహకరించాలని అన్నారు.

అడవి చట్టాలను ఉల్లంగించాలని చెప్పడం లేదు

వన్యప్రాణులకు ప్రమాదం అని రహదారులు వేయనీయకపోతే ఎలా?

వన్యప్రాణులకు ప్రత్యేక బ్రిడ్జిలు వేయడం ద్వారా వాటిని కాపాడొచ్చు

ఇతర రాష్ట్రాల్లో ఏ రకంగా నైతే అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారో ఇక్కడ కూడా అవే నిబంధనలను అమలు చేయాలని కోరుతున్నాము

ప్రజల సౌకర్యార్థం అటవీ అభయారణ్య చట్టాల్లో కొన్ని సడలింపులు ఉన్నాయి

వాటిని వర్తింపజేసి ములుగు అదిలాబాద్ భద్రాద్రి కొత్తగూడెం బండి ప్రాంతాల్లో రోడ్ల సదుపాయం కల్పించండి

మేడారం జాతర కోసం ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వండి

# గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి:: సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్.

గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సిసిఎల్ఏ.




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) మే 24** బీ గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు.

శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25న ఆదివారం నాడు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు.

పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు .పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని, అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ మరియు వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు.

# గ్రామపాలన అధికారుల పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలి సి.సి.ఎల్.ఎ.కమీషనర్ నవీన్ మిట్టల్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 24 :** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25వ తేదీన జరుగనున్న గ్రామపాలన అధికారుల రాత పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని సి.సి.ఎల్.ఎ.కమీషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లా కలెక్టర్లు, అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.సి.ఎల్.ఎ.కమీషనర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఎలాంటి లోటుపాట్లకు, అవకతవకలకు తావు లేకుండా పకడ్బంధీగా పరీక్ష నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న పరీక్షలో మాస్ కాపీయింగ్, ఇతర ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో కృషి చేసి ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...గ్రామపాలన అధికారుల పరీక్ష కొరకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష నిర్వహణలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జవాబు పత్రాల తరలింపు, స్ట్రాంగ్ రూమ్,పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు, పరీక్ష రోజున ఉదయం పరీక్షా కేంద్రాన్ని సందర్శించి అన్ని ఏర్పాట్లపై చర్యలు తీసుకునే విధంగా అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అంతరాయం లేని విద్యుత్ సరఫరా,వైద్య -ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యులు, సిబ్బంది నియామకం, అవసరమైన మందులు, హెల్త్ కిట్లు,ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం,మున్సిపల్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ,మండల తహశిల్దార్ ఆధ్వర్యంలో జె.ఎన్.టి.యు. నుండి పోలీసు శాఖ సమన్వయంతో పరీక్ష సామాగ్రి తీసుకురావడం, ముఖ్య పర్యవేక్షకుల ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రంలో అభ్యర్థులు కూర్చునే విధానం, వెలుతురు,పారిశుద్ధ్యం, త్రాగునీరు,ఇతర మౌళిక సదుపాయాల కల్పన, సరిపడా సిబ్బందిని నియామకం, జవాబు పత్రాల సీలింగ్,లేబులింగ్, ప్యాకింగ్ ప్రక్రియ అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరిశీకులు, సిట్టింగ్ స్వాడ్ సమన్వయంతో పరీక్ష కేంద్రం నియంత్రణ,పరీక్ష నియమ,నిబంధనలను పకడ్బంధీగా అమలు చేయడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.జిల్లాలో నిర్వహించే పరీక్షకు 155 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, పరీక్ష సమయంలో పరీక్షా కేంద్రం సమీపంలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. అమలు చేయడం జరుగుతుందని, పరీక్షా కేంద్రం సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసివేతకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొబైల్ ఫోన్,టాబ్లెట్స్, పెన్ డ్రైవ్స్,బ్లూటూత్ పరికరాలు,చేతిగడియారాలు, కాలిక్యులేటర్స్,లాగ్ టేబుల్స్,వాలెట్లు, పర్సులు,నోట్స్,చార్ట్స్, లూస్ షీట్స్,రికార్డింగ్ పరికరాలు,హ్యాండ్బ్యాగ్స్, జోలాస్,పౌచెస్, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగదని తెలిపారు. జిల్లాలో గ్రామపాలన పరీక్షను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, మంచిర్యాల తహశిల్దార్ రఫతుల్లా,విద్యాశాఖ పరిశీలకులు సత్యనారాయణ,ముఖ్య పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళు తుందని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు అన్నారు



**పరకాల నియోజకవర్గ ప్రతినిధి (ప్రజాబలం) మే 24 ::** శనివారం గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ పరిధిలోని రూ 99.80 లక్షలతో చేపట్టిన ఏకశిల జంక్షన్ అభివృద్ధి పనులకు,98 లక్షలతో గొర్రెకుంట అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధి పనులకు మరియు 80 లక్షలతో గొర్రెకుంట అంబేద్కర్ జంక్షన్ నుండి రెడ్డిపాలెం క్రాస్ రోడ్ వరకు నిర్మించనున్న వరద కాలువ డ్రైవ్ నిర్మాణ పనులకు మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే గారితో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...గతంలో ప్రజా సమస్యల మీద డివిజన్ల వారీగా కార్యక్రమాలు నిర్వహించామని, ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరిస్తున్నామని అన్నారు.డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తాను అని తెలిపారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి పనులతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రజల సహకారం ఉంటే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. త్వరలో డివిజన్ లో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేయబోతున్నామని, ఇప్పటికే గీసుగోండ,సంగెం,ఆత్మకూరు దామెరలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ప్రారంభమై, 3 బ్యాచ్ లు పూర్తి చేసుకున్నారన్నారు. మహిళా సోదరీమణులను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో స్వయం ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నామని, దానికి అనుగుణంగా మార్కెటింగ్ వ్యవస్థను తీసుకురాబోతున్నామన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.డివిజన్ లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంచినీరు, శానిటేషన్, లైటింగ్ ప్రాధాన్యతమైనవని తెలిపారు.

# ఆ దేవుడు చుట్టూ దెయ్యాలు ఎవరు..

హైదరాబాద్, మే 24,అమెరికాలో కొడుకు గ్రాడ్యుయేషన్ డేకు కవిత వెళ్లిపోయింది. అక్కడ కొడుకు తో కలిసి ఫోటోలు దిగింది. సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. కానీ యాదృచ్ఛికంగా గులాబీ క్యాంపు నుంచి ఎటువంటి ప్రశంసలు కవిత పోస్టుకు దక్కలేదు. ఇక కవిత రాసిన లెటర్స్ బయటకు రిలీజ్ కావడంతో ఒక్కసారిగా కలకలం నెలకొంది. ఈ లెటర్స్ పై గులాబీ పార్టీ మౌత్ పీస్ నమస్తే తెలంగాణ..ఏదో గాయి గత్తర చేయబోయింది గాని.. ఇప్పుడు కవితనే నేనే ఆ లెటర్స్ రాశానని ఒప్పుకుంది. మరి ఈ లెక్కన ఆ పార్టీ మౌత్ పీస్ తలకాయ ఎక్కడ పెట్టుకుంటుందో చూడాలి.. అన్నట్టు శంషాబాద్ విమానాశ్రయంలో దిగి దిగగానే కవితను విలేకరులు చుట్టుముట్టారు. వాళ్లు ఏం అడుగుతారో కవితకు తెలుసు. పైగా తన మనసులో ఎలాంటి భావం ఉందో కూడా ఆమెకు తెలుసు. అందుకనే నేరుగా చెప్పేసింది.." ఆ లెటర్స్ రాసింది నేనే. కానీ అది ఇంటర్నల్ మేటర్. అలాంటి లెటర్స్ లీక్ చేసింది ఎవరో మీరే ఇమాజిన్ చేసుకోండి. కెసిఆర్ దేవుడు లాంటి వ్యక్తి. కానీ ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి. కెసిఆర్ లీడర్ షిప్ లోనే పనిచేస్తాను. నాకు వేరే వ్యాపకాలు లేవు. పార్టీలో ఇంటర్నల్ ఇష్యూస్ గురించి ఇలాంటి లెటర్స్ రాయడం మాకు కామనే. కానీ ఈసారి మాత్రమే బయటికి ఎక్స్పోజ్ అయింది. కానీ ఈ లెటర్స్ ని చూసి కాంగ్రెస్, బిజెపి నాయకుకు ఎగిరి ఎగిరి పడుతున్నారు. కోతికి కొబ్బరి హాయ్ దొరికినట్టుగా వారు సంబర పడాల్సిన అవసరం లేదు " ఇవీ విలేకరులతో కవిత మాట్లాడిన మాటలు క్లుప్తంగా..వాస్తవానికి నిన్నటి నుంచి కవిత లెటర్స్ మీద విపరీతమైన చర్చ జరుగుతూనే ఉంది.. కేసీఆర్ క్యాంపు నుంచి ఒక్క ఖండన కూడా రాలేదు. కవిత వర్గాల నుంచి కూడా ఎటువంటి కూడా రాలేదు. దాసోజు శ్రవణ్ లాంటి కొంతమంది నాయకులు స్పందించినప్పటికీ.. అధికారికంగా గులాబీ పార్టీ నుంచి ఎటువంటి ఖండనలు లేవు. అయితే కవిత పై కెసిఆర్ కు కోపం ఉందని, కేటీఆర్ కూడా అలానే ఉన్నాడని.. శంషాబాద్ లో శుక్రవారం చోటుచేసుకున్న పరిస్థితులు చెబుతున్నాయి. కవిత అమెరికా నుంచి వచ్చిన తర్వాత శంషాబాద్ ప్రాంతానికి గులాబీ పార్టీ నాయకులు రాలేదు. అక్కడ గులాబీ పార్టీ జెండాలు కనిపించలేదు. కేటీఆర్, ఇతర నాయకుల ప్రస్తావన కనిపించలేదు. కేవలం జాగృతి నాయకులు, లీడర్లు మాత్రమే అక్కడ కనిపించారు. టీం కవిత అనే పేరుతో కొన్ని ఫ్లకార్డులు కనిపించాయి. మొత్తంగా చూస్తే పార్టీ పరంగా ఆమెకు దూరంగా ఉండాలని కెసిఆర్ క్యాంప్ నుంచి ఆదేశాలు వచ్చాయని అనుకోవాలా?కెసిఆర్ దేవుడైతే ఆయన చుట్టూ ఉన్న దయ్యాలు ఎవరు? కవిత ఎవరిని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేశారు? కెసిఆర్ కోటరీలోకి వెళ్లే ధైర్యం కేటీఆర్, హరీష్ రావుకు మాత్రమే ఉంటుంది. మహా అయితే సంతోష్ రావు కొంత పరిధిలోకి వెళ్ళగలడు. అలాంటప్పుడు కెసిఆర్ చుట్టూ ఉన్న దయ్యాలు ఎవరు? హరీష్ రావు తో కవితకు విభేదాలు లేవు. అంటే ఒక రకంగా కవిత పొలిటికల్ గ్రోతింగ్ కు కేటీఆర్ అడ్డుపడుతున్నాడా? అందువల్లే ఆమె రాసిన లెటర్ బయటకు వచ్చిందా? అంటే సోదరుడితో ఉన్న ఆగాధం కాస్త పెరుగుతున్నట్టే భావించాలా? కానీ కవిత వ్యాఖ్యలతో ఒక స్పష్టత వచ్చినట్టు భావిస్తున్నారు రాజకీయ విశ్లేషకులు.ఒకవేళ ఇది గనుక కేసీఆర్ కుటుంబం ఆడుతున్న నాటకం అయితే.. దానికి కాలమే సమాధానం చెబుతుంది. మొత్తానికి కవిత వేస్తున్న అడుగులు.. ఆమె చేస్తున్న వ్యాఖ్యలు.. ఆలోచనలు జనానికి ఒక క్లారిటీ ఇస్తున్నాయి. ఇప్పటికే ఆమె సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామని తండ్రికి ఒక రకమైన హెచ్చరిక పంపింది. ఇప్పుడేమో దయ్యాల ప్రస్తావని తీసుకొచ్చింది. మొత్తంగా కెసిఆర్ అనే వ్యక్తి నీడ నుంచి దూరంగా జరిగి.. సొంతంగా తన రాజకీయ కార్యశాలను నిర్మించుకోబోతున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది..

# మణికొండలో ఇష్టా రాజ్యంగా ఇండ్ల కట్టడాలు




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 24 మే 2025**మణికొండ మునిసిపల్ కౌన్సిల్ పరిధిలో ఇండ్ల కట్టడం ఇష్ట రాజ్యంగా జరుగుతున్న విషయం తెలిసి నను టవున్ ప్లానింగ్ అధికారులు, ఆ పై ఉన్నత స్థాయి అధికారులు పరోక్షంగా కానీ పత్యక్షముగా కానీ కలుగ చేసుకొక పోవడం విడ్డూరమని పుప్పాలగూడ శివా కాలని వాసులు తెలియ జేస్తూ ప్లాటు నంబర్ 8 లో కూడా చట్ట పరిధిని దాటి, సెట్ బ్యాక్ లు వదలకుండా అంతస్తులపై అంతస్తులు వేస్తున్నను మౌకిక పిర్యాదు చేసినను పట్టించుకోక పోవడం మణికొండ మునిసిపల్ అధికారులకే చెల్లుబాటు అవుతుందని ఈ రోజు వ్రాత పూర్వక అభ్యన్తరాన్ని తెలుపడమైనది కావున ఇట్టి విషయమై అధికారులు స్పందించి సాధ్యమైనంత త్వరగా చట్ట ప్రకారం ముందుకు సాగాలని పత్రికా ముఖంగా కూడా కోరాడ మయినది.




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం 24 మే 2025**

భారత రాష్ట్ర సమితి పార్టీ - మణికొండ మహిళా నాయకురాలు బిందు ఏ మంజుల పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం రాత్రి హుడా కాలనీ, తనాషా నగర్ రాక్ అండ్ రిడ్జ్ గ్లోబల్ స్కూలు ఎదురుగా ఉన్న సిజ్లెల్ అండ్ స్విజ్ ఫుడ్ కోర్టులో స్థానిక నాయకులు కార్యకర్తల మధ్య అంగ రంగ వైభవముగా జరుప బడెననీ బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ పరచారు.

# రైతు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోండి

## పుల్కల్ మండల భాజపా అధ్యక్షుడు అమ్మల నవీన్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (మే 24 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం మండల రైతుల ప్రాముఖ్యతను గుర్తించి, వారికి గుర్తింపు కార్డు ఎంతైనా అవసరమని, పుల్కల్ మండల భాజపా అధ్యక్షుడు అమ్మల నవీన్, అన్నారు, దేశ పౌరులకు ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో, రైతులకు ఈ గుర్తింపు కార్డు అంతే అవసరమని ఆయన పేర్కొన్నారు, సంబంధిత అధికారులు ప్రస్తుతం రిజిస్ట్రేషన్ పక్రియలో నిమగ్నమై ఉన్నారని, ఆయన తెలిపారు, కేంద్ర ప్రభుత్వం అందించే, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం, కింద ఏడాదికి రూపాయలు 6,000,ఆర్థిక సాయం పొందడానికి, ఈ గుర్తింపు కార్డు తప్పనిసరి అని అమ్మల నవీన్,స్పష్టం చేశారు, రైతులు వ్యవసాయ అధికారుల వద్ద, తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు, గుర్తింపు కార్డు ఉన్న రైతులు, పంట సాగుకు అవసరమైన ఎరువులు, క్రిమిసంహారక మందులు, ప్రభుత్వం అందించే సబ్సిడీలు, పంట దిగుబడుల అమ్మకాలు, మరియు రుణాల వంటి మీద సేవలు పొందడానికి, అర్హులవుతారని ఆయన వివరించారు, రైతులు ఈ విషయాన్ని గ్రహించి, ఆసక్తి చూపుతున్నారని ఆయన అన్నారు, రైతు వేదికలో వ్యవసాయ అధికారులు, రైతు గుర్తింపు నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని నవీన్ తెలిపారు, భూమి ఉన్న పట్టాదారులు ఈ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, ఆయన వెల్లడించారు, ఈనెల 10 నుండి, ఫార్మర్ ఐడి కార్డు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని ఆయన తెలిపారు, రిజిస్ట్రేషన్ కోసం వెళ్లే రైతులు, తాము పంట సాగు చేస్తున్న, భూమికి సంబంధించిన, పట్టాదారు పాసుబుక్కు, ఆధార్ కార్డు, మరియు ఆధార్ కార్డుతో అనుసంధానం చేయబడిన ఫోన్ నెంబర్ ను, తీసుకొని రిజిస్ట్రేషన్ సెంటర్లో ఉన్న అధికారులను కలవాలని, అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పుల్కల్ మండల భాజపా అధ్యక్షుడు అమ్మల నవీన్, కోరారు.....

# తహసిల్దారుగా సంధ్యా నియమకం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి( మే 24 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం లోని చౌటకుర్ మండల తహసిల్దారుగా, ఎన్ సంధ్య నియమాకమయ్యారు, వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో, పర్యవేక్షరాలుగా విధులు నిర్వహిస్తున్న సంధ్య ను, సంగారెడ్డి జిల్లా, అందోల్- జోగిపేట, ఆర్డీవో కార్యాలయానికి బదిలీ చేశారు, చౌటకూర్ మండల తాసిల్దారుగా నియమిస్తూ, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఉత్తర్వులు జారీ చేశారు, ఇప్పటివరకు ఇక్కడ ఇన్చార్జి తాసిల్దార్గ విధులు నిర్వహిస్తున్న, అనుదీప్ ను, నాయబ్ తాసిల్దారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు, తహసిల్దార్ సంధ్య, మాట్లాడుతూ, మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు పరిష్కరించే విధంగా పని చేస్తానని తెలిపారు.....

# బీఆర్ఎస్ లో అంతర్గత కుమ్ములాటలు..


## కప్పిపుచ్చడానికి కవిత లేఖ డ్రామా..




**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే 24 (ప్రజాబలం ప్రతినిధి)**బీఆర్ఎస్ లో అంతర్గత కుమ్ములాటలు.. కప్పిపుచ్చడానికి కవిత కేసీఆర్ కు రాసిన లేఖ లీక్ అయిందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరం పేరుతో రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపారని, కుటుంబ కలహాలను కప్పిపుచ్చడానికి కేసీఆర్ కు కవిత రాసిన లేఖను లీక్ చేసి డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అవకతవకలు జరిగాయని నిర్ధారించే కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన కమిషన్ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ లకు నోటీసులు పంపినట్లు స్పష్టం చేశారు. చట్టానికి ఎవరూ చుట్టాలు కాదని, తప్పు చేయలేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత కేసీఆర్, హరీష్ రావు, ఈటల రాజేందర్ లపై ఉందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుతోనే తెలంగాణ సస్యశ్యామలమైందని హరీష్ రావు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, ఒక్క చుక్క కూడా లేని కాళేశ్వరం ప్రాజెక్టు నుండి ప్రాజెక్టులకు నీళ్లు ఎలా అందాయో హరీష్ రావు చెప్పాలని ప్రశ్నించారు. కేవలం వరద నీటితోనే ప్రాజెక్టులన్నీ నిండాయని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కాంగ్రెస్ వాళ్లే బాంబులు పెట్టి పేల్చి ఉంటారని కేటీఆర్ మాట్లాడాడని, అప్పుడు ఎవరి ప్రభుత్వం అధికారంలో ఉందో కేటీఆర్ ఆత్మవిమర్శన చేసుకోవాలని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు చేసిన అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటి బయట పడుతుంటే ఆ పార్టీ పునాదులు కదులుతున్నాయని, కెసీఆర్ ఎలాంటి అవినీతి, అక్రమాలు చేయలేదని ప్రజలు నమ్మితే మళ్ళీ అధికారం కట్టబెట్టేవారని గుర్తు చేశారు.బాజపా, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనని, గల్లీలో కుస్తీ పడుతూ ఢిల్లీలో దోస్తీ చేస్తారన్నారు. ప్రజల మనస్సుల నుండి బీఆర్ఎస్ పార్టీ వెళ్లిపోయిందని, మళ్లీ ఆ స్థానాన్ని ఆ పార్టీ నేతలు సంపాదించలేరని విమర్శించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, నాయకులు వైద్య శివప్రసాద్, యెల్లె లక్ష్మీ నారాయణ, కొడం అమర్, బొద్దుల శ్రీనివాస్, మహిళా నాయకురాలు ఆడెపు చంద్రకళ, ముదుపు శ్రీదేవి, కాముని వనిత, కల్లూరి చందన పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 24:**మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దమర్రి, కేశవరంలో ధాన్య కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టరు పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని పరిశీలించి, అకాల వర్షాల నుండి అన్ని ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, కొనుగోలును వేగవంతం చేయాలని,ధాన్యాన్ని రైస్ మిల్లులకు మారాలని, ఓపీఎంఎస్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ధాన్య కొనుగొలు కేంద్రాలకు వెంటనే అదనపు వాహనాలను అందించాలని వరి రవాణా కాంట్రాక్టర్కు సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై శాఖ డిఎం సుగుణ బాయి, డీసీఎస్ఓ, తహశీల్దార్, డీటీసీలు పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డి కు బిగిస్తున్న ఉచ్చు

వరంగల్, మే 24, ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలలో పాలకుర్తి నియోజకవర్గంలో పొందిన విషయం అత్యంత ముఖ్యమైనది. ఎందుకంటే ఈ నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు వరుస విజయాలు సాధించుకుంటూ వస్తున్నారు. పైగా ఇక్కడ గెలిచిన తర్వాత ఆయన మంత్రిగా కూడా పనిచేశారు. అయితే ఎర్రబల్లి దయాకర్ రావు ను ఓడించి యశస్విని రెడ్డి చరిత్ర సృష్టించారు. వాస్తవానికి ఆమె అత్త ఝాన్సీ రెడ్డి పోటీ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆమెకు ఉన్న వీసా, ఇతర ఇబ్బందుల వల్ల పోటీ చేయలేకపోయారు. అప్పటికప్పుడు తన కోడలిని పోటీలోకి దించారు. బలమైన దయాకర్ రావును ఓడించారు. ఓడించడం మాత్రమే కాకుండా.. పాలకుర్తి నియోజకవర్గం లో తన రాజకీయ ప్రస్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే దయాకర్ రావు కంచుకోటల లాగా ఉన్న ప్రాంతాలలో స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేస్తున్నారు. ఇందులో కొన్ని రకాల ఇబ్బందులు ఉన్నప్పటికీ.. ఝాన్సీ రెడ్డి ? యశస్విని రెడ్డి దూసుకుపోతున్నారు. అయితే ఇప్పుడు ఝాన్సీ రెడ్డికి తెలంగాణ హైకోర్టు నోటీసులు ఇవ్వడంతో ఒకసారిగా పాలకుర్తిలో, తెలంగాణ రాష్ట్రంలో సంచలనం నెలకొంది. 2017లో ఝాన్సీ రెడ్డి, ఆమె భర్త రాజేందర్రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని తొర్రూరు మండలం గుర్తురు గ్రామంలో 75 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఈ భూమిని ఝాన్సీ రెడ్డి ఫెమా నిబంధనలను ఉల్లంఘించి కొనుగోలు చేశారని దామోదర్ రెడ్డి అనే వ్యక్తి అప్పట్లో ఆరోపణలు చేశారు. అంతేకాదు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నాడు నిబంధనలకు విరుద్ధంగా ఝాన్సీ రెడ్డికి అప్పటి రెవెన్యూ అధికారులు పాస్బుక్ మంజూరు చేశారని ఆరోపించారు. దానికి సంబంధించిన ఆధారాలను హైకోర్టుకు సమర్పించారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి::సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

## గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సిసిఎల్ఏ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే-24: (ప్రజాబలం ప్రతినిధి)**గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25న ఆదివారం నాడు ఉదయం 10 30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు.పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు .పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని,అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ మరియు వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు గీత నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద కలెక్టరేట్ ఏ.ఓ.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దోషులు తప్పించుకోవడానికి వీలులేదు...

**పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, కోర్టు డ్యూటి అధికారులతో కో-ఆర్డినేషన్ మీటింగ్.**
**వీలైనన్ని ఎక్కువ కేసులలో దోషులకు శిక్ష పడేలా చూడాలి.. మర్డర్, పోక్సో, అత్యాచార మరియు మాదక ద్రవ్యాల కేసులలో దోషులు తప్పించుకోవడానికి వీలులేదు.**
**చట్టం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారు, ప్రజలలో పోలీసుల పై నమ్మకం పెరుగుతుంది.**
**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 24(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:శనివారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, కోర్టు డ్యూటి అధికారులతో కో-ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలియజేశారు,ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ను త్వరితగతిన పూర్తి చేసి, నిర్ణీత సమయంలో కేస్ ఫైల్ కోర్టు కు పంపేవిధంగా చూడాలని డియస్పీలకు సూచించారు.కోర్ట్ డ్యూటి అధికారులు చార్జ్ షీట్ దాకలు మొదలుకొని, తీర్పు వెలువడే వరకు ఫిర్యాది, బాదితులకు అండగా ఉంటూ,నిందితులు సాక్షులను ఇబ్బందులు కలిగించకుండా చూడాలన్నారు. వీలైనన్ని ఎక్కువ కేసులో దోషులకు శిక్ష పడేలా చూడాలని, పోక్సో, అత్యాచార కేసులలో దోషులు తప్పించుకోవడానికి వీలులేదు అన్నారు. చట్టం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారని, ప్రజలలో పోలీసుల పై నమ్మకం పెరుగుతుందని అన్నారు. కోర్ట్ డ్యూటి అధికారులు కోర్ట్ అధికారులతో మంచి కమ్యూనికేషన్ కలిగి వివిధ కేసులలో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని,శిక్ష పడేలా ఫిర్యాది, సాక్షులకు గైడ్ చేయాలని అన్నారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. కోర్ట్ డ్యూటి పోలీసు అధికారులు వారానికి ఒక్కసారి సంభందిత యస్.హెచ్.ఓ లతో కో-ఆర్డినేషన్ మీటింగ్ పెట్టుకొని, వివిధ కేసులల్లో సమన్స్, కేసు ప్రాపర్టీ వంటి అంశాల గురించి చర్చించాలని అన్నారు. డ్యూటి పరంగా ఎలాంటి సమస్యలున్న నేరుగా నా దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ విధి నిర్వహణలో అలసత్వం చూపరాదని అన్నారు,అనంతరం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యం.సత్యనారాయణ మాట్లాడుతూ.. వివిధ కేసులలో సైంటిఫిక్, ఎలక్ట్రానిక్ సాక్షాదారాలు చాలా కీలకం అని, ఈ సాక్షాదారాల వలన నిందితులు తప్పించుకోవడానికి అవకాశం లేదని ప్రతి కేసులో సైంటిఫిక్, వీడియో, ఫోటో గ్రాఫి, చాలా కీలకం అన్నారు.వివిధ కేసులలో యస్.హెచ్.ఓ లకు తగు సలహాలు సూచనలు చేసు, ఎల్లవేళలా సహాయకారిగా ఉంటామని ఆయన తెలియజేశారు,ఈ కార్యక్రమంలో డీటీసీ అదనపు శ్రీనివాస్ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్,పటాన్ చెర్వు డియస్పి ప్రభాకర్, నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యం.సత్యనారాయణ,రాజేశ్వర్, సూర్ రెడ్డి, విజయ్ శంకర్ రెడ్డి, స్వాతి, లతీఫ్ ఉర్ రహమాన్, రజిత రథోడ్, స్వాతి గౌడ్, సుభాష్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, కోర్ట్ లైజనింగ్ అధికారి సత్యనారాయణ కోర్ట్ డ్యూటి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలకు మాత్రమే రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలి, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన నిరుపేదలకు అందజేయాలని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా కౌన్సిల్ సభ్యుడు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో శనివారం రోజున వేములవాడ రూరల్ ఎంపీడీవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టగా దానికి సిబిల్ స్కోర్ ఉండాలని నిబంధన జోడించడాన్ని, మరియు గ్రామాలలో కేవలం అధికార పార్టీ కార్యకర్తలకు ఈ పథకం వర్తిస్తుందంటూ యువకులను మభ్యపెడుతున్నట్లు బయట ప్రచారం జరుగుతుందని, అర్హులైన పేదలను కాదని అధికార పార్టీకి అనుకూలంగా, ప్రభుత్వ అధికారులు అనర్హులను ఎంపిక చేస్తే, రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వాటన్నింటికీ కూడా అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం చెప్పిందే చేస్తుంది, చేసేదే చెప్తుంది.


## ఇచ్చిన హామీ మేరకు మంజూరు పట్టాలు ఇస్తున్నాం.
## కోనరావుపేట మండల అభివృద్ధికి కృషి.
## వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం ),** పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని, ప్రజా ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని, చేసేదే చెప్తుందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. శనివారం రోజున కోనరావుపేటలో రెండో విడత కింద 561 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ తో కలిసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. వేములవాడ నియోజకవర్గం లో మొత్తం 3500 మందికి ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నమని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని ఆయన పిలుపునిచ్చారు. కోనరావుపేట మండలంలోని బ్రిడ్జిలు త్వరితగతిన పూర్తి చేయిస్తానని ఆయన మాటిచ్చారు. మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని అని పేర్కొన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ కోనరావుపేట మండలంలో 561 మంది లబ్ధిదారులను పారదర్శంగా, అర్హులను ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నాలుగు దశలో ఐదు లక్షల రూపాయలు అందుతాయని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం



చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నాలుగు దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తర్వాత రెండు లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమవుతాయని కలెక్టర్ తెలిపారు.

ఎవరైనా డబ్బులు అడిగితే ఫోన్ చేయండి.

ప్రభుత్వం అందించే సాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవీ వంటివి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడుగుతే స్వయంగా ఫోన్ చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని కలెక్టర్ తెలిపారు.

ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి, లేదా తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా చార్జీలు చెల్లించాలని కలెక్టర్ సూచించారు.

30 రోజులలోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించిన పక్షంలో మంజూరు చేసిన ఇల్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, పిడి హౌసింగ్ శంకర్, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న సేవలో కరీంనగర్ ఏసిపి.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** శనివారం రోజున వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారిని కరీంనగర్ ఏసిపి వెంకట్ స్వామి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. వెంకటస్వామి గతంలో వేములవాడ టౌన్ సిఐడి గా పని చేసారు.

# మూడేళ్ల బాలిక పై అత్యాచారం, హత్య ఘటన జిల్లా ఎస్పీ జీవి అశోక్ కుమార్ సీరియస్

బ్రహ్మంగారిమఠం (మైదుకూరు)అభము శుభము తెలియని ఓ చిన్నారి మూడేళ్ల బాలికపై ఓ అభాగ్యుడు అత్యాచారం చేసి ఆ తర్వాత హత్య చేసిన ఘటనపై కడప జిల్లా ఎస్పీ జి.వి అశోక్ కుమార్ సీరియస్ అయ్యారు శనివారం ఉదయం జమ్మలమడుగు పట్టణం లోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ని సందర్శించి నిందితుడిని అరెస్టు చేసి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని బాధిత తల్లి దండ్రులకు జిల్లా ఎస్పీ ఇ జిఅశోక కుమార్ భరోసాకల్పించారు. అనంతరం తలమంచిపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని కంబాల దిన్నె గ్రామంలో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు పురోగతి పై దర్యాప్తు అధికారి, జమ్మలమడుగు డి.ఎస్పీవెంకటేశ్వర రావు ను వివరాలు ఎస్పీ అడిగి తెలుసు కున్నారు మహిళలు, చిన్నారుల పై అఘాయిత్యాల కు పాల్పడేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరిక చేశారు.

## ప్రమాదకరంగా మర్రిపల్లి బ్రిడ్జి, ప్రయాణికులకు తప్పని తిప్పలు.
## వేములవాడ రూరల్ బిజెపి అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మర్రిపల్లి బ్రిడ్జికి రెండు వైపులా అప్రోచ్ రోడ్డు గుంతలు ఏర్పడి వాహనదారులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. మర్రిపల్లి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయి సంవత్సరకాలం అయినప్పటికీ బ్రిడ్జికి ఇరువైపులా అప్రోచ్ రోడ్డు మట్టితో నిర్మించడం వల్ల చిన్నపాటి వర్షాలకే అప్రోచ్ రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి, అట్టి గుంతల్లో వర్షం నీరు నిలిచి అప్రోచ్ రోడ్ ఇరువైపులా మొత్తం బురదమయంగా మారి వాహనదారులకు మర్రిపల్లి బ్రిడ్జి పైన పట్టపగలు నరకాన్ని చవిచూస్తున్నారు. శనివారం రోజున ఇట్టి బ్రిడ్జిని వేములవాడ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ సందర్శించి, ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నపాటి వర్షాలకే ఉదయం సమయాననే ఇంత బురదమయంగా ఉంటే ఇక రాత్రి సమయంలో వాహనదారులతోపాటు రాత్రి సమయాన బస్సు డ్రైవర్ల ఇబ్బంది ఏ విధంగా ఉంటుందో అర్థమవుతుందన్న రు. ప్రతినిత్యం వేములవాడ నుండి కోరుట్ల వెళ్లే ప్రయాణికులతో రద్దీగా ఉండే ఈ మార్గంలో నేటికీ అప్రోచ్ రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఆర్ అండ్ బి అధికారులు అప్రోచ్ రోడ్డు నిర్మాణంను డాంబర్ రోడ్డు గా వెంటనే నిర్మించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని ఆయన ఆర్ అండ్ బి అధికారులకు విజ్ఞప్తి చేశారు.



ఈ కార్యక్రమంలో గోపు. ప్రవీణ్, గుమ్మడి శ్రీనివాస్, లింగంపల్లి కుంటయ్య, పల్లికొండ నారాయణ, ఆది జలంధర్, సుంకరి నరేందర్, తోట శేఖర్, మర్రిపల్లి బూత్ అధ్యక్షులు లక్కం తిరుపతి, మారం రాజేందర్, రాచర్ల రవి, మానుపాటి రవి, మానుపాటి సాయిలు, బొమ్మెన బాబు, పేరుక రమేష్, వంగపల్లి రాజయ్య, వంగపల్లి తిరుపతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న సేవలో సినీ హీరో.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** శనివారం రోజున దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని చంటిగాడు మూవీ హీరో బాల ఆదిత్య, సినీ నటుడు కౌశిక్, కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకుని స్వామివారి సేవలో తరించారు. ఈ సందర్భంగా బాల ఆదిత్య మాట్లాడుతూ రాజన్న దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆలయ అర్చకులు వారిని ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న మేకల మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్



**ఇల్లందు ప్రతినిధి మే 24 (ప్రజాబలం)** ఇల్లందు నియోజక వర్గం కామేపల్లి మండలం పండి తాపురం గ్రామానికి చెందిన భూక్యా -శంకర్ బద్రి ల కుమార్తె మన్విత మనోజ్ (బయ్యారం మండలం మిర్యాల పెంట శివారు సాంబ తండా గ్రామానికి చెందిన మాలోత్ బన్య, అంకి ల కుమారుడు) ల వివాహం కార్యక్రమంలో శనివారం నాడు డిసిసిబి డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. తదనంతరం ఖమ్మం నగర%శీ% ఖానాపురం కు చెందిన బయ్య కోటమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో శనివారం నాడు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ తో పాటు జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు మరియు వైరా మండలం అష్ట గుర్తి గ్రామానికి చెందిన గుమ్మ హుస్సేన్ గారి తండ్రిగారైన నాగేశ్వరరావు మరణించడంతో వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు



ఈ కార్యక్రమంలో లోడిగరామయ్య ఉపేంద్రమ్మ, మానుకొండ రవికుమార్ భూలక్ష్మి, లోడిగ కృష్ణకాంత్ ప్రవల్లిక, లోడిగ రాహుల్ కాంత్ అనిత, గుమ్మ సైదులు, గుమ్మ వెంకటేశ్వర్లు, బండారు ప్రభాకర్ భూక్య బాల, పాటిబండ్ల ప్రసాద్ మరియు తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు.

## కూకట్పల్లిలో ప్రెస్ క్లబ్ స్థలం నిర్మాణం కొరకు శేరి సతీష్ రెడ్డికి వినతి పత్రం

### అందజేసిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య



**కూకట్పల్లి (ప్రజబలం) మే 24:**కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలం నిర్మాణం కొరకు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని,శనివారం రోజు ఉదయం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డికి కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ ను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించుకుని జర్నలిస్టులకు అందుబాటులోకి వెంటనే తీసుకువస్తానని,అలాగే జర్నలిస్టులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడంతో పాటు హెల్త్ కార్డులు,ఇన్సూరెన్స్ అందిస్తామని,సమాజంలో జర్నలిస్టులు గౌరవప్రదంగా జీవించేలా చర్యలూ తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పీ.వీ నాగరాజు,అడ్వైజర్ బి. కిషోర్ చారి, కో-ఆర్డినేటర్ ఎం.కళ్యాణ్ చక్రవర్తి, కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు,వి.సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. లక్ష్మి, కల్చరల్ సెక్రటరీ కాసాని రంజిత్ కుమార్, ఈసీ మెంబర్ రవీందర్ రెడ్డి, వీర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారుల పరీక్షకు సర్వం సిద్ధం
## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 24(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:గ్రామ పాలన అధికారుల పరీక్షకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు శనివరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో వెల్లడించారు,గ్రామ పాలన అధికారుల నియామకం కోసం స్క్రీనింగ్ టెస్ట్ / అర్హత పరీక్ష నిర్వహణ - ఏర్పాట్లు "గ్రామ పలానా ఆఫీసర్" స్క్రీనింగ్ అర్హత పరీక్ష ఆదివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు అభ్యర్థి పాస్‌పోర్ట్ ఫోటోను నిర్దేశించిన ప్రదేశంలో అతికించాలి లేకుంటే, పరీక్షకు ప్రవేశం నిరాకరించబడుతుందనీ,హాల్ టికెట్‌ను పరీక్ష కేంద్రం ప్రవేశ ద్వారం వద్ద , పరీక్షా హాలులో కూడా చూపించాలి, లేని పక్షంలో అభ్యర్థులు పరీక్ష రాయడానికి అనుమతించబదన్నారు. నామినల్ రోల్స్‌లో అతికించడానికి అభ్యర్థి పరీక్షా హాలులో ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటోను చూపించాలన్నారు. అభ్యర్థులు అసలు పరీక్ష తేదీకి ఒక రోజు ముందు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, వారి పరీక్షా కేంద్రం గురించి నిర్ధారించుకోవాలని సూచించారు. పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందు అభ్యర్థులను పరీక్ష హాలులోకి అనుమతిస్తారన్నారు. ఉదయం 10:00 గంటల తర్వాత అభ్యర్థులను పరీక్ష హాలులోకి అనుమతించరు. అభ్యర్థులు ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాలులోకి అనుమతించబడరు, పరీక్ష ముగిసే వరకు బయటకు వెళ్లడానికి అనుమతించబడరు,అభ్యర్థులు మొబైల్ ,సెల్యులార్ ఫోన్లు, టాబ్లెట్లు, పెన్ డ్రైవ్లు, బ్లూటూత్ పరికరాలు, మణికట్టు గడియారాలు, వాచ్ కాలిక్యులేటర్లు, లాగ్ టేబుల్స్, వాలెట్లు, పర్సులు, నోట్స్, చార్టులు, వదులుగా ఉన్న షీట్లు లేదా రికార్డింగ్ పరికరాలను శరీరానికి లేదా జేబుల్లో పెట్టుకొని తీసుకెళ్లకుండా తనిఖీ చేయబడతారు,అభ్యర్థులు, ముఖ్యంగా మహిళలు హ్యాండ్‌బ్యాగులు / జోలాస్ / పౌచ్‌లు మొదలైన వాటిని తీసుకొని పరీక్షకు రాకూడదని సూచించారు,అభ్యర్థుల విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి ఎటువంటి నిల్వ సౌకర్యం పరీక్షా కేంద్రాలలో అందుబాటులో లేదనీ,అభ్యర్థులు పరీక్షా హాలులోకి నలుపు/నీలం బాల్ పాయింట్ పెన్నులు,హాల్ టికెట్ మరియు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు, ప్రాధాన్యంగా ఆధార్ మాత్రమే తీసుకెళ్లాలి. ఇతర రంగుల పెన్నులు నిషేధించబడ్డాయి. ఇంక్,జెల్ పెన్నులను ఉపయోగించవద్దనీ ,పరీక్ష సమయంలో,అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్‌పై తన సంతకం చేయాలన్నారు. హాల్ టికెట్ పై ఉన్న నిబంధనలు పూర్తి గా పాటించాలన్నారు.

## ఫాజుల్ నగర్ హనుమాన్ ఆలయం వద్ద 2 లక్షలతో బోరు మోటర్ కు భూమి పూజ.




**వేములవాడ టౌన్,( ప్రజాబలం),** శనివారం రోజున వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలో మండల ప్రజా పరిషత్ నిధుల ద్వారా మాజీ వేములవాడ రూరల్ మండలం వైస్ ఎంపీపీ జక్కుల కవిత- తిరుపతి సహకారంతో గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద బోరు వేయడం జరిగింది. గతంలో గ్రామ ఎంపీటీసీగా సిసి రోడ్లు మరియు హైమస్ లైట్లు నిర్మాణాలు సుమారు 30 లక్షల రూపాయల పని చేపట్టడం జరిగిందని, అలాగే అనేక అభివృద్ధి పనులకు సహకరించిన వైస్ ఎంపీపీ జక్కుల కవితకు హనుమాన్ సేవ సమితి ఫాజుల్ నగర్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హనుమాన్ ఆలయం వద్ద చాలామంది హనుమాన్ భక్తులు దీక్ష చేపట్టడం జరుగుతుందని, వారికి ఉపయోగకరంగా ఉండే విధంగా అలాగే ఆలయ ప్రాంగణ శుభ్రంగా ఉండడానికి ఇట్టి బోర్ ను మంజూరు చేయడం జరిగిందని,15 వ ఫైనాన్స్ మండల పరిషత్ నిధుల ద్వారా రెండు లక్షల రూపాయల తో బోరు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు చెన్నం కుమారస్వామి, గంగుల ప్రసాద్, అరుణ్ కుమార్, రాకేష్, ఎగుర్ల రాజు, మధు, పరశురాం మరియు కుల సంఘాల పెద్దలు, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొనడం జరిగింది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com